ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

Published From Nizamabad

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



శుక్రవారం | 04-09- 2026 సంపుటి: 17, సంచిక: 153, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


## ఓల్డ్ సిటీ కాదు..

# ఒరిజినల్ సిటీ

**మెట్రో పూర్తి చేశాకే పాతబస్తీలో ఓట్లడుగుతా**

**నాకు మజ్లిస్ ఓట్లు అక్కర్లేదు.. అభివృద్ధి పథంలో కలిసొస్తే చాలు**

**బీజేపీ, బీఆర్ఎస్ మూసీ ప్రాజెక్టును అడ్డుకుంటున్నాయి: రేవంత్‌రెడ్డి**

**మలక్‌పేట-సంతోష్‌నగర్ స్టీల్ వంతెన ప్రారంభం**

హైదరాబాద్, సెప్టెంబరు 3,(ప్రజాకలం) : స్నేహంతో తనను ఎవరైనా గెలవవచ్చని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరికీ గులాం కాదని, కేవలం స్నేహానికి మాత్రమే గులాంనని వ్యాఖ్యానించారు. తననెవరూ భయపెట్టలేరని, ధమ్కీ ఇవ్వలేరని చెప్పారు. స్నేహంగా అడిగితే అన్నీ చేసి పెట్టడం తన బలహీనత అన్నారు. మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పించాలని గవర్నర్‌కు సిఫారసు లేఖ పంపించిన తర్వాత హైదరాబాద్ పాతబస్తీలోని చంచల్‌గూడ-సంతోష్‌నగర్‌ల మధ్య నిర్మించిన స్టీల్ వంతెనను ప్రారంభించిన సీఎం ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ.. అన్యాపదేశంగా తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. "ఎన్నికలు వస్తుంటాయి. పోతుంటాయి. గెలుపోటములు సహజం. ఒక్క చాన్స్ కోసం రాజకీయాల్లోకి రాలేదు. మరో పాతికేళ్లు రాజకీయాల్లోనే ఉంటా. అభివృద్ధిలో అందరినీ కలుపుకొని పోతా" అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంబ్రిడ్జి నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టిందని, ఒక్క రూపాయి చెప్పారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతే నిర్మించామని అన్నారు. ఓల్డ్



సిటీ అంటే ఒరిజినల్ సిటీ అని, దాని అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. మీరాలం ట్యాంకు కేబుల్ బ్రిడ్జి పూర్తయ్యితే పర్యాటకంగా, రవాణా పరంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుం దన్నారు. నిజాం కాలంలో జరిగిన నగర అభివృద్ధి అంతర్జాతీయంగా పేరు గాంచిందని, ప్రస్తుతం ఓల్డ్ సిటీ అంటే

తరువాయి 2వ పేజీలో...

# కొండా సురేఖ బర్తరఫ్

**మంత్రివర్గం నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం**

**గవర్నర్‌కు సిఫారసు.. వెంటనే ఆమోదం**

**ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తొలగింపు**

**సీఎంపై సురేఖ కూతురి వ్యాఖ్యలతో మొదలైన వివాదం**

**మంత్రివర్గం నుంచి తొలగించాలని పీసీసీ సిఫారసు**

హైదరాబాద్, సెప్టెంబరు 3, (ప్రజాకలం) : కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చిట్టచివరకు క్రమశిక్షణకే ఓటు వేసింది. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సిఫారసులను ఆమోదిస్తూ కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై కఠిన నిర్ణయం తీసుకుంది. అధిష్ఠానం సూచన మేరకు రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని గురువారం సాయంత్రం గవర్నర్‌కు సిఫారసు చేశారు. సీల్డ్ కవర్‌లో ఉంచిన సిఫారసు లేఖను సీఎంవో కార్యదర్శి శేషాద్రి స్వయంగా గవర్నర్ శుక్లాకు అందించారు. ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. అలాగే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునిగా చిన్నారెడ్డి నియామకాన్ని కూడా ముఖ్యమంత్రి రద్దు చేశారు. ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించారు. అందుకు సంబంధించి ప్రభుత్వం గురువారమే ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తమ్మీద ఆగస్టు 18న కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో మొదలైన వివాదం మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు దారి తీసింది. కొండా సురేఖ బీసీ మహిళ కావడం.. మున్నూరు కాపు, పద్మశాలీ సామాజిక వర్గాలకు తాను ప్రతినిధినంటూ ఆమె ప్రస్తావిస్తూ ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం అన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఒక బీసీ మహిళకు బదులుగా ముగ్గురు బీసీ మహిళలను కీలకమైన నామినేటెడ్ పోస్టుల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమితులైన గద్వాల విజయలక్ష్మి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళ. గద్వాల విజయలక్ష్మి మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా ఉన్నారు. ఆమెను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమించడంతో ఖాళీ అయిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవిలో గౌడ సామాజిక వర్గానికి చెందిన నేరెళ్ల శారదను సీఎం రేవంత్‌రెడ్డి నియమించారు. నిజానికి విజయలక్ష్మికి ముందు శారద మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు.



ఆమె పదవీకాలం ముగియడంతో విజయలక్ష్మికి అవకాశం ఇచ్చారు. ఇప్పుడు విజయలక్ష్మికి వేరే పదవి దక్కడంతో తిరిగి శారదను నియమించారు. అలాగే వరంగల్ నగరానికి సంబంధించి కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి చైర్‌పర్సన్‌గా మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణిని రెండేళ్ల పదవీ కాలానికి నియమించారు. గుండు సుధారాణి పద్మశాలీ సామాజిక వర్గానికి చెందిన మహిళ. మొత్తమ్మీద కొండా సురేఖ.. భర్త సామాజిక వర్గమైన మున్నూరు కాపు, సురేఖ జన్మించిన పద్మశాలీ సామాజిక వర్గాలను క్లెయిమ్ చేసుకుంటున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణ అభివృద్ధి పై అసెంబ్లీలో

# తేల్చుకుందాం



**- మంత్రి లక్ష్మణ్ కుమార్**

వెల్గటూర్, సెప్టెంబర్ 3, ప్రజాకలం, ప్రతినిధి: వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన కాలంలో జరిగిన అభివృద్ధి పై, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి ఆరోపణల పై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తేల్చుకుందాం, చర్చకు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసిరారు. గురువారం జగిత్యాల జిల్లా, ధర్మపురి లో గల తన క్యాంపు కార్యాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2023, డిసెంబర్ లో తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో మార్పును కోరుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ యాస, భాషతో కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా ఉన్న

తరువాయి 2వ పేజీలో...

## కలం కౌంటర్




## నేను మాట్లాడితే మా అమ్మను ఎందుకు బలి చేశారు?

**- పార్టీకి కాదు.. ఓ వ్యక్తికి వ్యతిరేకంగా మాట్లాడా**

**- కొండా సురేఖ బర్తరఫ్‌పై ఆమె కుమార్తె కొండా సుస్మిత**



హైదరాబాద్, సెప్టెంబరు 3,ప్రజాకలం : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనప్పుడు కొడుకు చేసిన తప్పుకు తండ్రిని ఎలా అరెస్టు చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి.. తాను చేసిన వ్యాఖ్యలను తన తల్లిని ఎందుకు బలిచేశారని మాజీ మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ప్రశ్నించారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడంపై సుస్మిత స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన్ టైం జడ్పీటీసీ, వన్‌టైం ఎమ్మెల్సీ, వన్‌టైం ఎమ్మెల్యే, వన్‌టైం ఎంపీ అని వ్యాఖ్యానించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తన తల్లిని రేవంత్ రెడ్డి అవమానించారని సుస్మిత ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలను టార్గెట్ చేశారని ఆరోపించారు. తాను పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడలేదని, ఓ వ్యక్తికి వ్యతిరేకంగానే మాట్లాడానని స్పష్టం చేశారు.

# పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు

**పాండురంగాపురం మల్కన్‌గిరి రైల్వే లైన్లో సాకేతపురి వరకు పనులకు గ్రీన్ సిగ్నల్**

**సుమారు 16 కి.మీ. మేర రైల్వే లైన్ పనులను ముందుగా చేపట్టాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి**

**మంత్రి విజ్ఞప్తిపై తక్షణమే సానుకూలంగా స్పందించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**

భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 3(ప్రజాకలం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కీలకమైన పాండురంగాపురం మల్కన్గిరి రైల్వే లైన్కు మరోసారి కదలిక వచ్చింది. వివిధ కారణాలతో పూర్తి ప్రాజెక్టు ఆలస్యమవుతున్న నేపథ్యంలో.. ప్రస్తుత దశలో పాండురంగాపురం నుంచి మధ్యలోని సాకేతపురి (సారపాక) వరకు సుమారు 16 కి.మీ. రైల్వే లైన్ పనులను ముందుగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ను కోరారు. మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి, ఈ మార్గంలో పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**పూర్తి ప్రాజెక్టుకు పలు అవరోధాలు..**

రైల్వే మంత్రితో జరిగిన చర్చలో పాండురంగాపురంమల్కన్గిరి రైల్వే లైన్ ప్రస్తుత పరిస్థితిని మంత్రి తుమ్మల వివరించారు. గతంలో రైల్వే మంత్రులుగా పనిచేసిన లాలూ ప్రసాద్



యాదవ్, మమతా బెనర్జీ, సురేశ్ ప్రభు, పీయూష్ గోయల్ హయాంలోనూ ఈ రైల్వే లైన్ ప్రతిపాదనకు అనుకూలత లభించినప్పటికీ.. వివిధ కారణాలతో పనులు పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని తెలిపారు. భూసేకరణ, అటవీశాఖ అనుమతులు, గోదావరి వంతెనతో పాటు ఇతర రైల్వే వంతెనల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియలు పూర్తి ప్రాజెక్టుకు ప్రధాన అవరోధాలుగా ఉన్నాయని మంత్రి వివరించారు. ఈ అంశాలన్నింటినీ పరిష్కరించి పాండురంగాపురంమల్కన్గిరి పూర్తి రైల్వే లైన్ను నిర్మించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

**సాకేతపురి వరకు ముందుగా పనులు..**

అయితే పాండురంగాపురం నుంచి సాకేతపురి (సారపాక) వరకు సుమారు 16 కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణానికి పెద్దగా అవరోధాలు లేనందున.. ఈ దశలో ఆ పనులను ముందుగా చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల కోరారు. పాండురంగాపురం సాకేతపురి మధ్య రైల్వే లైన్కు అవసరమైన భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి,

తరువాయి 2వ పేజీలో...

## గ్రామాల సమగ్ర అభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం

**- గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి**



పాలేరు సెప్టెంబర్ 03( ప్రజా కలం న్యూస్) గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండున్నర ఏళ్లలో కేశవాపురం గ్రామానికి రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇందులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు,

తరువాయి 2వ పేజీలో...

## ఇస్రోకు అగ్ని పరీక్ష!

**జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్‌తో ఈవోఎస్-05ఉపగ్రహ ప్రయోగానికి సిద్ధం**



సూళ్లూరుపేట, సెప్టెంబరు 3: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఈవోఎస్-05 ఉపగ్రహ ప్రయోగం నేపథ్యంలో తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన షార్‌లో సందడి వాతావరణం నెలకొంది. షార్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా శుక్రవారం తెల్లవారుజామున 2:55 గంటలకు నిర్వహించ తలపెట్టిన ఈ ప్రయోగం ఇస్రోకు అగ్నిపరీక్షగా నిలవనుంది. గత రెండు పీఎస్ఎల్వీ రాకెట్ ప్రయోగాలు విఫలమవడం,

తరువాయి 2వ పేజీలో...

# రేవంత్ రక్తపిశాచి

**నీళ్లడిగితే పొలాల్లో రక్తం చల్లుతానంటున్నడు**

**కృష్ణాలో వరద లేకున్నా వెలిగొండకు నీళ్లు ఎట్లిస్తవ్ రేవంత్?**

**గణేశ్ చతుర్థి తర్వాత నల్లగొండ నుంచే జల ఉద్యమానికి శ్రీకారం**

**బీఆర్ఎస్ చేపట్టిన మిర్యాలగూడ రైతు మహాధర్నాలో కేటీఆర్**

హైదరాబాద్, సెప్టెంబర్ 3 (ప్రజాకలం) : 'సెప్టెంబర్ 14 వినాయక చవితిలోపు సాగర్ ప్రాంత రైతులకు నీళ్లు ఇచ్చే షెడ్యూల్ విడుదల చేయాలి. లేకపోతే వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేస్తా' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రభుత్వానికి అల్టిమేటం జారీచేశారు. సాగర్ ఎడమ కాల్వ కింద మిర్యా లగూడ నుంచి మధిర వరకు రైతుల పంటలు ఎండిపోతున్నాయని,



తరువాయి 2వ పేజీలో...

### గ్రామాల సమగ్ర అభివృద్ధికి

# కట్టుబడి ఉన్నాం

మొదటి పేజీ తరువాయి...

రూ. 3.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు ఎలక్ట్రికల్ లైన్లు, అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేశామన్నారు.
పేద మహిళలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. మూడో విడత, నాల్గో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు.
రైతును రాజు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత రెండున్నర ఏళ్లలో రైతు రుణమాఫీ, రైతు భరోసాతో కలిపి మొత్తం రూ. 1,76,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు.
నిరుద్యోగ యువతకు భరోసానిస్తూ ఇప్పటివరకు 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మరో 11,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకం కింద రూ. 67,000 కోట్లు విడుదల చేశామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అక్కడక్కడా ఉన్న యూరియా కొరత సమస్యను ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు మమత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపు

మొదటి పేజీ తరువాయి...

అవసరమైన భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి తెలిపారు.

**తుమ్మల విజ్ఞప్తికి తక్షణ స్పందన..**

మంత్రి తుమ్మల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. పాండురంగాపురంసాకేతపురి మార్గంలో పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులను ఆదేశించారు. దీంతో ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న భద్రాద్రి ప్రాంత రైల్వే కనెక్టివిటీకి తొలి అడుగు పడినట్లయింది.

**భక్తులకు మరింత చేరువలో భద్రాచలం..**

దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఈ రైల్వే మార్గం ఎంతో ప్రయోజనకరంగా మారనుంది. సాకేతపురి వరకు రైల్వే సౌకర్యం అందుబాటులోకి వస్తే భద్రాచలం ప్రాంతానికి రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. రైల్వే కనెక్టివిటీతో భద్రాచలంలో ఆధ్యాత్మిక పర్యాటకానికి కొత్త ఊపు వచ్చే అవకాశం ఉంది. భద్రాచలం, గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యాటక కార్యకలాపాలు విస్తరించడంతో పాటు.. భక్తులు, పర్యాటకుల రాక పెరగడం ద్వారా స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు మెరుగుపడనున్నాయి.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పారిశ్రామిక రంగానికి కూడా రైల్వే కనెక్టివిటీ కీలకంగా మారనుంది.సింగరేణి, బీపీఎల్, వాటర్ ప్లాంట్లు, కేటీపీఎస్ తదితర పరిశ్రమలకు ముడిసరుకు, ఉత్పత్తుల రవాణా మరింత సులభతరం కానుంది. రైల్వే సౌకర్యం అందుబాటులోకి రావడంతో కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

# ఇస్రోకు అగ్ని పరీక్ష!

మొదటి పేజీ తరువాయి...

అలాగే గత జీఎస్ఎల్వీ–ఎఫ్10 ప్రయోగం కూడా నిరాశను మిగల్చడంతో.. ఈ ప్రయోగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. భారత్‌లో అందరూ గాఢ నిద్రలో ఉండగా (శుక్రవారం తెల్లవారుజామున 2.55 గంటలకు) ఈ ప్రయోగం జరగనుంది. ఈ ఉపగ్రహ బరువు 2,367 కేజీలు. భూమికి 36వేల కి.మీ. ఎత్తులోని జియో సింక్రోనస్ ఆర్బిట్ (భూస్థిర కక్ష్య)లో దీనిని ప్రవేశపెట్టనున్నారు. భారత్‌లో జియోసింక్రోనస్ కక్ష్య నుంచి పనిచేయనున్న ఈ ఉపగ్రహం భారత భూభాగాన్ని నిరంతరం గమనిస్తూ ఉంటుంది. ప్రతి అర్ధ గంటకు ఒకసారి భారత్, దాని సరిహద్దులు, పొరుగు దేశాల భూభాగాలను హైరిజల్యూషన్‌తో ఫోటోలు తీస్తుంది. ఏదైనా ప్రాంతాన్ని మరింత నిశితంగా పర్యవేక్షించాల్సి వస్తే.. 5 నిమిషాల వ్యవధిలోనే దానికి సంబంధించిన హెచ్‌డీ ఫోటోలను గ్రౌండ్‌స్టేషన్‌కు పంపిస్తుంది. తుఫానులు, వరదలు, మేఘ విస్ఫోటనం వంటి ప్రమాదాలను ఎప్పటికప్పుడు అంచనా వేయనుంది.

మొదటి పేజీ తరువాయి...

బీసీ మహిళలు గద్వాల విజయలక్ష్మి, గుండు సుధారాణి, నేరెళ్ల శారదలను కీలకమైన నామినేటెడ్ పోస్టుల్లో నియమించి నష్టాన్ని నివారించే ప్రయత్నం చేసింది. 2024లో ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌గా చిన్నారెడ్డినియామకానికి సంబంధించి అప్పుడు జారీ చేసిన జీవోను రద్దు చేస్తూ తాజాగా గురువారం జీవో జారీ అయ్యింది.

**చినికి చినికి ముదిరిన వివాదం!**

సీఎం రేవంత్‌రెడ్డిపై కొండా సుస్మితా పటేల్ చేసిన అనుచిత వ్యాఖ్యలతో మొదలైన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. చివరికి అది మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తర్ఫకు దారి తీసింది. సీఎం రేవంత్‌రెడ్డి పరకాల నియోజకవర్గంలో పర్యటిస్తున్న సందర్భంగా.. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డే మళ్లీ పోటీ చేస్తారని యథాలాపంగా చెప్పారు. ఆగస్టు 19న పరకాల నియోజకవర్గం గీసుకొండలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సుస్మిత మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి పోటీ చేసేది తానేనని, అభ్యర్థిని ప్రకటించడానికి సీఎం రేవంత్‌రెడ్డి ఎవరు అంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డిలపైన ఆమె అనుచిత వ్యాఖ్యలు చేశారు. గతంలోనూ కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను ఓ కేసులో పోలీసులు అరెస్టు చేయడానికి వచ్చినప్పుడూ అడ్డుకున్న సుస్మిత ఆ సందర్భంగానూ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సోదరులపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మధ్యవర్తిత్వం, సీఎం రేవంత్‌రెడ్డికి కొండా సురేఖ క్షమాపణలు చెప్పడంతో ఆ వివాదం అప్పటికి సద్దు మణిగింది. మరోసారి కొండా సుస్మిత తనపై అనుచిత

# సురేఖ బర్తరఫ్

వ్యాఖ్యలు చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి దాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ సైతం కొండా సుస్మిత వ్యాఖ్యలపైన వివరణ ఇవ్వాల్సిందిగా కొండా సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కూతురు వ్యాఖ్యలతో తనకు సంబంధం లేదని, తనకు నోటీసులు పంపడం సరికాదని, ఆ నోటీసుకు కొండా సురేఖ వివరణ ఇచ్చారు. దీంతో ప్రభుత్వ విప్‌లు, పార్టీ మెజారిటీ ఎమ్మెల్యేలు సీఎల్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి కొండా సురేఖ తీరును తప్పు పట్టారు. ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని బలహీన పరిచే విధంగా సుస్మిత మాట్లాడితే బాధ్యత గల మంత్రిగా కొండా సురేఖ ఎందుకు ఖండించలేదని నిలదీశారు. పార్టీ క్రమశిక్షణ తప్పిన వారు ఎంతటి వారైనా కఠినంగా చర్యలు తీసుకోవాల్సిందేనంటూ అధిష్ఠానాన్ని వారు కోరారు. ఎమ్మెల్యేలతో ఎవరో వెనుక ఉండి మాట్లాడిస్తున్నారని, మంత్రిపై క్రమశిక్షణ తప్పి మాట్లాడిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణా కమిటీకి కొండా సురేఖ లేఖ రాశారు. మరోవైపున వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిపై చిన్నారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించిన ఫిర్యాదు అప్పటికే క్రమశిక్షణా కమిటీ వద్ద ఉంది. షోకాజ్ నోటీసుకు సురేఖ వివరణ, గతంలో పలు వివాదాలకు ఆమె కేంద్ర బిందువు కావడం, మెజార్టీ ఎమ్మెల్యేలు వెల్లడించిన అభిప్రాయం వంటివన్నీ పరిశీలించిన క్రమశిక్షణా కమిటీ.. ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ సిఫారసు చేసింది. అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలనీ పేర్కొంది. ఈ మేరకు సమగ్ర నివేదికను టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌కు కమిటీ చైర్మన్ మల్లు రవి సమర్పించారు. ఆ నివేదికకు తన సూచనలూ జోడించిన మహేష్‌గౌడ్ దాన్ని అధిష్ఠానానికి పంపారు. అప్రమత్తమైన కొండా సురేఖ, మురళిలు అధిష్ఠానం చర్యలు తీసుకోకుండా తమ వంతు ప్రయత్నాలు చేశారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కనూ మరళి కలిశారు. అయితే వివాదం అధిష్ఠానం కోర్టులోకి వెళ్లిందని డిప్యూటీ సీఎం సైతం వారికి స్పష్టం చేశారు.

**సంప్రదింపుల తర్వాతే నిర్ణయం తీసుకున్న అధిష్ఠానం**

క్రమశిక్షణా కమిటీ సిఫార్సులపైన అధిష్ఠానం విస్తృతంగా అభిప్రాయాలను సేకరించింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్.. ఈ నెల 1, 2 తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ సహా పలువురు ముఖ్య నాయకులతో సంప్రదింపులు జరిపారు. కొండా సురేఖ కుటుంబం పదే పదే పార్టీకి నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేస్తోందని, కఠిన చర్యలు తీసుకుని ఇతర నాయకులకూ ఒక హెచ్చరిక ఇవ్వాల్సిందేనని ఈ సంప్రదింపుల ప్రక్రియలో సీఎం రేవంత్‌రెడ్డి సహా పలువురు అభిప్రాయపడ్డారు. అందరి అభిప్రాయం తీసుకున్న అనంతరం కొండా సురేఖపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనన్న అభిప్రాయానికి అధిష్ఠానం వచ్చింది. అయితే ఢిల్లీలో సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కొండా సురేఖా ఢిల్లీకి చేరుకుని అధిష్ఠానం పెద్దల్ని కలిసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఆమె కలిశారు. ఆ సందర్భంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లుగా కొండా సురేఖకు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఖర్గేను కలిసిన అనంతరం మీడియాతో కొండా సురేఖ మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి మీద, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క భార్యపైన, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపైన తీవ్ర ఆరోపణలు చేశారు. దాంతో రాజీకి తలుపులు మూసుకుపోయాయి. తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం ఉన్న కొండా సురేఖ స్వచ్ఛంగా రాజీనామా చేస్తారని అధిష్ఠానం పెద్దలు భావించారు. బుధవారం సాయంత్రం వరకు అలాంటి సూచన లేకపోవడంతో మంత్రివర్గం నుంచి తొలగించేందుకు సీఎం రేవంత్‌రెడ్డికి అధిష్ఠానం అనుమతిని ఇచ్చింది. ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ గవర్నర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సిఫారసు చేశారు.

**కట్టు తప్పితే ఇక వేటే!**

సురేఖపై వేటు వేస్తే సామాజిక పరంగా పార్టీకి నష్టం వాటిల్లుతుందంటూ రాష్ట్రానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు అధిష్ఠానాన్ని ప్రభావితం చేసే ప్రయత్నం చేశారు. ఏకంగా సీఎం రేవంత్‌రెడ్డిపైనే విమర్శలు చేసినా ఉపేక్షిస్తే ప్రభుత్వమూ, పార్టీ ప్రజల్లో చులకనవుతుందన్న అభిప్రాయానికి వచ్చిన అధిష్ఠానం కఠిన నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులో ప్రభుత్వంపై, పార్టీపైస్వప్రయోజనాల కోసం ఏ నాయకుడూ ఒత్తిడి చేయకుండా ఒక హెచ్చరిక చేసినట్లు చెబుతున్నారు. అధిష్ఠానం చర్యలతో అటు ప్రభుత్వంలో, ఇటు పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డికి మరింత పట్టు పెరగనుందని చెబుతున్నారు.

# ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ

మొదటి పేజీ తరువాయి...

మురికివాడగా చూసే పరిస్థితి వచ్చిందని చెప్పారు. వారి తరహాలో ఓల్డ్ సిటీని తిరిగి అభివృద్ధి చేసి రాబోయే తరాలకు తన మార్క్ చూపిస్తానని సీఎం ధీమాను వ్యక్తం చేశారు. గౌలిగూడ–చంద్రాయణ్‌గుట్ట మెట్రో నిర్మించిన తర్వాతే ఆ మెట్రోలో వచ్చి పాతబస్తీలో ఓట్లు అడుగుతానని ముఖ్యమంత్రి ప్రకటించారు. పాతబస్తీలో ప్రతీ గల్లీ తనకు తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటిదాకా 18 మంది ముఖ్యమంత్రులు అయ్యారని, ఎవరూ పాతబస్తీకి వచ్చి, నిలబడి మాట్లాడలేదని గుర్తు చేశారు. పాతబస్తీకి ఏం కావాలో చెబితే నిధులు తానిస్తానని ప్రకటించారు. ఓవైసీ అడిగిన పనులన్నీ పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్, కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారు. ఓల్డ్ సిటీలో మహిళా డిగ్రీ కళాశాల కోసం రూ.20 కోట్లు కావాలని ఓవైసీ అడగ్గా, వేదిక నుంచే రూ.25 కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏడాదిన్నరలో పూర్తి చేయించుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేదేనన్నారు. విద్య కోసం ఎంత ఖర్చు చేయడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఎన్నికల్లో ఎంఐఎం సపోర్టు తాను అడగడం లేదని, పాత బస్తీ అభివృద్ధికి కలిసి పని చేద్దామని మాత్రమే కోరుతున్నానని అన్నారు.

**ఒవైసీల దేశభక్తిని అనుమానించాల్సిన అవసరం లేదు...** అసదుద్దీన్, అక్బరుద్దీన్‌ల దేశభక్తిని అనుమానించాల్సిన అవసరం లేదని, రాజకీయంగా ఒవైసీ ఎవరినైనా విమర్శించవచ్చు కానీ దేశ ఐక్యత విషయంలో ఆయన ముందుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. దేశభక్తిలో మోదీ, అమిత్‌షాల కంటే అసద్ తక్కువేమీ కాదన్నారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో సాయుధ దళాల విజయాన్ని కాంక్షిస్తూ అసదుద్దీన్ ఒవైసీ నెక్లెస్ రోడ్డులో ప్రజల ముందుండి నడిచారని గుర్తు చేసుకున్నారు. ఎంఐఎం ఒకసారి కాంగ్రెస్‌ను ఓడించేందుకు గట్టిగా ప్రయత్నించిందని, అవన్నీ రాజకీయాల్లో భాగమని వ్యాఖ్యానించారు. చార్మినార్, యకత్‌పురాలో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి స్థలాలు లేవని, ప్రభుత్వ స్థలాలు ఎక్కడైనా ఉంటే చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రభుత్వ స్థలాలను పెద్దలు కబ్జా చేస్తే కూల్చేస్తామని, పేదలు గుడిసెలు వేస్తే వారికి ఇందిరమ్మ టవర్లకు తరలిస్తామని చెప్పారు. తెలంగాణలో హిందూ, ముస్లిం కలిసి నడవాలని, దేశంలో నెంబర్ వన్ సిటీగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం ఎమ్మెల్యేల నుంచి వచ్చే దరఖాస్తులను, అందులోని సమస్యలను పరిష్కారించడానికి ప్రభుత్వం శ్రద్ధతో పని చేస్తుందన్నారు.

**మూసీ ప్రాజెక్టును అడ్డుకుంటున్నారు**

మూసీ అభివృద్ధి ప్రాజెక్టును బీజేపీ, బీఆర్ఎస్‌లు వ్యతిరేకిస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. గుజరాత్‌తో సబర్మతీనది, యూపీలో గంగా, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్‌ల పేరుతో అభివృద్ధి చేసి గొప్పగా చెప్పుకుంటున్నారని, మూసీ రివర్ ఫ్రంట్‌ను మాత్రం అడ్డుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ విధానమే అభివృద్ధిని అడ్డుకోవడమని, పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ మతి ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. బీజేపీ గుజరాత్‌కు గులామ్ అని, అన్నీ ఆ రాష్ట్రానికే ఇస్తుందని, ఇక్కడ అభివృద్ధి చేయబోతే పిటిషన్లు వేసి అడ్డుకుంటారని దుయ్యబట్టారు. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తే మైనారిటీలకు ఉపయోగపడుతుందని, అసదుద్దీన్ సూచనలకు అనుగుణంగా ఇక్కడ నైట్ బజార్‌లను ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఏదీ ఇచ్చినా, ఇవ్వకపోయినాసామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టబోనని, బీఆర్ఎస్ హాయంలో భార్యాభర్తలు మాట్లాడుకున్నా ట్యాప్ చేసేవారని, వేధింపులకు గురి చేశారని అన్నారు. ఎంజీబీ ఎస్–చంద్రాయణ్‌గుట్ట మెట్రోను రెండున్నరేళ్లలో పూర్తి చేసి రాజేంద్రనగర్ మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానిస్తామని హామీనిచ్చారు. మలక్‌పేటలో మహిళా కాలేజీ భవనం సిద్ధమైన తర్వాత దావత్‌కు వస్తామన్నారు.

**గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటీ**

సభ అనంతరం ముఖ్యమంత్రి నేరుగా రాష్ట్ర గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లా దగ్గరకు వెళ్లారు. కొండా సురేఖ బర్తర్ఫకు కారణాలను వివరించారు. ఏడో తేదీన ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల గురించి గవర్నర్‌కు చెప్పినట్లు తెలిసింది. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, రాజ్యసభ సభ్యుడు వేంనరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

# తెలంగాణ అభివృద్ధి పై అసెంబ్లీలో తేల్చుకుందాం

మొదటి పేజీ తరువాయి...

రాహుల్ గాంధీని ఏక వచనంతో సంబోధించడం బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావుల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించిన వడ్డీలు కడుతూ, ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. మరో రెండు గ్యారెంటీలను అమలు చేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులైన వారికి రేషన్ కార్డులను అందించడంతోపాటుగా, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో పాటుగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలల్లో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేపర్ లీకేజీలు, నోటిఫికేషన్లకే పరిమితమైందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 50వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులతో పాటు ధర్మపురి దేవుడికి సైతం శఠగోపం పెట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని ఆలయాలను అభివృద్ధి చేయడంలో చిత్తశుద్ధిని ప్రదర్శిస్తుందని అన్నారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు వెయ్యి రోజుల అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదికను పంపిస్తానని పేర్కొన్నారు. 2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల్లో ధర్మపురి ప్రజలు తనకు పట్టం కట్టారని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ధర్మపురి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గతంలో మంత్రిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ ఏనాడు ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎల్లంపల్లి భూనిర్వాసితుల పక్షాన నిలిచి రూ. 17 కోట్లు ప్రభుత్వం ద్వారా విడుదల చేయించానని తెలిపారు. ధర్మపురిలో డిగ్రీ కళాశాల అనుమతి తీసుకురావడంతో పాటు కళాశాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని, ఈ ఏడాది అడ్మిషన్లు ప్రారంభమై విద్యార్థులకు డిగ్రీ కళాశాల అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.
ధర్మారం మండలంలో ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామని, రూ.10 కోట్లు ధర్మపురి ఆలయ అభివృద్ధికి కేటాయించడం జరిగిందని అన్నారు. ధర్మపురిలో గోదావరి నది కలుషితం కాకుండా సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు కోసం రూ. 17 కోట్ల నిధులను మంజూరు చేయించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మధ్యలోనే నిలిచిపోయిన రోళ్ళ వాగు ప్రాజెక్టును పూర్తి చేసేందుకోసం చర్యలు తీసుకుంటున్నామని, అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేసి నియోజకవర్గంలోని రైతులకు సాగునీటిని అందిస్తామని తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్ పనులు ప్రారంభించి ధర్మపురి నియోజకవర్గంలోని రైతులకు శాశ్వత సాగునీటి పరిష్కారం సూచిస్తామని తెలిపారు. గొల్లపల్లి మండలంలోని రంగధామునిపల్లి చెరువు పూడికతీసివేత పనులు, యశ్వంతరావుపేట చెరువు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ధర్మపురిలో నైట్ కళాశాల ప్రారంభించడంతో పాటుగా నేరెళ్లలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో రూ. 141 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి ధర్మపురిలో ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సమస్యలు తెలుకొని, పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ధర్మపురిలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని, ఇందులో భాగంగా అమృత పథకం ద్వారా రెండు నూతన నీళ్ల ట్యాంకులను నిర్మించినట్లు తెలిపారు. ధర్మపురి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రెవెన్యూ డివిజన్ సాధించడంతో పాటు బస్ డిపో ఏర్పాటు చేస్తామని, సబ్ ట్రెజరీ కార్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఏనాడు సంక్షేమ శాఖను పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లించడంతో పాటుగా విద్యార్థుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలోని 411 కుల సంఘాల భవనాలకు ప్రొసీడింగ్స్ ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. తాను ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండచి కుల సంఘాల భవనాలకు నిధులు అందజేస్తున్నట్లు తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో పనిచేస్తున్న పోలీసు అధికారుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తల పై అక్రమ కేసులు నమోదు చేశారని తన పై కూడా 17 కేసులు నమోదు చేయించారని అన్నారు. పలు సందర్భాల్లో గతంలో పని చేసిన పోలీసులు మ్యాన్ హ్యాండిలింగ్ చేశారని గుర్తు చేశారు. కొప్పుల ఈశ్వర్ పోలీసులను బెదిరించే ఆలోచన మానుకోవాలని హితవు పలికారు. రెండేళ్లుగా ధర్మపురి నియోజకవర్గంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల పై ఒక్క అక్రమ కేసు కూడా నమోదు కాలేదని వివరించారు.
బీఆర్ఎస్ పార్టీ తన ఉనికి కాపాడుకోవడానికి ప్రభుత్వం పై తప్పుడు ఆరోపణలు చేస్తుందని రానున్న రోజుల్లో రెండవసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, ధర్మపురి, బుగ్గారం, వెల్గటూర్, పెగడపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు చిలుముల లక్ష్మణ్, నర్సగౌడ్, శైలేందర్ రెడ్డి, తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, నాయకులు వేముల రాజు, ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రక్తపిశాచి

మొదటి పేజీ తరువాయి...

ఆ ప్రాంత రైతులందరికీ సాగర్ నీళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై మిర్యాలగూడలో నిర్వహించిన ‘రైతు మహాధర్నా’ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ పదేండ్ల పాలన చూశారు.. వెయ్యి పడగల విషమున్న పాము కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను కూడా ప్రజలు చూస్తున్నారని చెప్పారు. మిర్యాలగూడలో భాస్కర్‌రావు, జగదీశ్‌రెడ్డిలు నాగార్జునసాగర్ నీళ్ల కోసం ధర్నా చేస్తే.. రేవంత్ సర్కార్‌కు చలి జ్వరం వచ్చిందని ఎద్దేవా చేశారు. 2003లో కూడా ఇదే కరువు పరిస్థితి ఉంటే.. కేసీఆర్ కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేసి, అప్పుడున్న ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, నీళ్లు విడుదల చేయించడంలో పోరాటం చేసి విజయం సాధించారని కేటీఆర్ చెప్పారు. కేసీఆర్‌లాగే.. తాను కూడా అలాగే ధర్నా చేయాలని జగదీశ్‌రెడ్డి సూచించారని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా.. వేలాదిగా రైతన్నలు తరలివచ్చి మరొకసారి సత్తా చాటారని కేటీఆర్ కొనియాడారు.
మిర్యాలగూడ వేదికగా ప్రభుత్వానికి చేస్తున్న హెచ్చరిక ఒక్కటే. మీకు సరిగ్గా పది రోజులు గడువు ఇస్తున్నాం. సెప్టెంబర్ 14 వినాయక చవితి పండుగలోపు నీళ్లు ఇచ్చే షెడ్యూల్ విడుదల చేయాలి. ఎన్ని నీళ్లు, ఎన్ని తడులకు ఇస్తారో ప్రకటించాలి. లేకపోతే వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకూ పాదయాత్ర చేస్తం. మీ ప్రభుత్వానికి బుద్ధి వచ్చే వరకూ పోరాటం చేస్తం.– కేటీఆర్

**నీళ్ల కోసం ఎడమ కాల్వ రైతుల పోరుబాట**

కేసీఆర్ హయాంలో తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా మార్చారని, ధాన్యభాండాగారంగా చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో వరి అద్భుతంగా నల్లగొండలో ఎక్కువగా పండిందని, రైస్‌బౌల్ ఆఫ్ తెలంగాణలో రైసు మిల్లులు మిర్యాలగూడలోనే ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పదేండ్లు పచ్చని మాగాణంలా ఉన్న మిర్యాలగూడలో రైతులు నీళ్ల కోసం ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తంచేశారు. ‘కేసీఆర్ పాలనలో ధీమాగా బతికిన రైతులు.. కండ్ల ముందే పంటలు ఎండిపోతుంటే తల్లడిల్లారు. నీళ్లిస్తారో ఇవ్వరో తెలియని పరిస్థితుల్లో మిర్యాలగూడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, సూర్యాపేట, కోదాడ, నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో ఎడమ కాల్వ కింద ఉన్న రైతులందరూ నీళ్ల కోసం పోరుబాట పట్టారు. మళ్లీ కేసీఆర్ రావాలని, ఆయనే గర్జిస్తేనే.. ఈ ప్రభుత్వం దిగొస్తదని రైతు ధర్నాకు పిలుపునిచ్చారు’ అని కొనియాడారు. ‘నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లోని సాగర్ ఆయకట్టు ప్రాంతాల్లో ఒక సంక్షోభం వస్తుంది. రైతుల గుండెనిండా ఆవేదన అలుముకొని ఉన్నది’ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు.

**సాగర్‌లో నీళ్లు ఉన్నా.. మంత్రుల నోట్లో శని**

‘సాగర్‌లో నీళ్లు ఉన్నా.. ఈ జిల్లాలను నడుపుతున్న ఇద్దరు మంత్రులు రైతుల పాలిట శనిలా దాపురించారని కేటీఆర్ విమర్శించారు. కండ్లుండీ చూడలేని కబోదులు నల్లగొండ మంత్రులని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీశైలంలో 870 అడుగులపైన నీళ్లున్నా, సాగర్‌లోనూ నీళ్లున్నా.. వారికి ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో 875 అడుగులకు నీళ్లు రాగానే పని మొట్టమొదలు పెట్టేవారని చెప్పారు. ‘శ్రీశైలం ఎడమ కాల్వపై ఉన్న జల విద్యుత్ కేంద్రం నుంచి 40–50 టీఎంసీల నీళ్లు సాగర్‌కు కిందికి నీళ్లు వదిలేవారు. కుడి కాల్వకు వదిలేకంటే ముందు మనకు నీళ్లు వచ్చేది. శ్రీశైలం గేట్లు తెరిచేలోపే.. సాగర్‌కు నీళ్లు వచ్చేది. ఎంతటి కరువు ఉన్నా.. సాగర్ కింద వానకాలం, ఎండకాలం పంటలకు నీళ్లు వచ్చేవి. ఈ సీజన్‌లో కూడా అవకాశం ఉన్నది. సాగర్‌లో ప్రస్తుతం 180 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. దాన్ని విడుదల చేయడానికి సంపూర్ణ అవకాశం ఉంది. అయినా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?’ అని కేటీఆర్ ప్రశ్నించారు.
‘ఇక్కడేమో నికర జలాలు ఉన్నా.. పంటలు ఎండిపోతున్నా నీళ్లు ఇవ్వని కాంగ్రెస్ నేతలు వరద జలాలపై ఆధారపడి ఏపీకి కట్టిన వెలిగొండ ప్రాజెక్టుకు ఏ వరద లేకపోయినా కిందికి నీళ్లు వదులుతున్నారు. దీనిపై ఇక్కడున్న సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కమాట మాట్లాడడు. గురుదక్షిణ కింద గమ్మునున్నాడు’ అని కేటీఆర్ విమర్శించారు. ‘ఏమైనా గట్టిగా మాట్లాడితే.. చంద్రబాబు ఓటుకు నోటు కేసు గట్టిగా కదులతది. మళ్లీ రేవంత్‌రెడ్డి జైలుకు పోయే పరిస్థితి వస్తుంది. దానిని అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రే హారతులు పడుతున్నాడు. ప్రశ్నించాల్సిన మంత్రులు పట్టపగలే మొద్దునిద్ర పోతున్నారు. మిగులు జలాల మీద కట్టిన ప్రాజెక్టులకు గేట్లు ఎత్తుతున్నా సోయి లేదా?’ అని ప్రశ్నించారు. అటు పోతిరెడ్డిపాటు నుంచి వెలిగొండ నుంచి నీళ్లు పోతున్నా.. మనకు ఎడమ కాల్వకు నీళ్లు రావు, మా రైతన్నలకు టైము ఇచ్చే పరిస్థితి లేదు’ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. నీళ్ల కోసం మంత్రిని అడిగేందుకు ఒంటెద్దు నర్సింహారెడ్డితో కలిసి వెళ్లిన హుజూర్‌నగర్ రైతులను ‘మీకు నీళ్లు ఎక్కడివి? మీకు నీళ్లు ఇచ్చే సమస్య ఎక్కడిది? పొండి పొండి అని తరుముతున్నారంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

## ఎంఎస్ఎఫ్ కమిటీల నూతన కార్యవర్గం ఎన్నిక



రుద్రంగి, సెప్టెంబర్ 03,(ప్రజాకలం ప్రతినిధి)ఎమ్మార్పీఎస్ దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ఎంఎస్ఎఫ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా దయ్యాల నరేష్, అధికార ప్రతినిధిగా తర్రె తిరుపతి, ఉపాధ్యక్షుడిగా రోమల గంగారాజశీ, సింగారపు గంగరాజం, గౌరవ అధ్యక్షుడిగా బదుగు సంజీవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికకు సహకరించిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి పుట్టా రవి, సీనియర్ నాయకులు గుండా థామస్, అవునూరి ప్రభాకర్ లకు దయ్యాల నరేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి ఖానాపురం లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగ చేస్తున్నటువంటి వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తామని ఆయన ఆదేశాలను తూచ తప్పకుండా పాటించాలని, ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ బియ్యం పెంపు, వికలాంగులకు చేయూత పింఛన్ల పెంపు వంటి తదితర విజయాలు సాధించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సింగారపు గంగాధర్ సీనియర్ నాయకులు గడికంటి వెంకటి, చిట్టిపాక మల్లయ్య, సింగారపు అజయ్, కట్కూరి దాసు నేవూరి చిన్న నర్సయ్య, సావన్ పెల్లి చిన్నారెడ్డి, లింగపెల్లి సుదర్శన్, అక్కెనపెల్లి నర్సయ్య, దయ్యాల గంగరాజం, రోమల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలి



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 3 (ప్రజాకలం) పర్యావరణం, నీటి కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలి మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సెప్టెంబర్ 14న నిర్వహించనున్న వినాయక చవితి పండగ సందర్భంగా పట్టణ ప్రజలు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని మెట్ పల్లి పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఇంటి వద్ద, అలాగే వినాయక మండపాల వద్ద మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను మాత్రమే వినియోగించాలని ఆయన సూచించారు. రసాయనాలు, ఇతర హానికర పదార్థాలతో తయారైన ప్రతిమల వినియోగం వల్ల పర్యావరణంతో పాటు నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. వినాయక నిమజ్జనం సందర్భంగా నీటి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## సెంట్రల్ డివైడర్..లైటింగ్ ఏర్పాటు చేయాలి

### - మెట్పల్లి మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్ల వినతి



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 3 (ప్రజాకలం)

పట్టణంలో పెరుగుతున్న వాహనాల రద్దీ, తరచూ చోటుచేసుకుంటున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అయ్యప్ప ఆలయం నుంచి వెంకట్రావుపేట వరకు సెంట్రల్ డివైడర్‌తో పాటు లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా 11వ వార్డు కౌన్సిలర్ రెబ్బస్ మహేష్ మాట్లాడుతూ.. 11, 12వ వార్డుల పరిధిలో జాతీయ రహదారి ఉండటంతో నిత్యం భారీగా వాహనాల రాకపోకలు సాగుతున్నాయని తెలిపారు. దీంతో రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం మహాలక్ష్మి ఆలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేసిన విధంగానే అయ్యప్ప ఆలయం నుంచి వెంకట్రావుపేట వరకు సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్‌ను కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, రెబ్బస్ మహేష్, బత్తుల నరేష్, మాసుల ప్రవీణ్, పందిరి రమేశ్, బొడ్ల రమేశ్, బొడ్ల ఆనంద్, కో-ఆప్షన్ సభ్యులు మాధవరెడ్డి, అరిగేల రాకేశ్, కిషోర్ ముఖి తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో వనమహోత్సవం

### పలు వార్డుల్లో మొక్కల పంపిణీ – ప్రతి మొక్కను సంరక్షించాలి

### మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 3 (ప్రజాకలం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని 3, 4, 14, 22, 24వ వార్డుల్లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా హాజరైన మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను కూడా ప్రజలు తీసుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక వార్డు కౌన్సిలర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, గుడి కందుల అజయ్, అంగడి పురుషోత్తం, మాసుల ప్రవీణ్, బంగారు కాళ్ల కిషోర్, దొనికేలా శిరీష, పూదరి జ్యోతి, కో-ఆప్షన్ సభ్యురాలు గజం లక్ష్మి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, పట్టణ ప్రముఖులు, వార్డు ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సంక్షేమ పాఠశాల విద్యార్థులకు సకల సౌకర్యాలు

### – మంత్రి లక్ష్మణ్ కుమార్



వెల్గటూర్, సెప్టెంబర్ 3, ప్రజాకలం, ప్రతినిధి :

సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సకల సౌకర్యాలు లభిస్తాయని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని కుమ్మరిపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ. 67 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహ పంక్తి భోజనం చేసి, విద్యార్థులకు షూస్ తోపాటు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాతో పాటుగా, పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు తాము సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. మండలంలోని తహసిల్దార్, ఎంపీడీవోలు వారంలో ఏదో ఒకరోజు ప్రభుత్వ పాఠశాలను, సంక్షేమ వసతి గృహాలను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు పరిశీలించాలని ఆదేశించారు. కుమ్మర్ పల్లిలో గల కస్తూర్బా వసతి గృహాన్ని ప్రతి నెల తాను సందర్శిస్తానని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన క్రీడా మైదానం ఏర్పాటుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల ఆమని, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, వెల్గటూర్ తహసీల్దార్ శేఖర్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## 6న బెల్లంపల్లి తాపీ సంఘం ఎన్నిక

### సంఘం సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి: సంకరి కృష్ణ, యేలగం శ్రీనివాస్



బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 3, (ప్రజాకలం) ప్రతినిధి. మంచిర్యాల జిల్లా ,బెల్లంపల్లి తాపీ సంఘం ఎన్నికలు కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసమే నిర్వహిస్తున్నామని సెప్టెంబర్ 6వ జరిగే తాపీ సంఘం ఎన్నికలో అధ్యక్ష పదవికి గాను పోటీలో నిలిచిన సంకరి కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పోటీలో నిలిచిన ఎలగం శ్రీనివాస్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 6న రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నికల అధికారులుగా వారి పర్యవేక్షణలో ఉదయం 7 గంటల నుంచి 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని. అనంతరం ఫలితాలు వెలువడుతాయి అన్నారు. తమను గెలిపిస్తే కార్మికుల సంక్షేమం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని సంగం సభ్యులకు హామీ ఇచ్చారు. 1994 లో తాపీ సంఘాన్ని ఏర్పాటు చేశామని, 1998 లో సంఘం సభ్యుల సహకారంతో తాపీ సంఘం భవన నిర్మాణం చేపట్టామన్నారు. సంఘంలో 620 మంది సభ్యులు కలిగి ఉన్నారు. సభ్యుల సమస్యలను పరిష్కరిస్తూ, ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన సంక్షేమ పథకాలను ,సంఘం సభ్యుల అభివృద్ధి కోసం ఎన్నికైన కమిటీ అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కలుగజేసుకొని మేస్త్రి కూలి అడ్డాల వద్ద రేకుల షెడ్డు నిర్మించి వారికి వసతి కలగజేయాలని కోరారు. తాపీ సంఘం సభ్యుల కష్టకాలంలో తోడుంటుంది అన్నారు. సభ్యులు చెల్లించే రుసుము, తాపీ సంఘం భవన నిర్మాణం నుంచి వచ్చే లాభం సభ్యుల కోసవే కేటాయించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 6న జరిగే ఎన్నికలో సంఘం సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని కమిటీని ఎన్నుకోవాలని కోరారు.

## ఎండపల్లి మండల కేంద్రంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### - ముఖ్యఅతిథిగా పాల్గొని కార్డులను పంపిణీ చేసిన మంత్రి అడ్లూరి



ఎండపల్లి, సెప్టెంబర్ 03 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండల కేంద్రం లో గురువారం రోజున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలం లో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారికి రాలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన లో స్మార్ట్ రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి అర్హులైన వారి అందరికీ రేషన్ కార్డులు అందజేస్తున్నా మని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలకు మా ప్రభుత్వం అర్హులైన వారికి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఉమ్మడి వెల్గటూర్ మండల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నియోజకవర్గం లో ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ స్కూల్ నిర్మాణం తో పాటు ధర్మపురి లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. ధర్మారం మండలం లో ఐటిఐ ఏర్పాటు చేస్తున్నామని ఎండపల్లి మండలం లో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఉమ్మడి వెల్గటూర్ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి పాసిగాం గ్రామం లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. నియోజ కవర్గం లో పెండింగ్ లో ఉన్న రోళ్ళ వాగు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసి రంగ దామునిపల్లి చెరువు అభి వృద్ధి తో పాటు జంగల్ నాల ప్రాజెక్టు అభివృద్ధి చేసి సాగునీటిని పూర్తిస్థాయి లో అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఎండపల్లి గ్రామం లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఎండపల్లి గ్రామం లో సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం తో పాటు ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం పూర్తి చేస్తానని మంత్రి ఈ సంద ర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఎండపల్లి లో ఎక్స్ ప్రెస్ బస్సు ఆపే విధంగా చర్యలు తీసు కుంటామని జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మారం సునీత--జలంధర్ రెడ్డి, అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్ డి ఓ పులి మధుసూదన్ గౌడ్, మండల తహసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్, స్థానిక ఉప సర్పంచ్ దాసరి కళ్యాణి- కొమురయ్య, రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, మండలం ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ఆర్ ఐ అన్వేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంఘ రమేష్ యాదవ్, పలు గ్రామాల సర్పంచులు జి రెడ్డి మహేందర్ రెడ్డి, గొల్లపల్లి మల్లేష్ గౌడ్, సింగిరెడ్డి లింగారెడ్డి, బాల్సాని శారద-మల్లేశం గౌడు, పడిదం లావణ్య-మొగిలి, బెద్దల ప్రవీణ్, కోడిపెల్లి కొమురమ్మ శ్రీనివాస్, ఆవుల మమత-తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గీత కార్మికుల ప్రమాదాల నివారణకు

## "కాటమయ్య రక్షణ కిట్లు"



### ఎక్సైజ్ ధర్మపురి ఎస్సై జమీల్

– వెల్గటూర్, సెప్టెంబర్ 3, ప్రజాకలం, ప్రతినిధి :

గీత కార్మికులు తాటి, ఈత చెట్లు ఎక్కే సమయంలో ప్రమాధాల బారిన పడి ప్రాణాలను కోల్పోకుండా ఉండేందుకోసం "కాటమయ్య రక్షణ ' కిట్లు' ఉపయోగపడతాయని ఎక్సైజ్ ధర్మపురి ఎస్సై జమీల్ అన్నారు. గురువారం వెల్గటూర్ మండల కేంద్రంలో గౌడ వృత్తిని కొనసాగిస్తున్న 66 మందికి కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది గీత కార్మికులు చెట్టు ఎక్కి కల్లును సేకరించే క్రమంలో ప్రమాదాల బారిన పడి వికలాంగులుగా మారడంతో పాటుగా, కొన్ని సమయాలలో ప్రాణాలను కూడా కోల్పోతున్నారని అన్నారు. గీత కార్మికుల ప్రమాదాలను నివారించేందుకోసం ఆధునికతను జోడించి సేఫ్టీ కిట్లను ప్రభుత్వం తయారు చేసి కార్మికులకు ఉచితంగా అందజేస్తుందని అన్నారు. కాటమయ్య రక్షణ కిట్లను ఉపయోగించి గీత కార్మికులు ఎంత పెద్ద చెట్లనైనా సులువుగా ఎక్కగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ గౌడ్,

ఉపాధ్యక్షుడు మోత్కూరి శేఖర్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ధర్నా



మల్లాపూర్ సెప్టెంబర్ 03 ( ప్రజా కలం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలం అయిందని కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సంజయ్ అన్నారు ఈ మేరకు మల్లాపూర్ మండల కేంద్రం లో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల అమలులో విఫలమై రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. రైతుబంధు అమలు చేయకపోవడంతో పాటు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. సాగు అవసరాల సమయంలో యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. రైతు బీమా అమలులోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, వారికి అవసరమైన ఎరువులు, సాగునీరు, సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీ.ఎం ని మర్యాదపూర్వకంగా కలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి

### బెల్లంపల్లి నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధి అంశాలపై ముఖ్యమంత్రితో చర్చ..



బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 3, (ప్రజాపాలన) ప్రతినిధి..ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను,నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన చర్యలను అయిన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మౌలిక వసతులు,రహదారుల అభివృద్ధి,తాగునీటి సమస్య, విద్య, వైద్యం,ఉపాధి అవకాశాలు,పట్టణాభివృద్ధి తదితర అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించారు. బెల్లంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేసి, నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని సీ.ఎం ని ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు ...

## మెట్ పల్లి ఎక్సైజ్ సీఐగా తిరుమల లత

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి,సెప్టెంబర్(ప్రజా కలం) 3:మెట్ పల్లి ఎక్సైజ్, ప్రొహిబిషన్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా తిరుమల లత నియమితులయ్యారు. సాధారణ బదిలీల్లో భాగంగా మెట్ పల్లిలో సీఐగా విధులు నిర్వహిస్తున్న వినోద్ రాథోడ్ కామారెడ్డి జిల్లా బిచ్కుందకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వరంగల్ నుంచి తిరుమల లతను మెట్ పల్లి సీఐగా బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలో ఆమె బాధ్యతలు స్వీకరించనున్నారు.

## హక్కు పత్రాలున్నా ఆగని అక్రమం

### ముందస్తు సమాచారం లేకుండానే డ్రైనేజీ నిర్మాణం

### మున్సిపల్ అధికారులపై కలెక్టర్‌కు నీలారపు సోదరుల ఫిర్యాదు



పెద్దపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాకలం జిల్లాప్రతినిధి) తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా,చట్టబద్ధమైన నోటీసులు జారీ చేయకుండానే పట్టా వ్యవసాయ భూమిలో మున్సిపల్ అధికారులు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడంపై భూ యజమానులు నీలారపు సతీష్,నీలారపు మురళి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసి,తమ భూమి హక్కులను పరిరక్షించాలని కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 1110/1, 1110/2లో తమ కుటుంబానికి పట్టా వ్యవసాయ భూమి ఉందని తెలిపారు. భూమిపై తమకు పూర్తి హక్కులు ఉన్నప్పటికీ,ఎలాంటి ముందస్తు సమాచారం,నోటీసులు ఇవ్వకుండా డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభించారని ఆరోపించారు. భూమి వినియోగానికి సంబంధించి తమతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని,భూ స్వాధీనం ప్రక్రియ చేపట్టకుండానే పనులు నిర్వహించడంతో పాటు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని పేర్కొన్నారు. వ్యవసాయ భూమిలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం వల్ల సాగు పనులకు ఆటంకం ఏర్పడటంతో పాటు భూమి వినియోగానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని,దీంతో తమ కుటుంబం ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత నిబంధనలు,భూ హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా చేపట్టిన పనులపై సమగ్ర విచారణ నిర్వహించి,క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కలెక్టర్‌ను కోరారు. తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో పాటు భూమి హక్కులను కాపాడాలని,ఇప్పటికే జరిగిన నష్టాన్ని అంచనా వేసి న్యాయమైన పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నిబంధనలను ఉల్లంఘించినట్లు విచారణలో తేలితే బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని భూ యజమానులు నీలారపు సతీష్,నీలారపు మురళి కోరారు.

ప్రజా కలం
శుక్రవారం, సెప్టెంబర్ 4, 2026

## పెళ్లి పెటాకులు ఎందుకు అవుతున్నాయి..

మనదేశంలో వివాహేతర సంబంధాలు పెట్టుకుంటున్న వారి సంఖ్య అధికంగానే ఉంది. ప్రతిరోజూ వార్తల్లో అక్రమ సంబంధాల కోసం భర్తలను చంపేస్తున్న భార్యల గురించి వింటూనే ఉన్నాము. ఎందుకిలా జీవితాలు నాశనం చేసుకుంటున్నారని తిట్టుకుంటూ ఉంటాము. అయితే దీని వెనక అనేక సామాజిక, మానసిక, ఆర్థిక కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక వయసు దాటాక ఆ వ్యక్తులు ఎదుర్కొనే పరిస్థితులు, మారుతున్న జీవనశైలి.. అన్నీ కలిపి వారిని అక్రమ సంబంధాల వైపు ఆకర్షితులయ్యేలా చేస్తాయని చెబుతున్నారు. పెళ్లయిన తర్వాత జీవితాంతం ఒక్క జీవిత భాగస్వామితోనే ఉండాలన్నది భారతీయ సాంప్రదాయం. కానీ పెళ్లైన పదేళ్ల తర్వాత ఎక్కువ మంది తమ భాగస్వాములను మోసం చేస్తున్నారు. పురుషులు మాత్రమే కాదు మహిళలు కూడా ఇలాంటి పనులు అధికంగానే చేస్తున్నారు. ముఖ్యంగా 35 నుంచి 40 ఏళ్ల లోపు ఉన్న మహిళలు అక్రమ సంబంధాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుంది? దీనికి కారణాలేంటో కూడా వివరిస్తున్నారు నిపుణులు.ఆ మధ్య మియాపూర్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి ట్యాంక్ బండ్ మీద నుంచి దూకేసి ఆత్మహత్య చేసుకున్నాడు. దీని వెనక ఒక బలమైన కారణం ఉంది. అతని భార్య ఇష్టానుసారంగా తిరిగేది. అనేక మందితో వివాహేతర సంబంధం పెట్టుకునేది. ఈ విషయం అతడికి తెలుసు. వివాహం జరిగి.. పిల్లలు ఉండడంతో భార్య చేసిన తప్పులను అతను క్షమించాడు. చివరికి ఆమె తన ప్రియుళ్ళను ఇంటికి తీసుకురావడం మొదలుపెట్టింది. వారితో సన్నిహితంగా ఉన్నప్పుడు వీడియోలు షూట్ చేయించుకుని.. వాటిని చూస్తూ ఆనందించేది. అయితే ఆ వీడియోలు బయటికి రావడంతో ఆమె భర్త ఆత్మహత్య చేసుకున్నాడు.కేవలం ఇది అతని స్టోరీ మాత్రమే కాదు. సమాజంలో చాలామంది మగాళ్ల పరిస్థితి ఇప్పుడు ఇలానే మారిపోయింది. ఓ టీవీ ఇంటర్వ్యూలో ఓ మహిళ మానసిక విశ్లేషకురాలు సంచలన విషయాలను వెల్లడించారు. ఒకప్పుడు మగవాళ్ళు వివాహేతర సంబంధాలు పెట్టుకునేవారని.. ఆ సంబంధాలను వారు స్టేటస్ సింబల్ లాగా భావించే వారిని.. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని.. మగవాళ్ళ స్థానంలోకి ఆడవాళ్లు వచ్చేసారని ఆమె చెప్పేసింది. తన వద్దకు వచ్చే వారిలో ఎక్కువ శాతం కేసులు ఇవే ఉన్నాయని ఆమె చెప్పడం ఆందోళన కలిగిస్తోంది.పైగా నేటి కాలంలో 90% భర్తలు ఇలానే ఉన్నారని.. తమ భార్యలు వివాహేతర సంబంధాలు పెట్టుకున్నప్పటికీ సర్దుకొని ఊరుకుంటున్నారని ఆమె చెప్పుకొచ్చింది. అప్పటికే పెళ్లి కావడం.. పిల్లలు కూడా పుట్టడంతో.. భార్య ఎన్ని తప్పులు చేసిన సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండిపోతున్నారని.. పిల్లల కోసం అన్నింటినీ త్యాగం చేస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు వాపోయింది. భార్యలు ఎన్ని తప్పులు చేసినా సరే భర్తలు నిశ్శబ్దంగా ఉండి పోవడం వల్ల.. కొంతమంది రెచ్చిపోతున్నారని.. విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఆ మహిళ మానసిక విశ్లేషకురాలు చెప్పుకొచ్చింది. ఇష్టానుసారంగా తిరిగే మహిళలు కౌన్సిలింగ్ ద్వారా కూడా మారే అవకాశం లేదని ఆ మహిళ విశ్లేషకురాలు వాపోయింది. మరో వైపు పురుషుల శృంగార సామర్థ్యంపై నిర్వహించిన ఓ తాజా సర్వేలో విస్తుగొలిపే విషయాలు వెల్లడయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పురుషుల్లో సగం మంది అంగస్తంభన సమస్యలతో బాధపడుతున్నారట. 50 ఏళ్ల లోపు ఉన్న పురుషుల్లో 50 శాతం మంది ఈ సమస్యతో సెక్స్‌ను ఎంజాయ్ చేయలేకపోతున్నారని తేలింది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో.. పురుషుల లైంగిక సామర్థ్యం రోజు రోజుకు తగ్గిపోతోందని వెల్లడైంది. వాళ్లు నిర్వహించిన సర్వేలో బ్రెజిల్‌లోని పురుషుల్లో 40 ఏళ్లలోపు వాళ్లలో.. 35.6 శాతం మంది 18-25 వయస్కులు అంగస్తంభన సమస్యతో మదనపడుతున్నారు. 30.7 శాతం మంది 26-40 ఏళ్ల వయస్కులు ఈ సమస్యతో మానసికంగా కుంగిపోతున్నారు.రోజూవారీ జీవితంపై పడిన ప్రభావమే.. ఈ సమస్యకు కారణమని, ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడి వల్ల దీని బారిన పడుతున్నారని తేలింది. హృద్రోగ సమస్యలు, మతిమరుపు, అకాల మరణం లాంటివి కూడా ఏర్పడుతున్నాయని పరిశోధకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 2025 నాటికి 322 మిలియన్ల పురుషులు అంగస్తంభన సమస్యను ఎదుర్కొంటారని వెల్లడించారు. 1995లో ఆ సంఖ్య 152 మిలియన్లుగా ఉండేది. యూకేలో 11.7 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని, ప్రతి 8 మందిలో ఒకరు బాధితులేనని పేర్కొన్నారు.లైఫ్ స్టైల్ మార్చుకుంటే ఈ సమస్య నుంచి గట్టెక్కవచ్చని తెలిపారు. బరువు తగ్గడం, ధూమపానానికి దూరంగా ఉండటం, ఆరోగ్యకర ఆహారం తినడం, ప్రతి రోజూ వ్యాయామం చేయడం వల్ల అంగస్తంభన సమస్యలను దూరం చేసుకోవచ్చని వివరించారు.ఇటువంటి మనసు కలిగి ఉన్నవాళ్లు పిల్లల్ని కూడా సరిగా పెంచలేరని.. పిల్లలపై కూడా ఆ ప్రభావం పడుతుందని ఆ మహిళ విశ్లేషకురాలు వివరించింది. ఇటువంటి వాళ్లను సాధ్యమైనంతవరకు మార్చేందుకు భర్తలు ప్రయత్నించాలని.. లేనిపక్షంలో దూరంగా ఉండటమే మంచిదని ఆమె చెప్పుకొచ్చారు. తమ సంబంధాలకు అడ్డుపడే వారిని ఏదైనా చేసే మనస్తత్వం ఇటువంటి మహిళల్లో ఉంటుందని.. అటువంటి మహిళలకు గట్టి గుణపాఠం చెబితేనే బాగుంటుందని ఆ మహిళా విశ్లేషకురాలు చెప్పింది. ఆమె మాట్లాడిన మాటలకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం కలిగిస్తోంది.దంపతుల్లో చాలామందికి ఇతరులతో తమ జీవిత భాగస్వామిని పోల్చి చూసుకునే బలహీనత ఉంటుంది. తాను ఆశించినట్టు భర్త లేడనో, సంసార సుఖం విషయాన్ని పట్టించుకోవడం లేదనో అసంతృప్తికి లోనవుతుంటారు. ఈ అసంతృప్తిలో వివాహేతర సంబంధాల ఉచ్చులో పడుతుంటారు. విషయం బయటపడ్డాక కాపురాలు కూలుతుండటం ఇటీవల కాలంలో ఎక్కువైంది. వివాహేతర సంబంధాలు విభేదాలకు కారణమై చివరికి విడాకుల వరకు వెళ్తున్నాయి. ఇష్టపడి పెళ్లి చేసుకున్న వారిలోనూ ఈ సమస్య ఉండటం, అదీ పెళ్లయ్యాక గోల్డెన్ పీరియడ్‌గా చెప్పుకునే మూడేళ్లలోపే ఈ సమస్యలు రావడం గమనార్హం. ఓ సర్వే ప్రకారం మన దేశంలో ఏటా విడాకులు తీసుకుంటున్న జంటలు 13 లక్షల 60 వేల మంది వరకు ఉన్నారని అంచనా. విడాకులు తీసుకుంటున్న వారిలో విడిగా ఉండేందుకు ఇష్టపడుతున్న మహిళల సంఖ్య అధికం. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. మిజోరాంలో విడాకుల కేసులు అధికంగా ఉంటున్నాయి. అలాగే కులాంతర వివాహాలు అక్కడే ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలా ఒంటరిగా ఉండే మహిళలు కూడా పరాయి పురుషుని సాన్నిహిత్యాన్ని కోరుకుంటున్నారు.

# రాహుల్ గాంధీపై కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి

## – దళిత నేత సభ నిర్వహిస్తే ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేయడమేంటి?

## – బీజేపీకి దళితులంటే లెక్కలేదు.. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య







మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, సెప్టెంబర్ 3(ప్రజాకలం): రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్ పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కొత్త బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా గాజంగి నందయ్య, జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ.. ఉత్తరాఖండ్‌లో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరై ప్రసంగించిన అనంతరం సభా ప్రాంగణాన్ని బీజేపీ నేతలు గంగాజలంతో శుద్ధి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక దళిత నేత సభ నిర్వహించిన ప్రాంగణాన్ని గంగాజలంతో శుద్ధి చేయడం దళితుల పట్ల బీజేపీ వైఖరిని తెలియజేస్తోందని ఆరోపించారు. "దళితులు అంటే బీజేపీకి లెక్కలేదు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే దళితులను ఉపయోగించుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడుతోంది" అని వారు అన్నారు. దళితుల పట్ల వివక్షకు సంబంధించిన అంశంపై రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే ఆయనపై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం ఇప్పటికైనా ఓటు బ్యాంకు రాజకీయాలను విడనాడి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో బీజేపీ దళితుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల చిన్నారి వినికిడి కోసం రూ.31 లక్షల సాయం కోరుతున్న తల్లిదండ్రులు

## కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి లక్ష్మణ్‌కు విజ్ఞప్తి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, సెప్టెంబర్ 3(ప్రజాకలం): పుట్టిన రెండేళ్లకే తీవ్రమైన వినికిడి లోపంతో బాధపడుతున్న తమ కుమారుడు సరిబుద్దీన్‌కు కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయించేందుకు ఆర్థిక సహాయం అందించాలని తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి అల్లూరి లక్ష్మణ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు మానవతా దృక్పథంతో స్పందించి తమ చిన్నారికి అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తకిఉద్దీన్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. వారి రెండేళ్ల కుమారుడు



TELANGANA'S ONLY FULL NABH ACCREDITED ENT HOSPITAL
DR. RAO'S ENT
Sensitive to your senses
DATE:28-08-2026
ESTIMATION FOR COCHLEAR IMPLANT SURGERY
NAME: MASTER SARIBUDDIN AGE: 2Y/MALE
MASTER SARIBUDDIN, DIAGNOSED AS BILATERAL PROFOUND HEARING LOSS AND THERE IS NO BENEFIT WITH HIGH POWER HEARING AIDS TO IMPROVE CHILD'S SPEECH AND HEARING.
CHILD'S ADVISED TO GO FOR COCHLEAR IMPLANT SURGERY FOR BOTH EAR'S, WE SUGGESTED ADVANCED BIONICS COMPANY MODEL IS HIRES ULTRA 3D IMPLANT WITH CIM30 SOUND PROCESSOR.
COST AND CHARGES ARE MENTIONED AS BELOW.

| | |
|---|---|
| HIRES ULTRA 3D IMPLANT WITH SOUND PROCESSOR FOR BOTH EAR'S | 26,36,250.00 |
| SURGERY COST INCLUDING HOSPITAL CHARGES | 4,00,000.00 |
| SPEECH THEARPY FOR 6 MONTHS | 1,00,000.00 |
| TOTAL: | 31,36,250.00 |

(INWORDS: THIRTY-ONE LAKHS THIRTY-SIX THOUSAND TWO FIFTY RUPEES ONLY)
THANKS& REGARDS
AUTHRIZED SIGNATORY
DR.RAO'S ENT HOSPITALS.
KPHB | MANIKONDA | KONDAPUR | PUNJAGUTTA

సరిబుద్దీన్‌కు రెండు చెవుల్లోనూ తీవ్రమైన వినికిడి లోపం ఉన్నట్లు వైద్య పరీక్షల్లో నిర్ధారణ అయింది. సాధారణ వినికిడి పరికరాలు ఉపయోగించినప్పటికీ ఆశించిన స్థాయిలో ప్రయోజనం లేకపోవడంతో, వైద్యులు రెండు చెవులకు కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్స చేయించాలని సూచించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. చిన్నారి వయస్సు కేవలం రెండేళ్ళు కావడంతో ఈ దశలోనే చికిత్స అందించడం అత్యంత అవసరమని వైద్యులు సూచించినట్లు వారు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని డాక్టర్ రావు'స్ ఈఎన్‌టీ హాస్పిటల్స్ వైద్య అంచనా ప్రకారం రెండు చెవులకు కోక్లియర్ ఇంప్లాంట్, సౌండ్ ప్రాసెసర్‌కు రూ. 26,36,250, శస్త్రచికిత్స, ఆసుపత్రి ఖర్చులకు రూ. 4 లక్షలు, ఆరు నెలల స్పీచ్ థెరపీకి రూ. 1 లక్ష అవసరమవుతుందని తెలిపారు. మొత్తం రూ. 31,36,250 వరకు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. రోజువారీ కుటుంబ అవసరాలను కూడా కష్టపడి తీర్చుకునే తమకు ఇంతటి భారీ వైద్య ఖర్చును భరించే స్థోమత లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుడి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని చికిత్సను ఆలస్యం చేయకూడదని భావిస్తున్నప్పటికీ, ఆర్థిక పరిస్థితులు తీవ్ర అడ్డంకిగా మారాయని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ చిన్న వయస్సులోనే అవసరమైన చికిత్స అందితే భవిష్యత్తులో చిన్నారి వినికిడి, మాట అభివృద్ధికి మెరుగైన అవకాశాలు ఉంటాయని వైద్యులు సూచించిన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. రూ. 31,36,250 వరకు లేదా ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాధ్యమైన గరిష్ఠ స్థాయిలో ఆర్థిక సహాయం మంజూరు చేసి తమ కుమారుడి భవిష్యత్తును కాపాడాలని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి అల్లూరి లక్ష్మణ్, జువ్వాడి నర్సింగరావును వారు వేడుకున్నారు. పేదరికం కారణంగా తమ చిన్నారి వైద్య చికిత్సకు దూరం కాకుండా ప్రభుత్వం అండగా నిలిస్తే సరిబుద్దీన్‌కు కొత్త జీవితం లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఐక్యతతోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం

## చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి – టీజీఇజేఏసీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్

పెద్దపల్లి,సెప్టెంబర్ 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

ఉద్యోగుల సమస్యల పరిష్కారం,హక్కుల సాధన కోసం హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఐక్యంగా ముందుకు సాగాలని,రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ పిలుపునిచ్చారు.పెద్దపల్లి జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం పెద్దపల్లి ఐడీఓసీ సమీపంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా ఫోరం అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షుడు భాస్కర్,ప్రధాన కార్యదర్శి మచేందర్, కేంద్ర ఉపాధ్యక్షుడు రామప్ప ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సమస్యలు,సంక్షేమం,హాస్టళ్ల అభివృద్ధి, విద్యార్థులకు అందుతున్న సేవలను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు.ఈ సందర్భంగా బొంకూరి శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన బలమని, పరస్పర సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవడంతో పాటు సంఘం చేపట్టే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నారని,వారి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రస్థాయిలో నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ప్రధాన కార్యదర్శి మచేందర్ ఉద్యోగుల ఐక్యతతోనే సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

**అశోక్ కుటుంబానికి ఉద్యోగుల ఆర్థిక చేయూత**

**– రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయం**

సమావేశంలో విధి నిర్వహణలో ఉండగానే అకాల మరణం చెందిన హాస్టల్ వెల్ఫేర్ అధికారి అశోక్ కుటుంబానికి ఉద్యోగులు అందించిన సహాయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.అశోక్ కుటుంబానికి అండగా నిలిచేందుకు



తెలంగాణ ఎన్జీఓల సంఘం ద్వారా రూ. 1.50 లక్షలు,రాష్ట్రవ్యాప్తంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం సభ్యుల సహకారంతో మరో రూ. 1 లక్ష సేకరించి, మొత్తం రూ. 2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆయన పిల్లలు హర్షవర్ధన్, సహస్రలకు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహోద్యోగి కుటుంబం కష్టకాలంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఏకమై ఆర్థిక సహాయం అందించడం మానవత్వానికి నిదర్శనమని అభినందించారు.అశోక్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ ఎన్జీఓల సంఘం జిల్లా కార్యదర్శి అయ్యారెడ్డి సందీప్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై ఉద్యోగుల సేవాభావాన్ని అభినందించారు.అనంతరం అశోక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకటస్వామి,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మొహ్సిన్,కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్డ్ కాస్ట్స్ డెవలప్‌మెంట్ అధికారి రవీందర్,అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి సునీత,పదవీ విరమణ పొందిన డీబీసీడీఓ రంగారెడ్డి,ఏబీసీడబ్ల్యూఓ వినోద్‌తో పాటు పెద్దపల్లి జిల్లా హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# వాసవి స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

## - కృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి



పెద్దపల్లి,సెప్టెంబర్ 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

పెద్దపల్లిలోని వాసవి స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలతో అలరించగా,వారి సంప్రదాయ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని పండుగ సందడిని పాఠశాలలో నింపారు. శ్రీకృష్ణాష్టమి విశిష్టత,శ్రీకృష్ణుడి జీవితం,ఆయన బోధించిన ధర్మం,సత్యం, నీతి,మంచితనం వంటి విలువలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా వాసవి స్కూల్ చైర్మన్ పాంపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ భారతీయ పండుగలు, సంస్కృతి,సంప్రదాయాల వెనుక ఉన్న విలువలను చిన్నారులకు పరిచయం చేయడం ద్వారా వారిలో నైతికత, సాంస్కృతిక అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు.విద్యతో పాటు భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు, విలువలను విద్యార్థులకు అందించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మానస, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

## - కౌన్సిలర్ పెంజర్ల రాకేష్



పెద్దపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాకలం జిల్లాప్రతినిధి) పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని,భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి కుటుంబం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పెద్దపల్లి పట్టణ 15వ వార్డు కౌన్సిలర్ పెంజర్ల రాకేష్ పిలుపునిచ్చారు.వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం 15వ వార్డులో ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, వాటిని ఇళ్ల పరిసరాల్లో నాటి నిరంతరం సంరక్షించాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ చెట్లు స్వచ్ఛమైన గాలిని అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఒక్కొక్కరు ఒక మొక్క నాటి దానిని బాధ్యతగా పెంచితే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు భాగస్వాములు కావచ్చన్నారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు సురేష్,అరవింద్,ఆర్‌పీ రజిత,నర్సరీ సిబ్బంది సునీత,యశోదతో పాటు వార్డు ప్రజలు రాజు,సురేందర్,మణిదీప్,మహేష్,మనోజ్,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ పర్వతగిరి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

( వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 03, ప్రజాకలం ప్రతినిధి. మండల కేంద్రం లోని జెడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టుడు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు సంతోషంగా నిర్వహించారు. చివరిగా పదవ తరగతి విద్యార్థి పి.కళ్యాణ్ ఉట్టి కొట్టి తన చాతుర్యాన్ని శక్తిని చాటి చెప్పాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుకూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ, సంస్కృతీ సాంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి పండుగలు ప్రజల్లో సంతోషాన్ని శాంతిని నీతిని బోధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇంటర్న్‌షిప్‌లతో విద్యార్థులకు ప్రాయోగిక జ్ఞానం

## - గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లి,సెప్టెంబర్ 03:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యార్థుల్లో ప్రాయోగిక జ్ఞానం,నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు వారి భవిష్యత్ కెరీర్‌కు ఇంటర్న్‌షిప్‌లు ఎంతో దోహదపడతాయని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి



శ్రీనివాస్ అన్నారు.గాయత్రి కళాశాలలో ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సీనియర్ ఐపిపిబి మేనేజర్ రాజేష్, ఐపిపిబి మేనేజర్ శ్రీనివాస్,పోస్ట్ ఉమెన్ అనూషతో కలిసి అల్లెంకి శ్రీనివాస్ సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్న్‌షిప్ సమయంలో విద్యార్థులు పొందిన జ్ఞానం,అనుభవాన్ని భవిష్యత్తులో తమ కెరీర్ అభివృద్ధికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థులకు విద్యతో పాటు పరిశ్రమలు,వివిధ సంస్థల్లో పనిచేసే విధానం,ప్రాయోగిక అంశాలపై అవగాహన కల్పించే ఇటువంటి కార్యక్రమాలు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్,అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు ఐపిపిబి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులకు విలువైన అనుభవాన్ని అందించే ఇటువంటి ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

# సీజనల్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి

## - ఆత్మకూర్ సబ్‌సెంటర్‌లో వైద్యాధికారి తనిఖీ

## - రికార్డుల నిర్వహణపై సూచనలు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 3(ప్రజాకలం) ఆత్మకూర్ సబ్‌సెంటర్‌ను వైద్యాధికారి ఎల్లాల అంజిత్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌సెంటర్‌లో అమలు చేస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రస్తుతం కొనసాగుతున్న సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసార వ్యాధుల నివారణపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జ్వరాల పర్యవేక్షణ, ఇంటింటి సర్వేలు, అనుమానిత కేసులను సకాలంలో గుర్తించడం, దోమల నివారణ చర్యలు, తాగునీటి పరిశుభ్రతతో పాటు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి సబ్‌సెంటర్ ద్వారా అందుతున్న ఆరోగ్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. జ్వరం లేదా ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. అలాగే నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ ప్రమాణాలకు అనుగుణంగా అన్ని రికార్డులను పూర్తిస్థాయిలో, క్రమబద్ధంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.

# పాలిటెక్నిక్ విద్యను యథాతథంగా కొనసాగించాలి

## - జీఓ ఎంఎస్ 97ను తక్షణమే రద్దు చేయాలి

## - ప్రజా సంక్షేమ వేదిక జిల్లా నాయకురాలు బి.కవిత

కరీంనగర్,సెప్టెంబర్ 02:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన వివాదాస్పద జీఓ ఎంఎస్ 97ను తక్షణమే రద్దు చేసి,పాలిటెక్నిక్ కళాశాలలను యథావిధిగా కొనసాగించాలని ప్రజా సంక్షేమ వేదిక కరీంనగర్



జిల్లా నాయకురాలు బి.కవిత డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని 113 పాలిటెక్నిక్ కళాశాలల్లో 59 ప్రభుత్వ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో విలీనం చేయాలనే నిర్ణయం లక్షలాది మంది పేద,మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.పాలిటెక్నిక్ విద్య ఐటీఐ తరహా స్వల్పకాలిక కోర్సు కాదని,ఏఐసిటిఇ గుర్తింపు పొందిన మూడేళ్ల పూర్తిస్థాయి సాంకేతిక విద్య అని పేర్కొన్నారు.ఈ విద్యా వ్యవస్థ ఎస్‌బిటిఇటి ఆధ్వర్యంలోనే కొనసాగాలని స్పష్టం చేశారు.కళాశాలలను విలీనం చేయడం వల్ల పాలిసెట్,ఎస్‌బిటిఇటి పరీక్షలు,సర్టిఫికెట్ల గుర్తింపు,ఈసెట్ ద్వారా బి.టెక్ లో లేటరల్ ఎంట్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్,ప్రభుత్వ ఉద్యోగాల అర్హత వంటి అంశాలపై విద్యార్థుల్లో గందరగోళం నెలకొనే అవకాశం ఉందన్నారు.ఇప్పటికే విద్యార్థులు ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి జీఓ 97ను రద్దు చేయాలని కోరారు.

### న్యూ లయోలా పాఠశాలలో

# మిన్నంటిన కృష్ణాష్టమి సంబరాలు

## - బుజ్జి కృష్ణుల సందడి!



మంచిర్యాల జిల్లా, ప్రజాకలం జిల్లా ప్రతినిధి. సెప్టెంబర్ 3 : లయోలా పాఠశాల ప్రాంగణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని పాఠశాల అంతటా పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులలో హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆకట్టుకున్న బుజ్జి కృష్ణులు - రాధమ్మలు ప్రాథమిక తరగతుల చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలలో మెరిసిపోయారు. తలపై నెమలిపింఛం, చేతిలో పిల్లనగ్రోవితో వచ్చిన బుజ్జి కృష్ణులు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణమంతా చిన్నారుల నవ్వులు, కృష్ణ లీలల ప్రదర్శనలతో సందడిగా మారింది.సాంస్కృతిక ప్రదర్శనలుకృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

### నీటి వనరుల పరిరక్షణకు

# పటిష్ట చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - నీటిపారుదల శాఖ పనితీరుపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్



పెద్దపల్లి,సెప్టెంబర్ 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని నీటి వనరులను పరిరక్షిస్తూ ప్రతి వర్షపు నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ పనితీరుపై సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలోని చెరువులు,కుంటలు,ఇతర నీటి వనరుల్లో ఎలాంటి ఆక్రమణలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు.నీటి వనరుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లాలోని చిన్నతరహా నీటిపారుదల చెరువుల కట్టల పటిష్టతను పరిశీలించాలని,తూములు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు.అవసరమైన చోట మరమ్మతు పనులను గుర్తించి,వాటికి అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.కాలువల్లో అవసరమైన చోట పేరుకుపోయిన పూడిక,పిచ్చి మొక్కలు,తదితరాలను తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.కాలువల భూముల్లో ఆక్రమణలు ఉన్నట్లయితే వాటిని గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు.వర్షాలు సమృద్ధిగా కురుస్తున్న సమయంలో అందుబాటులోకి వచ్చే ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసిపట్టి,సాగునీటి అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు.నీటి వనరుల నిర్వహణ,కాలువల పరిస్థితి,చెరువుల కట్టలు,తూముల పనితీరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అధికారులు,ఇంజినీర్లు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పనుల పురోగతి,నీటి వనరుల పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు.సమస్యలను గుర్తించిన వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు,ఇంజినీర్లు,సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు

## - బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

పెద్దపల్లి,సెప్టెంబర్ 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలోని సుమారు 8 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య డిమాండ్ చేశారు.బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీజేపీ నాయకులు శాంతియుతంగా పాదయాత్రగా సచివాలయానికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేయడాన్ని కొమరయ్య తీవ్రంగా ఖండించారు.విద్యార్థుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా.అని ఆయన ప్రశ్నించారు.రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి దాదాపు రూ.15 వేల కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన ఆరోపించారు.ఈ బకాయిల కారణంగా విద్యార్థుల చదువులు,ఉన్నత విద్యకు సంబంధించిన అవకాశాలు,ఉపాధి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం



పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కేవలం ఆర్థిక అంశంగా చూడరాదని,అది విద్యార్థుల విద్యాభ్యాసం,ఉన్నత చదువులు,ఉపాధి అవకాశాలు, భవిష్యత్తుతో నేరుగా ముడిపడి ఉన్న కీలకమైన అంశమని కొమరయ్య అన్నారు.ప్రభుత్వం పెండింగ్ బకాయిల చెల్లింపుపై వెంటనే స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు,ఎంపీ డీకే అరుణ, పార్టీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# శిశు మరణాల నివారణకు సమన్వయంతో పని చేయాలి

## - హైరిస్క్ గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: డీఎంహెచ్ఓ డాక్టర్ జి. సుజాత



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 3(ప్రజా కలం):

జిల్లాలో శిశు మరణాల నివారణకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. సుజాత సూచించారు. గురువారం ఆమె అధ్యక్షతన శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన శిశు మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా విశ్లేషించారు. హైరిస్క్ గర్భిణీల గుర్తింపు, నిరంతర పర్యవేక్షణ, ప్రసవాల నిర్వహణ, నవజాత శిశువుల సంరక్షణ, అత్యవసర రిఫరల్ సేవలపై అధికారులు సమీక్షించారు. హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని డాక్టర్ సుజాత ఆదేశించారు. ప్రసవ సమయంలో తల్లి, శిశువుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. నవజాత శిశువుల్లో అనారోగ్య లక్షణాలను తొలిదశలోనే గుర్తించి, పరిస్థితి తీవ్రతను బట్టి ఎలాంటి ఆలస్యం లేకుండా ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి శిశు మరణాలను తగ్గించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రతి శిశు మరణాన్ని చైల్డ్ డెత్ రివ్యూ ద్వారా సమగ్రంగా విశ్లేషించి, మరణానికి దారితీసిన కారణాలను గుర్తించాలని డాక్టర్ సుజాత స్పష్టం చేశారు. గుర్తించిన లోపాలను సరిదిద్దుతూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి, డీఐఓ డాక్టర్ నరేంద్ర, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ అర్చన, డాక్టర్ ఎన్. రాజేందర్, పీడియాట్రిషన్లు డాక్టర్ గుండేటి అర్జున్, డాక్టర్ రమా, గైనకాలజిస్ట్ డాక్టర్ బి. ఉష, ఏ. భాస్కర్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ శివకుమారి, డాక్టర్ వాహిని, డాక్టర్ సౌజన్య, హెచ్ఈఓ ఏ. రాజేశం, హెచ్ఈ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# మిషనరీ చర్చి భూముల కబ్జా ఆరోపణలు అవాస్తవం : రత్నాకర్ రెడ్డి

హనుమకొండ సెప్టెంబర్ 3 ప్రజా కలం ప్రతినిధి

మిషనరీ చర్చి భూములను కబ్జా చేస్తున్నామంటూ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి ప్రతినిధులు ఇటీవల తమపై చేసిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని రత్నాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హనుమకొండలోని ఏ టు జెడ్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టాలపై, న్యాయస్థానాలపై తమకు అపారమైన గౌరవం ఉందని, వాటిని ఉల్లంఘించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కొందరు వ్యక్తులు కావాలనే తమపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.తమపై ఆరోపణలు చేస్తున్న వారి వద్ద ఏవైనా ఆధారాలు ఉంటే కోర్టు ద్వారా తేల్చుకోవాలని సూచించారు. ఈ వివాదానికి సంబంధించి



ఇప్పటికే గౌరవ న్యాయస్థానాలు తమకు అనుకూలంగా తీర్పులు ఇచ్చాయని ఆయన తెలిపారు.కోర్టుల్లో ఓడిపోతున్న కారణంగానే కొందరు తమపై నిరాధార ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు వాస్తవాలను మాత్రమే నమ్మాలని, అసత్య ఆరోపణలను నమ్మి తప్పుదోవ పట్టవద్దని రత్నాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# క్రీడలే ఆరోగ్యానికి బాట

## విద్యార్థులు ఆటల్లో రాణించాలి - ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య



సుల్తానాబాద్,సెప్టెంబర్ 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని,క్రీడలతో శారీరక దారుఢ్యం తోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని సుల్తానాబాద్ మండల ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య అన్నారు.క్రీడలే ఆరోగ్యానికి బాట అని పేర్కొన్నారు.పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి.ముగింపు కార్యక్రమానికి ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య,జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్,ఇండియన్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా,రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు.క్రమశిక్షణ, పట్టుదల,సమయపాలనతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. అనంతరం వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు, పతకాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ఆల్ఫోర్స్ ప్రిన్సిపల్ సత్యం, సీనియర్ ఖోఖో క్రీడాకారుడు బైరగోని రవీందర్,ఖేల్ ఇండియా కోచ్ గెల్లు మధుకర్,టగ్ ఆఫ్ వార్ జిల్లా కార్యదర్శి సంపత్,వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్,వెంకటేష్, ఆసియా,శ్రీవాణి,సంధ్య,సత్యనారాయణ, శివ,సతీష్,జ్యోతి,రాజేష్,వెంకటలక్ష్మి,సునీత తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు కొత్త సారథులు

## - మండల..పట్టణ నూతన అధ్యక్షుల నియామకం

పెద్దపల్లి,సెప్టెంబర్ 03 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మండల, పట్టణ స్థాయిలో నూతన అధ్యక్షులను నియమించారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సిఫారసు మేరకు ఈ నియామకాలను చేపట్టారు.



పెద్దపల్లి మండల అధ్యక్షుడిగా కట్కూరి సుధాకర్ రెడ్డి,పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడిగా భూతగడ్డ సంపత్,సుల్తానాబాద్ మండల అధ్యక్షుడిగా చిలుక సతీష్ బాబు,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడిగా వేగోలపు అబ్బయ్య గౌడ్,ఎలిగేడు మండల అధ్యక్షుడిగా సామ రాజేశ్వర్ రెడ్డి,జూలపల్లి మండల అధ్యక్షుడిగా బొజ్జ శ్రీనివాస్,ఓదెల మండల అధ్యక్షుడిగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,కాల్వ శ్రీరాంపూర్ మండల అధ్యక్షుడిగా గజవేన సదయ్య యాదవ్‌లను నియమించారు. నూతన అధ్యక్షుల నియామకాలు సెప్టెంబర్ 3 నుంచే అమల్లోకి వచ్చినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు తమపై విశ్వాసం ఉంచి పదవులు అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో పాటు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేస్తూ,కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠకు ఎలాంటి భంగం కలగకుండా సమష్టిగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.

# అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయి

## - జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

## - జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న నూనావత్ రాజుకు సన్మానం



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 3(ప్రజా కలం): ఉద్యోగులకు లభించే అవార్డులు వారి బాధ్యతను మరింత పెంచుతాయని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.కోరుట్ల గడి ప్రాథమిక పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంఖ్య పెంపు, నాణ్యమైన విద్య అందించేందుకు చేసిన కృషికి గుర్తింపుగా తపస్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపికైన నూనావత్ రాజుకు అవార్డు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని, వారి సేవలకు లభించే గుర్తింపు మరింత ఉత్సాహంతో పనిచేసేలా ప్రోత్సహిస్తుందని అన్నారు. అనంతరం నూనావత్ రాజు మాట్లాడుతూ తనను జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపిక చేసి సన్మానించిన తపస్ జగిత్యాల జిల్లా శాఖకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచడంతో పాటు భవిష్యత్తులో మరింత అంకితభావంతో పని చేయాలనే స్ఫూర్తిని అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## రైతు భరోసా లేదు.. 24 గంటల కరెంట్ లేదు : మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



పెద్దపల్లి,సెప్టెంబర్ 03:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన పై బబీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఆందోళనలో భాగంగా నియోజకవర్గంలోని పెద్దపల్లి,సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్,ఓదెల,జూలపల్లి,ఎలిగేడు మండల కేంద్రాల్లో గురువారం నిర్వహించిన రైతు సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్,420 హామీలను రైతులు గుర్తు చేసుకోవాలని కోరారు.రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని,కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని,కానీ పూర్తి స్థాయిలో అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని పేర్కొన్నారు.భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు, భూమిలేని రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు.అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చి నేడు రైతులకు మద్దతుధర అందించడంలో,కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.మూడు పంటలకు రైతుబంధు అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు రైతు భరోసా విషయంలో కూడా అయోమయానికి గురిచేస్తోందని అన్నారు.పంట నష్టపోతే తక్షణమే పరిహారం అందేలా పటిష్టమైన పంటల బీమా పథకం తీసుకొస్తామని చెప్పినా,వడగండ్ల వాన,తుపాన్లతో నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సాయం సకాలంలో అందడం లేదన్నారు. 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీఇచ్చి కనీసం 10 గంటల విద్యుత్‌కూడా అందించలేని పరిస్థితి తీసుకొచ్చారని విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన సాగునీటి వ్యవస్థను కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ,పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టునుకూడా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. కృష్ణా,గోదావరి జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని, బనకచర్ల అంశంలో తెలంగాణ రైతుల ప్రయోజనాలను బలిపెట్టే నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోకూడదని హెచ్చరించారు. మూసివేసిన చక్కెర కర్మాగారాలను తెరిపించడం,పసుపు బోర్డు ఏర్పాటు,నకిలీ విత్తనాలు-పురుగు మందులపై కఠిన చర్యలు,రైతు కమిషన్ ఏర్పాటు,కొత్త వ్యవసాయ విధానం,రైతు కూలీలకు రైతు బీమా వంటి హామీలనుకూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని దాసరి డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో రైతులపై హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్,ఇప్పుడు అదే రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతుల సమస్యలపై బీఆర్ఎస్ నిరంతరం రైతులకు న్యాయం జరిగేవరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశాల్లో జిల్లా గ్రంథాల సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్,మాజీ ఎంపీపీలు నూనేటి సంపత్, స్రవంతి మోహన్ రావు,మాజీ జెడ్పిటిసిలు రాములు,వంగల తిరుపతిరెడ్డి,కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్,పార్టీ మండలాల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, రామ్ రెడ్డి,ఐరెడ్డి వెంకటరెడ్డి,దేవయ్య,బోయిని రాయమల్లు,మల్లేశం, రాజకుమార్,గుణపతి,సర్పంచ్ లు దీకొండ భూమేష్,ఒజ్జ సంపత్,బోయిని శ్రీనివాస్ లావణ్య,తోగురు శ్రీనివాస్,గుడుగుల సతీష్,చొప్పరి అంజన్న, ఖమ్మంపల్లి బాపయ్య, అరిగొప్పుల రాణి మోహన్,తీగల నాగరాజు,మచ్చ అరుణ యాదగిరి, సదాశి వరెడ్డి,పాతకుల అనూష అనిల్,బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంట్లో చోరీకి పాల్పడిన ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

## రూ:6,05,000/- నగదు,పల్సర్ బైక్, గ్లౌజులు,ఇనుప రాడ్ స్వాధీనం : హనుమకొండ సిఐ శివకుమార్ వెల్లడి

హనుమకొండ సెప్టెంబర్ 3 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 30-08-2026 రోజు జరిగిన ఇంటి చోరీ కేసును పోలీసులు ఛేదించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.హనుమకొండ మచిలీబజార్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ నబీ ఏ ఆర్షద్ (31), ఎండి.సర్వర్ (40),16 సంవత్సరాల బాలుడు కలిసి చోరీకి పథకం రచించి,హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిది మచిలీబజార్‌కు చెందిన ఒక వ్యక్తి ఇంట్లో నగదు చోరీకి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.విచారణలో భాగంగా నిందితులు తెలిపిన వివరాల ప్రకారం, 30.08.2026 నాడు ముగ్గురూ కలిసి బాధితుడి ఇంటి పరిసరాలను ముందుగా పరిశీలించి, బాధితుడు ఇంటి నుండి బయటకు వెళ్లిన సమయాన్ని గమనించారు. అనంతరం ఇంటి వెనుక భాగం నుండి లోపలికి ప్రవేశించి,బీరువా తాళాన్ని ఇనుప రాడ్ మరియు రాయితో పగులగొట్టి అందులోని 7 లక్షల నగదును అపహరించారు. చోరీ చేసిన నగదును అనంతరం సుబేదారి-నక్కలగుట్టలోని ఒక హోటల్‌లో ముగ్గురూ కలిసి పంచుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నిందితులు పోలీసులకు చిక్కకుండా ఇతర ప్రాంతాలకు పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సమయంలో 03.09.2026 ఉదయం బాలాంజనేయ స్వామి టెంపుల్, న్యూ బస్టాండ్ రోడ్, హనుమకొండ వద్ద పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడు A1 నబీ తన భార్య కి విడాకులు ఇచ్చి కొన్ని నెలల నుండి వేరుగా ఉంటున్నాడు, నిందితుడు కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు దారుడిని తనకు అవసర నిమిత్తం 50 వేల రూపాయలు ఇవ్వమని అడగగా ఫిర్యాదుదారుడు అరేయ్ నువ్వు సరిగా పని చేయవు నీకు డబ్బులు ఇస్తే మళ్లీ తిరిగి ఎలా ఇస్తావు,నా దగ్గర డబ్బులు లేవని చెప్పినాడు,దాంతో నిందితుడు ఫిర్యాదాడుపై కోపం పెట్టుకొని ఫిర్యాదు దారుడు చెప్పుల బిజినెస్ చేస్తాడు,ఎప్పటికీ డబ్బులు ఉంటాయి కావాలనే డబ్బులు ఇస్తాలేడు అని ఇతని ఇంట్లో ఎలాగైనా దొంగతనం చేయాలని పథకం పన్నాడు, ఇదే విషయం మిగతా ఇద్దరి నిందితులకు చెప్పగా వారు తనతో పాటు దొంగతనం చేయడానికి ఒప్పుకున్నారు అలా ముగ్గురు కలిసి పథకం ప్రకారం ఏడు లక్షల నగదు చోరీకి పాల్పడినారు




స్వాధీనం చేసుకున్న సొత్తు:

నిందితుడూా1 మహమ్మద్ నబీ వద్ద నుండి రూ.3,12,000/- నగదు మరియు చోరీకి ఉపయోగించిన బజాజ్ పల్సర్ మోటార్ సైకిల్, Regd. No. TS-03-EG-7045... నిందితుడు A2 ఎండి. సర్వర్ వద్ద నుండి రూ.2,93,000/- నగదు మొత్తం నగదు రూ.6,05,000/- బాలుడి వద్ద నుండి 04 తెల్లని సర్జికల్ గ్లౌజులు సుమారు 18 అంగుళాల పొడవైన ఇనుప రాడ్‌స్వాధీనం చేసుకున్న నగదు మరియు ఇతర వస్తువులను పంచుల సమక్షంలో సీజ్ చేసి, కేసు దర్యాప్తులో భాగంగా భద్రపరిచారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి, చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతోంది.16 సంవత్సరాల బాలుడికి సంబంధించి జువెనైల్ జస్టిస్ చట్టం ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతున్నాయి. ఈ సందర్భంగా హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ, ఇళ్ల నుండి బయటకు వెళ్లే సమయంలో విలువైన నగదు, ఆభరణాలు మొదలైన వాటిని ఇంట్లో ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సిబ్బంది క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ రావూఫ్,కానిస్టేబుల్లు విజయ్ కాంత్, వల్లాల అశోక్,బాలమహిపాల్, రమానాకర్,కిరణ్ కుమార్,తిరుపతి హోం గార్డ్స్ కుమారస్వామి,రవి, AAO ఎండి సల్మాన్ పాషా,SI కిశోర్ లను హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ అభినందించారు.

# ప్రకృతి బాటలో సాగు.. రైతులకు శిక్షణ!

## చంద్రు తండాలో సహజ వ్యవసాయంపై అవగాహన సదస్సు - ద్రవ జీవామృతం తయారీపై ప్రత్యక్ష ప్రదర్శన



సెప్టెంబరు 3 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి సహజ వనరులతో సాగు చేపట్టడమే ప్రకృతి వ్యవసాయం లక్ష్యమని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ఎమ్ఎఫ్ఎస్) ఆధ్వర్యంలో గురువారం చంద్రు తండా గ్రామపంచాయతీలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. విజయ్‌కుమార్, ఎన్ఎఫ్ఎస్ఎమ్ కన్సల్టెంట్ సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్. శిరీష రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, ఆవశ్యకతపై వివరించారు. స్థానికంగా లభించే సహజ వనరులను వినియోగించుకోవడం ద్వారా వ్యవసాయ ఖర్చులను తగ్గించడంతో పాటు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని తెలిపారు. జీవ వైవిధ్య పరిరక్షణతో పాటు వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలను సాగు చేసుకునేందుకు ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుందని పేర్కొన్నారు.

**ద్రవ జీవామృతంపై డెమో**

సదస్సులో ద్రవ జీవామృతం తయారీపై రైతులకు ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించారు. తాజా ఆవు పేడ, ఆవు మూత్రం, బెల్లం, శనగపిండి లేదా పప్పిండి, చెట్టు కింద మట్టిని నీటిలో నిర్ణీత మోతాదులో కలిపి కిణ్వ ప్రక్రియ ద్వారా ద్రవ జీవామృతాన్ని తయారు చేసే విధానాన్ని అధికారులు వివరించారు. మిశ్రమాన్ని రెండు నుంచి మూడు రోజుల పాటు నీడలో ఉంచి, ప్రతిరోజూ బాగా కలియబెట్టాలని సూచించారు. సిద్ధమైన ద్రవ జీవామృతాన్ని ఎకరానికి సుమారు 200 లీటర్ల చొప్పున నీటిపారుదల ద్వారా వినియోగించవచ్చని తెలిపారు. పంట పరిస్థితి, నీటి లభ్యతను బట్టి నెలకు ఒకటి లేదా రెండుసార్లు ఉపయోగించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.

**సహజ పద్ధతులపై సూచనలు**

ప్రకృతి వ్యవసాయంలో ఉపయోగించే అగ్ని అస్త్రం, జీవామృతం వంటి సహజ పద్ధతుల ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. పంటల నిర్వహణ, చీడపీడల నివారణలో వీటి వినియోగంపై రైతులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం అధికారులు వివిధ రైతుల పంట క్షేత్రాలను సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పంటల నిర్వహణ, చీడపీడల నివారణతో పాటు ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగిన సూచనలు, సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో చంద్రు తండా, రాందాన్ తండా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఐనవోలులో ఘనంగా 'కావాట్టి స్వామి' రైస్‌మిల్ ప్రారంభం

## - రైతులకు మెరుగైన సేవలు.. స్థానికులకు ఉపాధి అవకాశాలు
## - ప్రారంభోత్సవానికి హాజరైన మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు



సెప్టెంబర్ 3 (ప్రజాకలం ప్రతినిది: (హన్మకొండ /ఐనవోలు)

అయినవోలు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కావాట్టి స్వామి రైస్‌మిల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, మాజీ ఎంపీపీ మార్నేని మధుమతి ముఖ్య అతిథులుగా హాజరై రైస్‌మిల్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యవసాయాధారిత ప్రాంతాల్లో రైస్‌మిల్లుల ఏర్పాటు రైతులకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. స్థానికంగా ధాన్యం నిల్వ, కొనుగోలు, ప్రాసెసింగ్‌కు సౌకర్యం కలగడంతో పాటు రవాణా ఖర్చులు, సమయం తగ్గుతాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన రైస్‌మిల్ ద్వారా నాణ్యమైన బియ్యం ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. అదేవిధంగా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మండల ఆర్థికాభివృద్ధికి ఇలాంటి పరిశ్రమలు దోహదపడతాయని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థను అభివృద్ధి చేయాలని రైస్‌మిల్ యాజమాన్యానికి సూచించారు. రైస్‌మిల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన అతిథులు, సంస్థ భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, సునీల్, రాజశేఖర్, కంకర శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కార్డులతో సంక్షేమానికి 'స్మార్ట్' బాట!

## - వర్ధన్నపేటలో లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
## - కాంగ్రెస్ 1000 రోజుల పాలన సంబరాలు.. టపాకాయల సందడి, పండ్ల పంపిణీ

సెప్టెంబర్ 3 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ఇంద్రమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తోందన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత పారదర్శకంగా, సులభంగా చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి న్యాయం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**1000 రోజుల పాలన సంబరాలు**

అనంతరం కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా వర్ధన్నపేట సెంటర్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాల్చి సంబరాలు



జరుపుకోవడంతో పాటు ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పాలనపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి-రాజేందర్, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, సొసైటీ చైర్మన్ రాజేష్ ఖన్నా, ఐనవోలు దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోశాల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు ఈగ దామోదర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణతో పాటు కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలతో అభివృద్ధి పథంలో నడవాలి

## - మణికంఠ సర్వీస్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఈగ మల్లేశం




సెప్టెంబర్ 3 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట)

ప్రజలకు నాణ్యమైన, మెరుగైన సేవలు అందిస్తూ నూతనంగా ప్రారంభమైన సంస్థలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆకాంక్షించారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీ తండాలో తుమ్మల యాకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లిమణికంఠ సర్వీస్ ఫిల్లింగ్ స్టేషన్ (హిందూస్తాన్ పెట్రోలియం)లిను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈగ మల్లేశం ప్రత్యేక పూజలు నిర్వహించి ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన సేవలు అందిస్తూ సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు వినియోగదారుల విశ్వాసాన్ని పొందేలా సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఫిల్లింగ్ స్టేషన్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కరిమిల సంపత్‌రావు, జూలూరి శ్రీనివాస్, గుమ్మడి హరిబాబు, బక్కతట్ల రాజు, నందిపాక భాస్కర్, రాజుతో పాటు వర్ధన్నపేట పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

# లోవోల్టేజ్ సమస్యల పరిష్కారంతో పాటు అవసరమైన చోట్ల కొత్త పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలి



## - మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర విజ్ఞప్తి

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 03 ( ప్రజా కలం):

పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీ కె.వి నరసింహ రెడ్డిని కలిసి పట్టణంలోని విద్యుత్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా, లోవోల్టేజ్ తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, విద్యుత్ పోల్స్ అవసరమైన ప్రాంతాల్లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే అవసరమైన చోట్ల అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యాలు అందించాలని ఎస్ ఈ ని విజ్ఞప్తి చేశారు. చైర్మన్ విజ్ఞప్తి మేరకు ఎస్ ఈ సానుకూలంగా స్పందించారు. పట్టణంలోని విద్యుత్ సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్, కౌన్సిలర్లు శంకర్, పద్మమ్మ, శ్రీను, కాంగ్రెస్ నాయకులు అవాంచ రాజు, రాజేష్ గౌడ్, హరీష్ గౌడ్, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4వ బెటాలియన్ లో ఇంటర్-కంపెనీ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ - 2026 ముగింపు

హనుమకొండ సెప్టెంబర్ 3 ప్రజా కలం ప్రతినిధి మామునూర్ 4వ బెటాలియన్ లో గత 3 రోజులుగా ఉత్సాహంగా సాగిన ఇంటర్–కంపెనీ బెటాలియన్ స్పోర్ట్స్



& గేమ్స్ మీట్ – 2026 గురువారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి,శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని,పోలీస్ సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారుఈ ముగింపు వేడుకలను బెటాలియన్ కమాండెంట్ ఎన్.వి.సత్య శ్రీనివాస్ రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్,బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్స్ బాలయ్య, వీరన్న,రాజేందర్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు విజయ్,కార్తీక్,రవి,రాజిరెడ్డి,సర్వర్, వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, రాంప్రసాద్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి

**– తాడూరు సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్ ధర్నా**



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 3 ప్రజా కలం (ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఆదేశానుసారం నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండల కేంద్రంలో రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పంటలు సాగు చేసుకునే సమయంలో విద్యుత్ కోతలు, సరఫరాలో అంతరాయాల కారణంగా పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడుతోందని వారు పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయానికి నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. రైతుల విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించి, సాగుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడూరు మండల బీఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తానూర్ పాఠశాలల్లో అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

తానూర్,సెప్టెంబర్ 3(ప్రజా కలం): మండల కేంద్రంలోని వాగ్దేవి, శ్రీ వివేకానంద



మరియు వానవి పాఠశాలల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి,ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు ఉషాకిరణ్మాయి, విశాంత్, లక్ష్మణ్ మరియు డైరెక్టర్లు జి.అవినాష్, సుమలత, పి.రాజు, డి.నర్సింగా, నర్సయ్య, దిగంబర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్టి కొట్టే కార్యక్రమాలను ప్రారంభించారు,చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను దిగ్విజయం చేశారు.

## రైతు సమస్యలపై బీఆర్ఎస్ సమరశంఖం

**– కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక**

**– 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలి: బాసు హనుమంతు నాయుడు**



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా కలం: కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని బీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ధరూర్ మండల కేంద్రంలో వ్యవసాయ రంగ సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ, ధర్నా నిర్వహించారు. వైఎస్ఆర్ చౌరస్తా నుంచి సబ్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లిన నాయకులు, కార్యకర్తలు సబ్‌స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ డీఈతో ఫోన్‌లో మాట్లాడి, మండల ఏఈకి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ.. యూరియా కొరత, రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యానికి రూ.500 బోనస్, సాగునీటి సమస్యలపై ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇచ్చిన హామీలు, రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

కేసీఆర్ హయాంలో రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలతో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల తరఫున పోరాటం కొనసాగిస్తుందని బాసు హనుమంతు నాయుడు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, జి. రాఘవేంద్ర రెడ్డి, పటేల్ జనార్దన్ రెడ్డి తదితర నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా పాయం రామనర్సయ్య ఏకగ్రీవ ఎన్నిక



ఆళ్లపల్లి, సెప్టెంబర్ 3 (ప్రజాకలం)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని 12 గ్రామ పంచాయతీల సర్పంచులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షులుగా పాయం రామనర్సయ్య (రాఘవపురం), ఉపాధ్యక్షురాలిగా సుతారి రమాదేవి (మార్కోడు), కార్యదర్శిగా వాసం సుస్మిత (ఆళ్లపల్లి), సహాయ కార్యదర్శిగా ఈసం రుక్మిణి (పాతూరు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పాయం రామనర్సయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. సర్పంచుల హక్కుల పరిరక్షణతో పాటు గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధుల కోసం సంఘం తరఫున ఐక్యంగా పోరాడుతామని పేర్కొన్నారు. ఉపాధ్యక్షురాలు సుతారి రమాదేవి మాట్లాడుతూ.. తనకు అవకాశం కల్పించిన సర్పంచులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సర్పంచుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని అన్నారు. కార్యదర్శి వాసం సుస్మిత మాట్లాడుతూ.. తనకు కార్యదర్శిగా అవకాశం కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ సంఘం తరఫున సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, గ్రామీణ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రమైన వాతావరణం, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. సర్పంచులందరితో సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్తామని వాసం సుస్మిత అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను మండలంలోని సర్పంచులు శాలువాలతో ఘనంగా సన్మానించి, బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు కల్తీ వెంకటేష్ (అనంతోగు), ఊకే పాపయ్య (రాయిపాడు), వజ్జ ఉమా (వెంకటాపురం), మోకాళ్ల చంద్రశేఖర్ (రామంజిగూడెం), తెల్లం సంధ్యకుమారి (నడిమిగూడెం), ఈదుళ్ల శ్రావణి, పాయం సూర్యకాంత (అడవిరామారం), బచ్చల పాపారావు (దొంగతోగు) తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల్లో చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి

**- పిల్లల సమగ్ర వికాసంపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

నిర్మల్ సెప్టెంబర్ 03 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేలా అన్ని రకాల మౌలిక వసతులు, ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కేంద్రాలను పిల్లలను ఆకట్టుకునే విధంగా రంగురంగుల బొమ్మలు, పెయింటింగ్స్, వర్ణమాల, విద్యా చార్టులతో అలంకరించి, ఆటపాటల ద్వారా చిన్నారులకు విద్యాబోధన అందించాలని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడేలా ప్రతిరోజూ పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటలు, రైమ్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, ఎత్తు, బరువు తదితర వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు.

**సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి**

సామ్ , మామ్ కేటగిరీకి చెందిన పిల్లల వివరాలను పకడ్బందీగా నమోదు చేసి, పోషకాహార లోపం



ఉన్న చిన్నారులకు అదనపు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి గర్భిణి, బాలింతకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, పోషకాహార సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో సరదాగా ముచ్చటించారు. వారి పేర్లు, చదువు గురించి అడిగి తెలుసుకుని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి రావాలని సూచించారు. చిన్నారులతో రైమ్స్ చెప్పించి, సంఖ్యలు చదివించడంతో పాటు వారికి చాక్లెట్లు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, వైద్యారోగ్య శాఖ అధికారులు పవన్ కుమార్, సౌమ్య, నయనా రెడ్డి, రమేష్, అలీ, సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ భూమేష్, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులంతా క్రాప్ సర్వేలో పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా – రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో పంటల వివరాల నమోదు**

**– ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా సర్వే పూర్తి చేయాలి**

నిర్మల్ సెప్టెంబర్ 03 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని రైతులందరూ తమ సాగు, పంటల వివరాలను క్రాప్ సర్వేలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్పష్టం చేశారు. గురువారం సారంగాపూర్ మండలం గోపాల్‌పేట్ గ్రామ శివారులో పొలాల్లో కొనసాగుతున్న క్రాప్ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటల వివరాలు క్రాప్ సర్వేలో సక్రమంగా నమోదైతే భవిష్యత్తులో ధాన్యం విక్రయాలు, ప్రభుత్వ పథకాల ద్వారా లభించే సహాయం, ఇతర వ్యవసాయ ప్రయోజనాలు పొందే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సిబ్బందికి అవసరమైన సహకారం అందించి, తమ పంటల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని సూచించారు.

క్రాప్ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంటల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే సిబ్బంది తప్పనిసరిగా రైతుల సమక్షంలోనే పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ



సాగు వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా క్రాప్ సర్వేను పూర్తి చేసేందుకు పదో తరగతి ఉత్తీర్ణులైన స్థానిక యువతను వాలంటీర్లుగా నియమించుకుని వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సర్వే ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, నమోదు ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, ఎంపీఓ అజీజ్ ఖాన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గట్టు కాంగ్రెస్‌కు కొత్త నాయకత్వం కోసం బాలకృష్ణ బరిలో

**మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు**



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా కలం:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా గట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆరగిద్ద గ్రామ సర్పంచ్ ఏ. బాలకృష్ణ నామినేషన్ దాఖలు చేశారు. 2008 నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న బాలకృష్ణ, ఆరగిద్ద గ్రామ సర్పంచ్‌గా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. పార్టీ కార్యక్రమాలతో పాటు వివిధ సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తే గట్టు మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేసి, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు.

## సద్దలోనిపల్లిలో శ్రీకృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు



గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజాకలం: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శుక్రవారం నుంచి ఈ నెల 6వ తేదీ వరకు శ్రీకృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు దేవదాయశాఖ అధికారి ఏవో పురేందర్, గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, గ్రామ పెద్దలు తెలిపారు. శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు సద్దలోనిపల్లితో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని ఆశీస్సులు పొందాలని, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఏవో పురేందర్, గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, గ్రామ పెద్దలు కోరారు.

## ఉత్తమ ఎంఈఓ నరేందర్‌కు బోంద్రేట్‌లో ఘన సన్మానం

తానూర్, సెప్టెంబర్ 03 (ప్రజా కలం): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్న తానూర్ ఎంఈఓ నరేందర్‌ను గురువారం బోంద్రేట్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సత్కరించారు. స్థానిక సర్పంచ్ రవీందర్ పటేల్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆయనను శాలువాతో కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్యారంగంలోనూ, సమాజ సేవలోనూ ఎంఈఓ అందిస్తున్న విశేష సేవలకు తగిన గుర్తింపు లభించిందని, ఆయన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగేందర్ పటేల్, షేక్ బాబు, మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలి: కలెక్టర్



గద్వాల, సెప్టెంబర్ 3 ప్రజాకలం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో మ్యాపింగ్ కాని, అనామిలిస్ జాబితాలో ఉన్న 1,49,282 మంది ఓటర్లకు నోటీసులు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటివరకు సుమారు 36 వేల మందికి నోటీసులు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన ఓటర్లు ఎలాంటి కారణాలతోనూ ఓటు హక్కు కోల్పోకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, బీఎల్వోలు సహకరించాలని కోరారు. తప్పులు లేని, పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించేందుకు ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఓటర్ల కేటగిరీలకు అనుగుణంగా సమర్పించాల్సిన పత్రాలపై ఎన్నికల సిబ్బందికి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ నెల 5న మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, తహసీల్దార్ హరికృష్ణ, అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భైంసా లో లోక్ కళ్యాణ్ మేళా సమావేశం

నిర్మల్ సెప్టెంబర్ 03 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)భైంసా మున్సిపల్ కార్యాలయంలో గురువారం లోక్ కళ్యాణ్ మేళా సమావేశం.నిర్వహించారు.

వీధి వ్యాపారులను ఆర్థికంగా బలోపేతం చేసి, వారికి చేయూత అందించేందుకు అమలు చేస్తున్న ఈ సమావేశానికి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 1 నుండి 30, 2026 వరకు దేశవ్యాప్తంగా ప్రత్యేక స్వనిధి ప్రచారం, లోక్ కళ్యాణ్ మేళా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పురపాలక సంఘ పరిధులలోనూ, వివిధ బ్యాంక్ శాఖలలోనూ అర్హులైన వీధి వ్యాపారులకు బ్యాంక్ రుణాలు అందించడమే ధ్యేయంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. వీధి వ్యాపారాలను మరింత విస్తరించుకోవడానికి అలాగే ఆర్థిక స్వావలంబన సాధించడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ స్వనిధి పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి వీధి వ్యాపారి ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అధికారులు కుమార్, నరేష్ బాబు, ప్రియమ్ జీత్ సింగ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజాను కలిసిన నాగర్‌కర్నూల్ జిల్లా సీపీఐ బృందం

**– జిల్లా పెండింగ్ ప్రాజెక్టులు, రైల్వే లైన్, ఇండస్ట్రియల్ కారిడార్‌పై చర్చ**




నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 03 (ప్రజా కలం): భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి పిలుపు మేరకు ఢిల్లీలో నిర్వహించిన "బదలావ్ జరూరీ హై – మార్పు కావాలి" నినాదంతో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి సీపీఐ నాయకుల బృందం హాజరైనారు ఈ సందర్భంగా ఢిల్లీలోని సీపీఐ జాతీయ కార్యాలయం అజయ్ భవన్లో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజాను జిల్లా సీపీఐ బృందం మర్యాదపూర్వకంగా కలిశారు జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, రైల్వే లైన్ ఏర్పాటు, ఇండస్ట్రియల్ కారిడార్‌తో పాటు జిల్లాకు సంబంధించిన ఇతర అభివృద్ధి అంశాలపై డి. రాజా నాయకులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమాలు, భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎం. బాల నర్సింహ, జిల్లా కార్యదర్శి ఎస్.ఎం.డి. ఫయాజ్, వి. రవీందర్, బి. శ్రీనివాసులు, పి. మల్లేష్, పి. కిరణ్ కుమార్, బి. ప్రేమ్ కుమార్, బండి వెంకటమ్మ, ఆంజనేయులు, పి. పరుశురాం తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని పరామర్శించిన రాష్ట్రమంత్రి పొంగులేటి



పాలేరు సెప్టెంబర్ 03( ప్రజా కలం న్యూస్) కుసుమంచి మండల పరిధిలోనే గురువారం ఇటీవల శాస్త్ర చికిత్స జరిగి, విశ్రాంతి తీసుకుంటున్న ఈశ్వర మాదారం గ్రామానికి చెందిన సిడిసి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డిని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని.. తమ్ముడూ ధైర్యంగా ఉండు అంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. హాఫీజుద్దీన్, నాయకులు జూకూరి గోపాలరావు, పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలు పైరైతు మహా ధర్నా

**- మాజీ మంత్రివర్యులు లివి శ్రీనివాస్ గౌడ్**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 03 హన్వాడ మండల కేంద్రంలో టీ కరుణాకర్ గౌడు అధ్యక్షతన కేటీఆర్ గారి పిలుపుమేరకు రైతు మహా ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ ధర్నాకు మాజీ మంత్రివర్యులు వి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని రైతులకు కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు పైచేసిన మోసాల గురించి ప్రసంగించారు తన



హయంలో జరిగిన అభివృద్ధి కనబడుతుంది కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ ఎలాంటి అభివృద్ధి చేయలేదని వివరించారు కేసీఆర్ అమలు చేసిన పథకాల గురించి రైతుబంధు రైతు బీమా మంచినీటి పథకాల గురించి వివరించారు అలాగే తన హయాంలో తెచ్చిన నిధులను ఇప్పుడు వాడుతున్నారు తప్ప కొత్తగా ఏమీ చేసింది లేదని ఎద్దేవా చేశారు అలాగే కాంగ్రెస్ మోసం చేసిన 420 దొంగ హామీల గురించి 420 అడుగుల బ్యానర్ తో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కృష్ణయ్య గౌడ్ మండల నాయకుడు కాజి గౌడు మునుమోక్షం చేన్నయ్య బి నరేందర్ జంబులయ్య కాడ ఆంజనేయులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## తానూర్ వాగ్దేవి పాఠశాలలో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

తానూర్,సెప్టెంబర్ 03(ప్రజా కలం): మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ హైస్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ ఉషాకిరణ్మాయి, డైరెక్టర్లు జి. అవినాష్, సుమలత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు.
వేడుకల్లో చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్సాహంగా సాగిన ఉట్టి కొట్టే ఘట్టం అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## గుండె , ఊపిరితిత్తుల వైఫల్యంలో ఎకమో కీలక ప్రాణాధార చికిత్స

**- ఖమ్మంలో యశోద మెడికల్ సెంటర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం**

ఖమ్మం సెప్టెంబర్ 03( ప్రజాకలం న్యూస్ )
ఖమ్మం నగరంలోనే గురువారం తీవ్రమైన గుండె లేదా ఊపిరితిత్తుల వైఫల్యంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఎక్స్ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ (ఎకమో) ఒక కీలకమైన అధునాతన ప్రాణాధార చికిత్సగా ఉపయోగపడుతుందని యశోద హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు . ఖమ్మంలోని యశోద మెడికల్ సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ డి. మధు కిరణ్ , డాక్టర్ వినీత్ ఇలాపురం , డాక్టర్ బి. అభిషేక్ మాట్లాడుతూ హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య మౌలిక సదుపాయాలు , అనుభవజ్ఞులైన నిపుణుల బృందం మరియు అధునాతన చికిత్సా విధానాలతో ఎకమో సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . ఎకమో ఎలా పనిచేస్తుంది ? ఎకమో లో ప్రత్యేకమైన కాన్యులాల ద్వారా రోగి శరీరం నుంచి రక్తాన్ని బయటకు తీసి , ఎకమో సర్క్యూట్‌లోని మెంబ్రేన్ ఆక్సిజినేటర్ ద్వారా రక్తంలోకి ఆక్సిజన్‌ను అందించి , కార్బన్ డయాక్సైడ్‌ను తొలగిస్తారు . అనంతరం ఆక్సిజన్‌తో సమృద్ధిగా ఉన్న రక్తాన్ని తిరిగి రోగి శరీరంలోకి పంపిస్తారు. ఈ విధంగా ఎకమో కొంతకాలం పాటు ఊపిరితిత్తుల పనితీరుకు, అవసరమైన సందర్భాల్లో గుండె పనితీరుకు కూడా మద్దతు అందించే కృత్రిమ జీవనాధార వ్యవస్థగా పనిచేస్తుంది . తీవ్రమైన గుండెపోటు కారణంగా ఏర్పడిన కార్డియోజెనిక్ షాక్ , తీవ్రమైన గుండె వైఫల్యం , తీవ్రమైన శ్వాసకోశ వైఫల్యం ( ఏ ఆర్ డి ఎస్ ) , ఊపిరితిత్తుల వైఫల్యం వంటి ప్రాణాపాయ పరిస్థితుల్లో, ఎంపిక చేసిన రోగులకు ఎకమో ప్రాణాలను నిలబెట్టే వంతెనగా (బ్రిడ్జి




థెరపీ) ఉపయోగపడుతుందని వైద్యులు వివరించారు . అలాగే గుండె లేదా ఊపిరితిత్తుల మార్పిడి (ట్రాన్స్‌ప్లాంటేషన్) కోసం ఎదురుచూస్తున్న లేదా మార్పిడికి సిద్ధమవుతున్న ఎంపిక చేసిన రోగులకు కూడా ఎకమో కీలకమైన మద్దతును అందించగలదని తెలిపారు . ఎకమో లో ప్రధానంగా వి ఏ – ఎకమో ( వినో – అరటీరియల్ ఎకమో ) మరియు వి వి – ఎకమో ( వినో – వేనాస్ ఎకమో ) అనే రెండు విధానాలు ఉంటాయి. గుండె పనితీరుకు కూడా మద్దతు అవసరమైన సందర్భాల్లో వి ఏ – ఎకమో ను ప్రధానంగా తీవ్రమైన ఊపిరితిత్తుల వైఫల్యంలో గుండె పనితీరు తగినంతగా ఉన్నప్పుడు వి వి – ఎకమో ను ఉపయోగిస్తామని వైద్యులు తెలిపారు . హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్‌లో అత్యంత అనుభవజ్ఞులైన వైద్యులు , సర్జన్లు , క్రిటికల్ కేర్ నిపుణుల సమన్వయంతో పాటు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం , కఠినమైన భద్రతా ప్రమాణాలు , వ్యక్తిగతీకరించిన చికిత్సా ప్రణాళిక మరియు సమగ్ర శస్త్రచికిత్సకు ముందు , అనంతర సంరక్షణ అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఏ. శ్రీధర్ రావు, కె. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ వలస కార్మికుడి కుటుంబానికి రూ.19,01,968 బీమా చెక్కు అందజేత

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 03:
గల్ఫ్‌లో పనిచేస్తూ స్వదేశానికి వచ్చి తిరిగి వెళుతున్న సమయంలో గుండెపోటుతో మృతి చెందిన గల్ఫ్ వలస కార్మికుడు మునిరిప్ప మానప్ప కుటుంబానికి రూ. 19,01,968 బీమా సొమ్ముకు సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో అందజేశారు. గండీడ్ మండలం వెన్నచేడ్ గ్రామానికి చెందిన ముసిరిప్ప మాసప్ప గత 15 సంవత్సరాలుగా గల్ఫ్ దేశంలో వలస కార్మికుడిగా పనిచేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, 22.05.2025న స్వగ్రామానికి వచ్చి తిరిగి గల్ఫ్‌కు వెళ్తున్న సమయంలో విమానం ఎక్కే క్రమంలో గుండెపోటుతో మృతి చెందారు. గల్ఫ్‌లో పనిచేస్తున్న సమయంలో మాసప్ప పనిచేస్తున్న కంపెనీతో కుదుర్చుకున్న బీమా ఒప్పందం మేరకు ఆయనకు సంబంధించిన రూ. 19,01,968 బీమా



మొత్తం మంజూరైంది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం మాసప్ప భార్య ముసిరిప్ప వెంకటమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విదేశాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల కుటుంబాలకు బీమా పథకాలు ఆపద సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఎ.నిర్మల, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జితేందర్ రెడ్డి, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

### భూసేకరణ పనులను వేగవంతం చేసి

## నిర్ణీత గడువులో పూర్తి చేయాలి




మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 03:
జిల్లాలో వివిధ సాగునీటి ప్రాజెక్టులు, భారత్ మాల జాతీయ రహదారి, రైల్వేలైన్ డబ్బింగ్, పారిశ్రామిక ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భారత్‌మాల, జాతీయ రహదారులు, రైల్వే లైన్ డబ్లింగ్, బ్రహ్మోస్ క్షిపణి తయారీ కర్మాగారం, కురుమూర్తి దేవాలయ అభివృద్ధి, ఎం.జి.కె.ఎల్.ఐ, లక్ష్మీదేవిపల్లి, అజిలాపూర్ ఎత్తిపోతల ప్రాజెక్టుల సంబంధించిన భూసేకరణతో పాటు పునరావాసం, పునరావాస పరిహారం కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా మహబూబ్‌నగర్ రూరల్, భూత్పూర్, దేవరకద్ర మండలాల పరిధిలో భూసేకరణ పురోగతిని సమీక్షిస్తూ అవార్డుల ప్రక్రియ, పరిహారం చెల్లింపులు, ఖాతా ధ్రువీకరణ, న్యాయస్థాన కేసులు, వివాదాస్పద భూముల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి, న్యాయస్థాన పరిధిలో ఉన్నవి, ఇతర వివాదాలకు సంబంధించిన కేసులను స్పష్టంగా వర్గీకరించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. దేవరకద్ర మండలంలో పెండింగ్ కేసులపై నివేదికల సమర్పణలో జాప్యం చేయకుండా వెంటనే నివేదికలను సమర్పించి, మిగిలిన వాటినీ దశలవారీగా పరిష్కరించాలని ఆదేశించారు. న్యాయస్థాన కేసులకు సంబంధించిన ఓఎస్ నంబర్లను నివేదికల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వచ్చే సమీక్ష నాటికి పెండింగ్ కేసులను పూర్తిగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. భూత్పూర్ మండలంలో జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి స్థానికుల నుంచి ఎదురవుతున్న సమస్యలను ప్రత్యేకంగా సమీక్షించారు. జాతీయ రహదారుల అధికారులతో సమన్వయం చేసుకుని భూ యజమానులతో సమావేశం నిర్వహించాలని, వారి అభ్యంతరాలను నమోదు చేసి సమస్యకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. తహసీల్దార్లపై మాత్రమే ఆధారపడకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. వచ్చే వారంలోగా స్థానికులతో సమావేశం నిర్వహించి, తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో రైల్వే లైన్ డబ్లింగ్ పనులకు సంబంధించి అవసరమైన భూముల గుర్తింపు, సరిహద్దు గుర్తులు, భూ యజమానుల వివరాలు, అవార్డులు, పరిహారం చెల్లింపులపై కలెక్టర్ సమీక్షించారు. మహబూబ్‌నగర్ అర్బన్ మండల పరిధిలో కొన్ని ప్రాంతాల్లో సరిహద్దు గుర్తుల ప్రక్రియ పూర్తికాకపోవడం, భూసేకరణ దస్త్రాల్లో స్పష్టత లేని అంశాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైన చోట భూసేకరణ ప్రతిపాదనలను సక్రమంగా సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. అవార్డుల ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసి, అవార్డులు జారీ అయిన ప్రాంతాల్లో పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైల్వే లైన్ రెట్టింపుతో పాటు రైల్వే స్టేషన్ల విస్తరణకు అవసరమైన భూసేకరణను కూడా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని పూర్తి చేయాలని సూచించారు. తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (టి.జి.ఐ.ఐ.సి) ఆధ్వర్యంలో చేపడుతున్న బ్రహ్మోస్ క్షిపణి తయారీ కర్మాగారానికి అవసరమైన భూసేకరణపై కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వ భూముల సర్వే పూర్తయినందున ప్రైవేట్ భూముల సర్వేను అదనపు సర్వేయర్లను నియమించి వేగవంతం చేయాలని, పది రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అమర్‌రాజా పరిశ్రమకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కురుమూర్తి దేవాలయ అభివృద్ధి పనులకు అవసరమైన భూముల సర్వే పూర్తయినందున భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలు, నివేదికలను త్వరగా సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. పట్టా భూములపై ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో భూ యజమానుల అభ్యంతరాలు, వినతులను పరిశీలించాలని ఆదేశించారు. ప్రస్తుత ధరల ప్రకారం భూముల విలువను పరిగణనలోకి తీసుకుని పరిహారం ఖచ్చితంగా లెక్కించాలని, ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను వేర్వేరుగా సిద్ధం చేయాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణలో సర్వే, ఎస్‌డీఆర్ సమర్పణ, పరిహారం చెల్లింపుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన సర్వే, ఎస్‌డీఆర్ ప్రక్రియ పూర్తయిన భూములకు పరిహారం చెల్లింపు దస్త్రాలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు. అజిలాపూర్ ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి రోజువారీ పురోగతిని నమోదు చేసి పర్యవేక్షించాలని, వెంటనే పరిహారం చెల్లింపులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్‌లో శిక్షణ, ఉపాధి అవకాశాలు

**– జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్**

**– దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ**

ఖమ్మం, సెప్టెంబర్ 03(ప్రజా కలం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026-27 సంవత్సరానికి క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు క్రిస్టియన్ మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం 2 లక్షలలోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, కనీస విద్యార్హతగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను కలెక్టరేట్ రెండవ అంతస్థు, ఎస్-29లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా బల్లేపల్లిలో యూనియన్ బ్యాంక్ పైన గల విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ అని, అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ శిక్షణ, ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9704003002 మొబైల్ నంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతుల సమస్యలపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన




పాలేరు సెప్టెంబర్ 03(ప్రజా కలం న్యూస్ )కూసుమంచి మండలం పరిధిలోని గురువారం ఈశ్వరమాదారం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో ఎరువుల యాప్‌పై చర్చించి, యూరియా లభ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని, ప్రతిరోజూ యాప్‌లో యూరియా నిల్వలు, లభ్యత వివరాలను అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను నిల్వ చేసుకోకుండా, అవసరమైన మేరకే వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య కూసుమంచి సొసైటీ, జీళ్లచెరువు సొసైటీ కేంద్రాలను సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం కూసుమంచి గ్రామానికి చెందిన రైతు నెల్లూరు రవి సాగు చేస్తున్న పెసర పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అపరాల మిషన్ ఫర్ ఆత్మనిర్భరత పథకం కింద పెసర విత్తనాలు పొందినట్లు, ప్రస్తుతం పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని రైతు అధికారులకు తెలిపారు. అనంతరం కపాస్ కిసాన్ పథకం ద్వారా 100 శాతం రాయితీతో అందించిన పత్తి పంటను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణకు అవసరమైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ బాబా, రవీందర్, వేదవ్యాస్‌తో పాటు పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాద బాధితులకు

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



నిర్మల్ (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన పార్డి (బి), పల్సి గ్రామాల బాధితుల కుటుంబాలను ముధోల్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కిరణ్ క్రోమ్రేవార్ బుధవారం పరామర్శించారు,
మృతుల నివాసాలకు వెళ్లి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు,ఈ సందర్భంగా శోకసంద్రంలో ఉన్న కుటుంబీకులను ఓదారుస్తూ... బీఆర్ఎస్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు,
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎన్నిల అనిల్, శ్యామ్ (బాసర)లతో పాటు పార్టీ నాయకులు నారాయణ, యాఖీనొద్దీన్, శేఖర్, యోగేష్, దేవీదాస్, రాజన్న, రాములు, భోజారాం, లక్ష్మణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి వాణి విద్యానికేతన్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు...

మల్హార్, సెప్టెంబర్ 03 ప్రజాకలం ప్రతినిధి... మండల కేంద్రమైన తాడిచర్లలోని శ్రీ సాయి వాణి విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ వీరమనేని సంపత్ రావు ఆధ్వర్యంలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, నాయకులు అర్ని ఉదయ్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణను

# ప్రారంభించిన మంత్రి పొంగులేటి




ఖమ్మం, సెప్టెంబర్ 03( ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్లో మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన యువత ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో పీఎస్ఆర్ ట్రస్ట్, రైట్ చాయిస్ అకాడమీ ల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబాల్లో కనిపించే ఆనందం, వారు చూపే కృతజ్ఞత వర్ణించలేనిదని పేర్కొన్నారు. గతంలో సెలెక్ట్ అయిన అభ్యర్థులతో కలిసి భోజనం చేసిన క్షణాలు తన జీవితంలో అత్యంత మధురమైన జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించిన తర్వాత, మీ వద్దకు సహాయం కోసం వచ్చే పేదలను, బాధితులను మనుషుల్లా గౌరవించి, ప్రేమ ఆప్యాయతలతో న్యాయం చేయాలన్నారు. కష్టపడకుండా ఏదీ రాదని, ఒకవేళ అయాచితంగా లభించినా అది శాశ్వతంగా నిలవదని మంత్రి అన్నారు. మన సొంత కష్టంతో సాధించిన విజయమే మనకు నిజమైన తృప్తిని, శాశ్వత స్థానాన్ని ఇస్తుందని తెలిపారు. అధికారాలు, పదవులు శాశ్వతం కావని, జీవితంలో పదవులు, డబ్బు ఎప్పుడూ ఒకేలా ఉండవని, జీవితం ఒడుదుడుకులతో కూడుకున్నదన్నారు. ఉచిత శిక్షణకు సుమారు 2,200 నుండి 2,300 మంది నమోదు చేసుకున్నారని, అందులో 1,500 మంది రోజూ క్రమం తప్పకుండా వచ్చే వారుంటారని, అభ్యర్థులందరికీ మంచి ఫ్యాకల్టీతో పాఠాలు, నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజన వసతి కూడా ఏర్పాటు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు. రాబోయే 60 రోజుల కాలాన్ని అభ్యర్థులు క్రమశిక్షణతో ఉపయోగించుకుని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని, తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని ఆకాంక్షిస్తూ, అందరికీ ఆల్ ది బెస్ట్" అని మంత్రి ఆశీర్వదించారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ జీవితంలో అనుకున్న లక్ష్యాలను, పోటీ పరీక్షల్లో విజయం సాధించడంలో సబ్జెక్ట్ పరిజ్ఞానంతో పాటు సరైన మానసిక దృక్పథం అత్యంత కీలకమైనదని అన్నారు. విద్యార్థుల విజయంలో 90% పాత్ర వారి మైండ్‌సెట్‌పైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. సబ్జెక్టు నేర్పించడానికి నిపుణులు, పుస్తకాలు, టెస్ట్ సిరీస్‌లు అందుబాటులో ఉంటాయని, కానీ మనసులో గెలుపుపై నమ్మకం పెంచుకోవడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మనం అనుకున్న కల ను సాధించి గమ్యాన్ని చేరుకోవడానికి రెండు కీలక గుణాలు అవసరం.

ఆత్మవిశ్వాసం, పట్టుదల అవసరమని అన్నారు. నాకు ఇంగ్లీష్ రాదు, తెలుగు మీడియంలో చదివాను, పేదరికంలో పుట్టాను వంటి ఆలోచనలను పక్కన పెట్టాలన్నారు. పుట్టుకతో ఎవరికీ ఏ విద్య రాదని, సమయం కేటాయించి నేర్చుకుంటే ఏదైనా సాధించవచ్చు అనే నమ్మకం మనపై మనకు ఉండాలని కలెక్టర్ తెలిపారు. చదువుకునే క్రమంలో నిద్రపోవడం, ఆర్థిక సమస్యలు, పరిసరాల ప్రభావాలు వంటి అనేక అడ్డంకులు వస్తాయన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా అనుకున్న లక్ష్యం పూర్తయ్యే వరకు ఆగకుండా ముందుకు సాగడమే నిజమైన పట్టుదల అని, ఈ రెండింటినీ అలవర్చుకొని ఉపాధ్యాయులు చెప్పే సలహాలను పాటిస్తూ, రాబోయే పరీక్షల్లో విద్యార్థులందరూ అద్భుత విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డీసీపీ రామానుజం, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పొకబతిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### భారత్‌లో పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టేందుకు

## ప్రజల భాగస్వామ్యం అవసరం : డా. కడవెండి వేణుగోపాల్

### – ఢిల్లీ పర్యావరణ మంత్రితో డా. కడవెండి వేణుగోపాల్ సమావేశం



ఖమ్మం సెప్టెంబర్ 03(ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం కేంద్రంగా పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్న ఎకనామిక్స్ – క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కడవెండి వేణుగోపాల్ ఢిల్లీ ప్రభుత్వ గౌరవ మంత్రి శ్రీ సర్దార్ మంజిందర్ సింగ్ సిర్సా ని కలిసి పర్యావరణ పరిరక్షణ , కాలుష్య నియంత్రణ , ప్లాస్టిక్ రహిత ఢిల్లీ నిర్మాణం తదితర అంశాలపై వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా డా. వేణుగోపాల్ మాట్లాడుతూ భారతదేశంలో పట్టణీకరణ , పారిశ్రామికీకరణ , వాహనాల పెరుగుదల , ప్లాస్టిక్ వ్యర్థాలు , ఘన వ్యర్థాల సమస్య వంటి కారణాలతో పర్యావరణంపై ఒత్తిడి పెరుగుతోందని అన్నారు . ముఖ్యంగా వాయు కాలుష్యం ప్రజల ఆరోగ్యం మరియు జీవన నాణ్యతపై ప్రభావం చూపుతున్న ముఖ్యమైన పర్యావరణ సమస్యగా మారిందని తెలిపారు . ఢిల్లీలో కణ కాలుష్యం (పీఎం 10, పీఎం 2.5) ప్రత్యేక ఆందోళనగా ఉందని కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా పేర్కొంటోంది . "దేశ రాజధాని ఢిల్లీ పర్యావరణ పరిరక్షణలో ఒక ఆదర్శ నగరంగా నిలవాలి . ఢిల్లీలో విజయవంతంగా అమలు చేసే కార్యక్రమాలను దేశంలోని ఇతర నగరాలు , రాష్ట్రాల్లో కూడా విస్తరించవచ్చు" అని డా. వేణుగోపాల్ పేర్కొన్నారు . సింగిల్ – యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం , కచరా వేరు చేయడం , బాధ్యతాయుతమైన వ్యర్థ నిర్వహణ , చెట్ల సంరక్షణ , పచ్చదనం పెంపు , వాయు కాలుష్యంపై అవగాహన , నీటి సంరక్షణ , పర్యావరణ విద్య వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని ఆయన కోరారు . ముఖ్యంగా పాఠశాలలు , కళాశాలల విద్యార్థులు, యువతను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేసి, వారిని "పర్యావరణ రాయబారులు"గా తీర్చిదిద్దాలని సూచించారు . ఎకనామిక్స్ – క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ తరపున ఢిల్లీ ప్రభుత్వం, విద్యాసంస్థలు , స్థానిక సంస్థలు , స్వచ్ఛంద సంస్థలు, ఇతర భాగస్వాములతో కలిసి ప్లాస్టిక్ రహిత, హరిత ఢిల్లీ కోసం ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు డా. వేణుగోపాల్ తెలిపారు . "ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల భాగస్వామ్యం ఉంటేనే స్వచ్ఛమైన , ఆరోగ్యకరమైన మరియు పర్యావరణహితమైన భారత్‌ను నిర్మించగలం" అని ఆయన అన్నారు . ఢిల్లీ ప్రభుత్వ గౌరవ మంత్రి శ్రీ సర్దార్ మంజిందర్ సింగ్ సిర్సా మార్గదర్శకత్వం , సహకారం, ప్రోత్సాహం కోరినట్లు డా. వేణుగోపాల్ తెలిపారు .

## ఘనంగా లగడపాటి రమేష్ చంద్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: సెప్టెంబర్ 03:(ప్రజా కలం న్యూస్):

సాధారణంగా పుట్టినరోజు అంటే కేకులు, వేడుకలు అనుకుంటాం. కానీ శ్రీనగర్ కాలనీ మాజీ ఉప సర్పంచ్, ప్రస్తుత వార్డు సభ్యులు లగడపాటి రమేష్ చంద్ తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు. తన జన్మదినం సందర్భంగా శ్రీనగర్ గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలను కూడా పంపిణీ చేశారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంచర్ల చంద్రశేఖర రావు మాట్లాడుతూ లగడపాటి రమేష్ చంద్ సామాజిక సేవలో ఎప్పుడూ ముందుంటారు. నేటి యువతకు ఆయన ఆదర్శం. కరోనా కష్టకాలంలో ఎంతో మందికి అండగా నిలిచారు అని కొనియాడారు. సర్పంచ్ బానోత్ రాణి మాట్లాడుతూ ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకొని, మౌలిక సౌకర్యాలు కల్పించి అభివృద్ధి చేశారు. ప్రతి ఏడాది పారిశుధ్య సిబ్బందికి బట్టలు ఇవ్వడం నిజంగా గొప్ప విషయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవరావు, సీపీఐ మండల కార్యదర్శి డి.టి. లక్ష్మీపతి, ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ భాషా, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు, సింగరేణి డివిజన్ కలవల చంద్రశేఖర రావు, రామచంద్ర కళాశాల విశ్రాంత ఆచార్యులు ప్రసన్న కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనకు మల్హార్ లో ఘన సంబరాలు

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు

మల్హార్, సెప్టెంబర్ 03 ప్రజాకలం ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా మల్హార్ రావు మండలం తాడిచర్లలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు జంగిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, రైతు సంక్షేమం, యువతకు అవకాశాల కల్పనే లక్ష్యాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు. 1000 రోజుల పాలనతో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. తాడిచర్లలో కాంగ్రెస్ శ్రేణుల్లో 1000 రోజుల పాలన వేడుకలు నూతన ఉత్సాహాన్ని నింపాయని తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మండల మాజీ అధ్యక్షులు బడితల రాజయ్య, మల్హార్ రావు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షురాలు, సర్పంచ్ కొండ రాజమ్మ, సర్పంచ్ బండి స్వామి, సర్పంచ్ మేకల రాజయ్య, సర్పంచ్ అబ్బినేని లింగస్వామి, సర్పంచ్ బొమ్మ రజిత రమేష్ రెడ్డి, సర్పంచ్ బెల్లంకొండ జోష్న, సరీన్ రావు, సర్పంచ్ జాడి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింగరావు, జిల్లా కార్యదర్శి ఇందారపు చంద్రయ్య, జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజ్మీర జంపయ్యతో పాటు ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ అధ్యక్షులు, మహిళా విభాగం కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శాంతినికేతన్ మోడల్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

### - శ్రీకృష్ణుడు రాధ రుక్మిణి సత్యభామ వేషధారణల్లో అలరించిన చిన్నారులు -

### -ఉట్టి కొట్టే కార్యక్రమంతో సందడి



నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 03 (ప్రజా కలం):

నాగర్‌కర్నూల్ పట్టణంలోని గురువారం నాడు శాంతినికేతన్ మోడల్ స్కూల్ ప్రాంగణం నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొన్నది చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, రుక్మిణి, సత్యభామ వంటి వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.

విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, అలంకరణలతో పాఠశాలకు హాజరై తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. జన్మాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారులు ఉట్టి కొట్టేందుకు ఉత్సాహంగా పాల్గొనగా, తోటి విద్యార్థులు కేరింతలు, చప్పట్లతో వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి ప్రాముఖ్యతను, శ్రీకృష్ణుడి బాల్య లీలలు, ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి, భగవద్గీత ద్వారా అందించిన సందేశాలను విద్యార్థులకు వివరించారు. పండుగల ద్వారా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను చిన్నారులకు పరిచయం చేయడం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థుల ఆనందోత్సాహాలు, సంప్రదాయ వేషధారణలు, ఉట్టి కొట్టే కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారిందన్నారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చిదిరే నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## గజ్వేల్‌లో మండల స్థాయి క్రీడా పోటీలు

### అండర్--14, అండర్--17 విభాగాల్లో ఉత్సాహంగా టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్

గజ్వేల్:03సెప్టెంబర్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో మండల స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. అండర్--14, అండర్--17 విభాగాల్లో బాలురు,బాలికలకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో గజ్వేల్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

కబడ్డీ, ఖోఖో తదితర క్రీడాంశాల్లో విద్యార్థులు హోరాహోరీగా తలపడుతూ తమ ప్రతిభను చాటుతున్నారు. ముఖ్యంగా జీడీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ ఆకట్టుకుంటున్నారు.

క్రీడాకారుల ఉత్సాహభరిత ప్రదర్శనలతో మైదానం సందడిగా మారింది. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు వారిలో పోటీతత్వం,క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే సెలక్షన్స్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంపై ఉపాధ్యాయులు,క్రీడా అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. పోటీలు సజావుగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులు, క్రీడా సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్‌పై సదస్సు




గజ్వేల్:03 సెప్టెంబర్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రోబోటిక్స్‌పై ఒకరోజు సదస్సును నిర్వహించారు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం తెలిపారు. సదస్సు సమన్వయకర్త, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ భవానీ మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన సోహం అకాడమీ ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మధుసూదన్ సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. 'ట్రైన్ ది ట్రైనర్స్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోబోటిక్స్‌పై ప్రాక్టికల్ పరిజ్ఞానం కల్పించేలా 'హ్యాండ్స్ ఆన్‌ఎక్స్‌పీరియన్స్'తో శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

దాదాపు 100 మంది విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొన్నారని,సోహం అకాడమీకి చెందిన రిసోర్స్ పర్సన్స్ పావని,వివేక్‌తో పాటు సిద్దిపేట నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొని శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులు సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ అందించాలని సోహం అకాడమీ సూచించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గణపతిరావుతో పాటు అధ్యాపకులు నవనీత,శిరీష,వనజ,జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనం

హైదరాబాద్ : రాహుల్ గాంధీ గారిపై నమోదు చేసిన అక్రమ ఎఫ్ఐఆర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి. హల్ద్వానీలో శుద్ధీకరణ పేరుతో దళితులను అవమానించిన బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. ఒక దళితుడు కూర్చున్న చోటును శుద్ధి చేస్తామనే నీచమైన బీజేపీ మనస్తత్వానికి వ్యతిరేకంగా నిలబడి, న్యాయం కోసం గొంతెత్తిన మన నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారి గొంతు నొక్కాలని చూస్తున్న బీజేపీ కుట్రను తిప్పికొట్టాలని ఎర్రబెల్లి స్వర్ణ పిలుపునిచ్చారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ పై నమోదు చేసిన అక్రమ ఎఫ్ఐఆర్ ను ఖండిస్తూ, ఉత్తరాఖండ్ లో బీజేపీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ నుండీ నిరసన ప్రదర్శన చేస్తూ ర్యాలీగా వెళ్తున్న మహిళా కాంగ్రెస్ గాంధీభవన్ ఎదురుగా శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది.



# వినాయక నవరాత్రుల్లో డీజేలకు అనుమతి లేదు

### - ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా కలం : రానున్న వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, ఎవరైనా అనుమతి లేకుండా డీజే లు పెడితే చట్టరీత్యా కేసులు నమోదు చేసి వాటిని సీజ్ చేస్తామని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ పరిధిలోని ఎల్లారెడ్డి, లింగంపేట, నాగిరెడ్డిపేట మండలాల డీ జే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్ఐ రాజు, నాగిరెడ్డిపేట ఎస్సై భార్గవ్ గౌడ్, లింగంపేట ఎస్సై దీపక్ కుమార్, డీజే నిర్వాహకులు పాల్గొన్నారు.



# ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

### ఈ నెల 5, 6, 12, 13 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ కలెక్టర్ భవేష్ మిశ్రా వెల్లడి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 03:

జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5, 6 తేదీల్లో మొదటి విడతగా, అలాగే 12, 13 తేదీల్లో రెండో విడతగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ఈ ప్రత్యేక క్యాంపెయిన్ కొనసాగుతుందన్నారు. ఈ నాలుగు రోజుల పాటు ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓ), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ) ముసాయిదా ఓటరు జాబితాలతో పాటు అవసరమైన దరఖాస్తు ఫారాలతో ఉదయం నుంచి అందుబాటులో ఉంటారని స్పష్టం చేశారు. ఓటర్లు తమ పేరు జాబితాలో ఉందో లేదో సరిచూసుకోవడంతో పాటు మార్పులు చేర్పుల కోసం క్రింది ఫారాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు:

ఫారం–6: కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి.

ఫారం–7: పేరు తొలగింపు లేదా అభ్యంతరాల సమర్పణకు.

ఫారం–8: చిరునామా మార్పు, తప్పుల సవరణల కొరకు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మార్పులు చేర్పుల కోసం తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించాలని కలెక్టర్ కోరారు.

# కెసిఆర్ ప్రతిపక్ష హోదాకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

వలిగొండ సెప్టెంబర్ 3 ప్రజాకలం:మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే కెసిఆర్ తన ప్రతిపక్ష హోదాకి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వలిగొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షుడు పోలేపాక జానకిరాములు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా గెలిచి,ప్రతిపక్ష హోదాను కలిగి ఉండి అసెంబ్లీకి రాకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని, అటువంటి వ్యక్తి తన పదవికి రాజీనామా చేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# బచ్చన్ ప్లే స్కూల్ లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

చింతల్, వెంకటేశ్వర నగర్ లోని బచ్చన్ ప్లే స్కూల్ లో గురువారం పాఠశాల చైర్మన్ టివిఆర్ కోటిరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ పూర్ణిమ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈనేపథ్యంలో భక్తి శ్రద్ధలతో పూజలో పాల్గొన్న చిన్నారులకు కోటిరెడ్డి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు జననం మొదలుకొని కంసుని సంహరించే ఘట్టం వరకు చేసిన నాటక ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో భాగంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో విచ్చేసి బాలకృష్ణుని ఉయ్యాలలూపి, పిల్లలతో కలిసి ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఆయన పాల్గొని సందడి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయం విద్యార్థి దశలోని నేర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని సంస్కృతిని చాటిచెప్పారు. పాఠశాల ఆవరణంతా పండుగ వాతావరణం నెలకొంది. ఇందులో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అవినీతి పాలనపై కదంతొక్కిన "కుత్బుల్లాపూర్ గులాబీ సైన్యం"...

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ, జీవో 59 ఇళ్ల క్రమబద్ధీకరణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై సమర శంఖం పూరించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో ఈనెల 7రోజుల పాటు నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి రెవెన్యూ కార్యాలయాల వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అవినీతిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించిన ఘనత కేసీఆర్ ఆధ్వర్యంలోని బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు దక్కాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తమ అనుయాయులకు, దళారీ వ్యవస్థను ప్రోత్సహిస్తూ అనర్హులకు కేటాయిస్తుందన్నారు.

రెవెన్యూ ఉన్నతాధికారులు ఈ అవినీతి పాలనపై నిష్పక్ష విచారణ చేపట్టి దళారులుగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీవో 59 దరఖాస్తులను వెంటనే పూర్తిచేసి పేద ప్రజల ఇళ్లను క్రమబద్ధీకరించాలి. ఇందిరమ్మ పథకం క్రింద అర్హులకు ఇళ్లను నిర్మించి ఇస్తామని చెప్పి దరఖాస్తుదారుడు నుంచి పదివేల రూపాయలు కట్టించుకున్న ప్రభుత్వం, ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం కుత్బుల్లాపూర్ లో ఎక్కడ ప్రభుత్వ భూమి కేటాయించారు, ఏ విధమైన నిర్మాణాలు చేపడుతున్నారు, ఎప్పటి లోగా ఇండ్ల నిర్మాణం చేపట్టి పూర్తిచేసి లబ్ధిదారులకు అందిస్తారనే దానిపై దరఖాస్తుదారులకు, నిరుపేదలకు స్పష్టత ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రభుత్వం మరో మారు నిరుపేదలను మోసం చేస్తుండగా కొందరు దళారులు మాత్రం ఇదే అదునుగా భావిస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారని, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి అందుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అనంతరం అర్హులకు అందాల్సిన డబుల్ బెడ్ రూమ్, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో జరుగుతున్న అవినీతి, జీవో 59 క్రమబద్ధీకరణ వంటి అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి దళారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రెవెన్యూ ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, విజయ్ రామ్ రెడ్డి, మహమ్మద్ రషీద్, మక్సుద్ ఖాన్, శ్రీనివాస్ యాదవ్, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీరు అందే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తాం

### - ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

### కొండపోచమ్మ సాగర్ జలాల కోసం బొమ్మలరామారం రైతుల పాదయాత్ర పాదయాత్రకు భారీగా తరలివచ్చిన రైతులు, బిఆర్ఎస్ శ్రేణులు

బొమ్మలరామారం, సెప్టెంబర్ 03 (ప్రజా కలం)

బొమ్మలరామారం మండలానికి కొండపోచమ్మ సాగర్ ద్వారా కాళేశ్వరం జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బొమ్మలరామారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున భారీ పాదయాత్ర నిర్వహించారు.గత మూడు సంవత్సరాలుగా బొమ్మలరామారం మండలానికి కాళేశ్వరం జలాలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఖాజీపేట గ్రామంలోని శామీర్‌పేట వాగు బ్రిడ్జి వద్ద నుంచి తిమ్మాపూర్ గ్రామంలోని గూడెం చెరువు వరకు సుమారు 500 మంది రైతులతో ఈ పాదయాత్ర చేపట్టారు.ఈ పాదయాత్రలో మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు ఉండడంతో రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానని మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు, ముఖ్యమంత్రిలో వరస్ట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరగోస పడుతున్నారని అన్నారు కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఇబ్బంది కలవకుండా 7500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ ది అని



అన్నారు ఒకవైపు యూరియా కొరత మరొకవైపు నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలపై,6 గ్యారంటీలు, 420 హామీల అమలు విఫలంపై మండలంలో, నియోజవర్గంలో నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు బొమ్మలరామారం మండల రైతులకు సాగునీరు అందే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలోగోని వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గూదే బాల నరసింహ,మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మండలంలోని వివిధ సర్పంచులు కట్ట ఉమాదేవి శ్రీకాంత్ గౌడ్,దోకూరి ఐలయ్య,నోముల రామ్ రెడ్డి,పెద్దిరెడ్డి మల్లారెడ్డి,కూర వెంకటేష్,బోయిని లతా నరసింహ,బుడుమ వెంకటేష్, కేతావత్ చందర్,బట్కిరు జ్యోతి బీరప్ప,ఈగల సంతోష బాలరాజ్, ఇస్లావత్ కృష్ణ, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా కందుల నరేష్ ఎన్నిక

వలిగొండ సెప్టెంబర్ 3 ప్రజాకలం:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం మండల కమిటీని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ, ఆధ్వర్యంలో మండల కమిటీ అధ్యక్షుడుగా కందుల నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధికార ప్రతినిధిగా బూడిద భాస్కర్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా కందుల శివ మాదిగ, ఉపాధ్యక్షులు కోరబోయిన మహేందర్ మాదిగ, ఉపాధ్యక్షులు సుదర్శన్, ఉపాధ్యక్షులు పల్లెర్ల నరసింహ,



కార్యదర్శి దుబ్బ శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి వెంకటగల మహేష్,ఎమ్మెస్పి మండల కమిటీ అధ్యక్షులుగా,పల్లెర్ల రామచందర్ మాదిగ,అధికార ప్రతినిధి రవి ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి,మాజీ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సర్పంచి దుబ్బ దానయ్య,బట్టు ఎల్లయ్య,కందుల అంజయ్య,బీసీ నాయకులు సాయిని యాదగిరి,సల్గంజి బిక్షపతి,మల్లేశం గౌడ్,దుబ్బ భవాని,కొమ్ము రాజు,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



# 1000 రోజుల కాంగ్రెస్ పాలనకు ప్రజల హర్షం

### - ఘనంగా బైక్ ర్యాలీ

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కాంగ్రెస్ ప్రజా పాలనకు 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. 283వ డివిజన్ ఐ-మ్మీఖీ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి వైస్ ప్రెసిడెంట్ బి. శివకుమార్, 283వ డివిజన్ ప్రెసిడెంట్ కనకరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జై రామ్, 281వ డివిజన్ అధ్యక్షుడు జలీల్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, అనిమిరెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కార్యం ప్రకాష్, మైనారిటీ అధ్యక్షుడు అజర్, మురళీ, భాస్కర్, వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు మాధవిరాణి, చిన్నమ్మ, నీలాగుప్త, లక్ష్మీరెడ్డి, లక్ష్మీ, భాగ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

# గంజాయి సేవించిన ముగ్గురు వ్యక్తుల అరెస్టు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) గంజాయి సేవించిన ముగ్గురు వ్యక్తులను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు జీడిమెట్ల పోలీసులు షాపూర్ నగర్‌లోని ఐజ్రా కార్యాలయం సమీపంలో గల పైప్‌లైన్ రోడ్డు పార్కింగ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీ సమయం లో



గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వివరాలు రామ్‌కోల్లి సంగమేష్ (25) అవిజె నితిన్ (29) దశరథి గణేష్ కుమార్ (24) డ్రగ్ టెస్టింగ్ కిట్ ద్వారా వారి మూత్ర నమూనాలను పరీక్షించగా, వారు గంజాయి సేవించినట్లు నిర్ధారణ (పాజిటివ్) వచ్చింది. సాక్షుల సమక్షంలో తదుపరి చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేసి, ఆ ముగ్గురు వ్యక్తులను చర్యల నిమిత్తం జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

# కళావతి నగర్‌లో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 291వ డివిజన్ షాపూర్ నగర్ పరిధి కళావతి నగర్‌లో మల్టీపర్పస్ హాల్ (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి రూ. 18 లక్షల నిధులు మంజూరు కాగా, ఈసందర్భంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని మల్టీపర్పస్ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ... కళావతి నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పలకృష్ణ, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, డీసీసీ సెక్రటరీ సంతోష్, గాదె వినోద్, కాలనీ సీనియర్ నాయకులు రజిత రత్నం, రజాక్, కృష్ణ, బుచ్చయ్య, అచ్చమ్మ, నరసమ్మ, సంపంగి వెంకటేష్, అరుణ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.







## పలు గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయా గ్రామాల ప్రజల ప్రతినిధులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మండలంలోని శివ్వాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ పల్లె నాగరాజు పాలకవర్గ సభ్యులతో కలిసి అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని జంగమయ్యపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, ఏఎంసీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జి పి సంతోష్ కుమార్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డికి 'ఆమాత్య (మంత్రి)యోగం' దక్కేనా ?



### - మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తెరపైకి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పేరు !
### - బీసీ సామాజిక వర్గ కోటాలో మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని ప్రచారం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా కలం :

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సారి జరగబోయే విస్తరణలో కామారెడ్డి జిల్లాకు మంత్రి పదవి దక్కే అవకాశం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఈ రేసులో ముందున్నట్లు ప్రచారం సాగుతోంది. 2016లో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా కామారెడ్డి జిల్లా ఏర్పాటైంది. అయితే జిల్లా ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు ఇక్కడి నుంచి ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లభించలేదు. దీంతో ఈసారి జిల్లాకు మంత్రి పదవి ఖచ్చితంగా దక్కుతుందనే ఆశలు స్థానికుల్లో నెలకొన్నాయి.

**తెరపైకి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పేరు ?**

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పేరు ప్రస్తుతం మంత్రి పదవి రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఇటీవల ఆయన చేసిన ఢిల్లీ పర్యటనలు, పార్టీ అధిష్ఠానంతో సమావేశాలు ఈ ప్రచారానికి మరింత ఊతమిస్తున్నాయి. యువ నేతగా, బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా ఆయనకు తప్పకుండా మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రి పదవి రేసులో ఉన్న బోధన్ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నేత సుదర్శన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవి ఇవ్వడంతో మదన్ మోహన్ రావు కు లైన్ క్లియర్ అయినట్లు ఆయన అనుచరులు భావిస్తున్నారు. ఒకవేళ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి లభిస్తే దశాబ్ద కాలం తర్వాత ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తికి మంత్రి పదవి వచ్చినట్లు అవుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వ హయంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన నేరెళ్ల ఆంజనేయులు సాంకేతిక విద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. తర్వాత ఎల్లారెడ్డి కి మంత్రి పదవి దక్కలేదు.

**కామారెడ్డి జిల్లాకు మంత్రి పదవి దక్కితే అభివృద్ధి చెందుతుందని ఎన్నో ఆశలు**

కామారెడ్డి జిల్లాకు మంత్రి పదవి దక్కితే జిల్లాలో అభివృద్ధి మరింత జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఉన్న పలు పెండింగ్ పనులు తిరిగి ప్రారంభమవుతా యని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా మంత్రి వర్గ విస్తరణ పై జరుగుతున్న ప్రచారంతో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తమ జిల్లాకు మంత్రి పదవి దక్కుతుందా లేదా అని తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# ఎట్టాకేలకు సబ్ రిజిస్ట్రార్ పై వేటు ..!

## - అధికారుల్లో మొదలైన వణుకు

### -మొద్దు నిద్ర వీడిన ఉన్నతాధికారులు నిషేధిత భూముల రిజిస్ట్రేషన్.. కేసులో సబ్ రిజిస్ట్రార్ అరెస్ట్.

నిజామాబాదు జిల్లా ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ (3)

కాసుల యావలో పడి అడ్డగోలుగా ఆస్తులు రిజిస్ట్రేషన్ చేస్తూ.. అమాయక ప్రజలను అవస్థలు పెట్టె అధికారులపై ఎట్టకేలకు వేటు పడింది. నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేసిన కేసులో నిజామాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఖుద్సియా బాదర న్ను ఒకటో టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ఆమె నాలుగో నిందితురాలిగా ఉన్న ఆమెను బుధవారం సాయంత్రం అరెస్టు చేశారు. చట్టపరమైన ప్రక్రియ అనంతరం న్యాయస్థానంలో హాజరుపరిచారు. జ్యుడీషియల్ రిమాండ్ తరలించినట్లు టౌన్ –ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఆర్సపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 169/3లోని నాలుగు ప్లాట్లను జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం మెమో నెంబర్ జీ3/28/2022, తేదీ 18.10.2022 ద్వారా నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చింది. అయినప్పటికీ ఆ సర్వేనెంబర్ లోని 15 16 17 18 నంబర్ గల ప్లాట్ లను సబ్ రిజిస్ట్రార్ ఖుద్సియా బాదర్ నిషేధిత భూములను నలుగురు పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. అయితే పరస్పరం కుమ్మక్కై తప్పుడు యాజమాన్య హక్కులను చూపిస్తూ సేల్ డీడ్లను అమలు చేయడం, నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయడం వంటి అభియోగాలు సదురు అధికారి మీద వచ్చాయి. మరో వైపు బాధితులు సైతం కఠిన చర్యలకోసం పిర్యాదులు చేసారు చివరికి కోర్టు ఆదేశాలు బాధితుడు పిర్యాదు మేరకు ఒకటో టౌన్ పోలీసులు గతంలోనే ఈ వ్యవహారం మీద కేసు నమోదు చేసారు. రిజిస్ట్రేషన్ రికార్డులు, సంబంధిత డాక్యుమెంటరీ ఆధారాలను పరిశీలించిన అనంతరం పలువురిని




అరెస్టు చేశారు. కానీ సబ్ రిజిస్ట్రార్ విషయంలో నే జాప్యం జరిగింది ఆమె పాత్రకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో ఆమెను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్కు తరలించినట్లు టౌన్ –1 ఎస్సాచ్ రఘుపతి తెలిపారు. మహిళా అధికారి మీద క్రిమినల్ కేసు నమోదు కావడం ఆలస్యమైనసరే అరెస్టు చెయ్యడం. । రిజిస్ట్రేషన్ అధికారుల్లో వణుకు మొదలైంది.

## పడగల్‌లో వైభవంగా పాఠశాలల క్రీడోత్సవాలు: డ్రా షీట్లు విడుదల



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 03: వేల్పూర్ మండల పరిధిలోని పడగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 9, 10, 11 తేదీలలో 70వ ఎస్.జి.ఎఫ్ (SGF) మండల అంతర పాఠశాలల క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు క్రీడల కన్వీనర్ పి. జలంధర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జే. రాజేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడోత్సవాలను పురస్కరించుకొని గురువారం పడగల్ పాఠశాలలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయుల (పీడీలు, పీఈటీలు) సమక్షంలో క్రీడల డ్రాలను నిర్వహించారు. అనంతరం డ్రా షీట్లను రూపొందించి ఆయా పాఠశాలలకు సమాచారాన్ని అందించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన డ్రా ప్రక్రియలో గేమ్స్ ఇన్‌ఛార్జ్ ఉపాధ్యాయ బృందం సభ్యులు డాక్టర్ పతాని గంగాధర్, శంకర్, వ్యాయామ దర్శకులు (పీడీలు) రాజేందర్, దేవ, సుకన్య, గంగారెడ్డి, సురేష్, అలాగే పీఈటీలు పద్మ, గీత, వికాస్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని విద్యార్థులందరూ ఈ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## విద్యార్థులకు బూట్లు, సాక్సుల పంపిణీ



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) సెప్టెంబర్ 03: మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన బూట్లు(షూ), సాక్సులను గురువారం గ్రామ సర్పంచ్ రాధా రవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజూ బూట్లు ధరించి పాఠశాలకు రావాలన్నారు.

చదువుతో పాటు ఆటపాటల్లోనూ ముందుండాలని సూచించారు. శారీరక, మానసిక దృఢత్వం సాధించినప్పుడే విద్యలో రాణించగలరని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల రావు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, నరసింహ స్వామి, రాజేందర్, త్రివేణి, జయశ్రీ, మమత, నచ్చయ్య, శ్రీవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పట్టా భూములను 22ఎ లో చేర్చి హక్కులు హరిస్తారా?

## - మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి సెప్టెంబర్ 3(ప్రజాకలం న్యూస్)

ప్రజల కష్టార్జితంతో కొనుగోలు చేసిన పట్టా భూములు, ప్రైవేట్ ప్లాట్లను 22ఎ (రిజిస్ట్రేషన్ నిషేధిత) జాబితాలో చేర్చడంపై బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా పీర్జాదిగూడలోని మేడిపల్లి ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భూములను 22ఎ జాబితాలో చేర్చి వారి ఆస్తి హక్కులను హరించే అధికారం ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేసిన రైతులు, మధ్యతరగతి కుటుంబాలు ఇప్పుడు రిజిస్ట్రేషన్లు, భూలావాదేవీలు, బ్యాంకు రుణాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజల అభ్యంతరాలను, భూ యజమానుల




పత్రాలను పరిశీలించకుండా అర్హతలేని భూములను 22ఎ జాబితాలో చేర్చడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజల భూములను కాపాడాల్సిన ప్రభుత్వం, వాటినే వివాదాస్పదంగా మార్చడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల ఆస్తులపై కూడా అనాలోచిత నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. 22ఎ జాబితా పేరుతో ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, వారి హక్కులను నిలిపివేయడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అర్హతలేని భూములను తక్షణమే 22ఎ జాబితా నుంచి తొలగించి, భూయజమానులకు స్పష్టమైన హక్కులు కల్పించాలి, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని జక్క వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ప్రజల భూములు, ఆస్తుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాడె పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు ఆకుల మధుకర్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, రమేష్, సతీష్ రెడ్డి, మురళి, రాజేష్ రెడ్డి, నరసింహారెడ్డి, కోటగిరి శ్రీకాంత్, జగన్ రెడ్డి, శశిధర్ రెడ్డితో పాటు డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నానో యూరియా వాడకం పై రైతులకు అవగాహన





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3 ప్రజా కలం : కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని జంగమాయ పల్లి గ్రామంలో గురువారం రైతులకు నానో యూరియా వాడకం గురించి అవగాహన కల్పించినట్లు ఏ డి ఏ సుధా మాధురి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కురుమ సాయిలు వరి పొలంలో నానో యూరియా వాడకం గురించి రైతులకు ప్రయోగాత్మకంగా డ్రోన్ స్ప్రేయర్ ద్వారా అవగాహన కల్పించారు. వరి పంటలో యూరియా వాడకుండా నానో యూరియా వాడకం ద్వారా దిగుబడులలో ఎటువంటి ప్రభావం ఉంటుందో రైతులకు వివరించారు. నానో యూరియా వాడిన పొలం, మామూలు యూరియా వాడిన పొలం ఏ విధంగా ఉంటుందో తెలిపారు. నానో యూరియా, నానో పొటాష్ పిచికారి చేయడం జరిగింది. ఈ వరి పంట ప్రయోగాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఆత్మ పీడీ మహిత, సాంకేతిక వ్యవసాయ అధికారి సుస్మిత పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల వ్యవసాయ అధికారి శోభ, ఏఈఓ రాజా గౌడ్ జంగమాయి పల్లి గ్రామ సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ సిద్ధిరాములు, రైతులు పాల్గొన్నారు.

# అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్

- బిఆర్ఎస్ నిరసన ధర్నాలపై వజ్రేష్ యాదవ్ ఫైర్
- మేడిపల్లిలో కాంగ్రెస్ విజయోత్సవ బైక్ ర్యాలీ...
- ఉప్పల్ డిపో వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం
- 1000 రోజుల కాంగ్రెస్ పరిపాలన అభివృద్ధికి,పేదల సంక్షేమానికి సాక్ష్యం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నేతలకు లేదు
- బిఆర్ఎస్ నిరసన ధర్నాలపై వజ్రేష్ యాదవ్ ఫైర్




మేడిపల్లి సెప్టెంబర్ 3(ప్రజాకలం న్యూ స్)

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పరిపాలన విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లిలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. సాయిప్రియ కాలనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం నుండి ఉప్పల్ డిపో వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. అనంతరం ఉప్పల్ డిపో వద్ద బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 50 అడుగుల భారీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో కెసిఆర్ చేసిన అప్పుల ఊబి నుండి



రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డుల పంపిణీ, కొత్త పెన్షన్లు వంటి అనేక సంక్షేమ ఫలాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఓట్లేసి గెలిపించిన ప్రజలకు రికార్డింగ్ డాన్స్ వేసి చూపించడం తప్ప ప్రజలకు మల్లారెడ్డి చేసింది ఏమీ లేదని, చిత్తశుద్ధి ఉంటే మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బహిరంగ చర్చకు సిద్ధమా అని వజ్రేష్ యాదవ్ సవాల్ విసిరారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రెస్ గా మారిన కేసీఆర్ ప్రభుత్వం, బిఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని, పదేళ్ల తమ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, దోచుకోవడం, దాచుకోవడం తప్ప బిఆర్ఎస్ నేతలు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని తుంగతుర్తి మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ అజయ్ యాదవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి, బోడుప్పల్ సర్కిల్ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీరాములు, బొమ్మక్ కళ్యాణ్, పోగుల దిలీప్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

- వేయి రోజుల్లో ఏం ఒరుగబెట్టాలేదు..
- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ఇంటింటికీ బాకీ కార్డుతో ఉద్యమం
- భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



వలిగొండ సెప్టెంబర్ 3 ప్రజాకలం:

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు, వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులైనా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయక, రాష్ట్ర ప్రజలను సీఎం రేవంత్ మాటల గారడీతో మోసం చేశారని, ఆరోపించారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తోందన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, హామీలు అమలు చేస్తామన్న ప్రభుత్వం, వెయ్యి రోజులైనా అమలు చేయట్లేదని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, పాలనను గాలికి వదిలేసి ఢిల్లీకి బయలుదేరు తున్నారన్నారు. రాష్ట్రంలో విధ్వంస పాలనతో, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్వన్ గా ఉన్నదని. నేడు రేవంత్ పాలనలో తిరోగమనంలో పయనిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, మాజీ జెడ్పిటిసి, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, ముద్దసాని కిరణ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలు

- సంక్షేమ పథకాలపై కార్యకర్తలు ప్రెస్మీట్ లు ఏర్పాటు చేయాలి, బైక్ ర్యాలీ లు చెప్పటండి
- అసెంబ్లీకి రాకుండా, ప్రజల్లోకి వెళ్లకుండా ఉండటం సమంజసమా...?
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి వెల్లడి

మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా కలం)

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పై కాంగ్రెస్ సంబురాలను విజయవంతం చేయాలనీ మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ప్రజా పాలన లో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై కార్యకర్తలు ప్రెస్మీట్ లు ఏర్పాటు చేయాలి, బైక్ ర్యాలీ లు చెప్పటడంతో పాటుగా 1000 రోజులు ప్రభుత్వ జీతం తీసుకోని అసెంబ్లీకి కానీ...ప్రజల్లోకి రాని ప్రతి పక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని 15 జిహెచ్ఎంసి డివిజన్ లల్లో, రెండు మండలాలలో సంబరాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన సంబరాలను మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా చెప్పటాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజా పాలనతో ముందుకు సాగుతున్న ఈ చారిత్రాత్మక సందర్భంలో, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనను ఘనంగా నిర్వహిం చుకోవాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ పాలనకు భిన్నంగా నేడు తెలంగాణలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం ప్రధాన లక్ష్యాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంద న్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, పేద కుటుంబాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని వివరించారు. అందుకే మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 15 జీహెచ్ఎంసీ డివిజన్లతో పాటు రెండు మండలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**ప్రతి డివిజన్, ప్రతి మండలంలో, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రెస్మీట్లు నిర్వహించాలి**

ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించాలి బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి కాంగ్రెస్ జెండాలతో, కార్యకర్తల భాగస్వామ్యంతో సంబరాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించాలన్నారు. అదే సమయంలో తెలంగాణ ప్రజలకు నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను... గత ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రజల చేత ఎన్నికైన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, దాదాపు 1000 రోజులుగా ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుంటూ అసెంబ్లీకి రాకుండా, ప్రజల్లోకి వెళ్లకుండా ఉండటం సమంజ సమా...?ప్రజలు ఓటు వేసి గెలిపించింది ప్రజల మధ్య ఉండటానికా..? లేక ఫామ్ హౌస్ లో...ఇంటికే పరిమితం కావడానికా...?అసెంబ్లీకి హాజరు కాకుండా, నియోజకవర్గ ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, ప్రజా జీవితానికి దూరంగా ఉండి ప్రభుత్వ జీతం తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధ న్నారు. ప్రజల కోసం పనిచేయలేకపోతే, అసెంబ్లీకి రాలేకపోతే, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండలేకపోతే మాజీ సీఎం కేసీఆర్ వెంటనే



తన పదవికి రాజీనామా చేసి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తోంది. మా నాయకులు ప్రజల మధ్య ఉంటున్నారు. మా కార్యకర్తలు ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని 15 జీహెచ్ఎంసీ డివిజన్లు, రెండు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ ఐక్యంగా ముందుకు వచ్చి, కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరుతున్నాను. ఇది కేవలం సంబరం కాదు...ఇది ప్రజా పాలనకు గుర్తింపు..ఇది సంక్షేమానికి వేడుక! ఇది తెలంగాణ ప్రజలు కోరుకున్న మార్పుకు నిదర్శనం. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి. ప్రతి నాయకుడు ప్రజల్లో ఉండాలి. ప్రతి డివిజన్లో, ప్రతి మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ విజయాల సందేశం చేరాలని పేర్కొన్నారు.

# రావిరాల గ్రామ చౌరస్తాలో ప్రమాదకరంగా ఫ్లెక్సీలు

- గాలి దుమారానికి ఒక ఫ్లెక్సీ కింద పడంతో పెను ప్రమాదం తప్పేంది
- రాజకీయ పార్టీ బహిరంగ సభకు పోటాపోటీగా ఏర్పాటు చేసినట్టు ఉన్న ఫ్లెక్సీల వైనం
- ఒకరిని చూసి ఒకరు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు
- ఫ్లెక్సీల ఏర్పాటు వల్ల ఎలాంటి ప్రమాదాలు వస్తాయని.అని ఆలోచన లేకపోవడం శోచనీయం
- గ్రామంలో ఫ్లెక్సీల ఏర్పాటుపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి




మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా కలం)

గాంధీ చౌరస్తాలో రావి చెట్టు సమీపంలో ఒక పెద్ద ఫ్లెక్స్ కట్టడం వల్ల. ఒక వైపు నుంచి వచ్చే వాహనాలు మరోవైపుకు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి కావున బోనాల పండగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరుతూ పండుగ రోజు ప్రమాదాలు జరగకుండా ఉండాలని చౌరస్తా లో ఉన్న పెద్ద ఫ్లెక్సీ ని అక్కడి నుండి తీసేసి వేరే సైడ్ కి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. దయచేసి అన్యధా భావించకుండా గ్రామంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఫ్లెక్సీ ని అక్కడి నుంచి తొలగించి వేరే సైడుకు అమర్చాలని కోరుతున్నారు. శ్రీ సూర్య గిరి ఎల్లమ్మ బోనాల రోజు రెండు సార్లు. కింద పడ్డది.. ఒక బైక్ పై దంపతులకు పెను తప్పిన ప్రమాదం తప్పింది. అలాగే ఈ రోజు బోనాల బండ్లు తిరుగుతాయి కాబట్టి. బోనాల బండ్లు అతివేగంతో పరిగెడుతాయి కాబట్టి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కనుక ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని అక్కడి నుండి ఫ్లెక్సీ తొలగించి వేరే చోటుకు మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఒకరిని మించి ఒకరు పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఆ పార్టీ వాళ్లు ఇన్ని పెడితే ఈ పార్టీ వాళ్ళు ఇంకా ఎక్కువ పెట్టాలని ఒకరి మించి ఒకరు ఫ్లెక్సీలు పెట్టడం తప్ప ఫ్లెక్సీ ల వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి ఎలాంటి ఇబ్బందులు జరుగుతున్నాయి ప్రజలకు ఏమి ఇబ్బందులు జరుగుతున్నాయి అని ఆలోచన ఎవరికీ లేదు వాహనదారులకు ఫ్లెక్సీల వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకునే నాధుడే లేడు ఇకనైనా రాజకీయ పార్టీ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేవారు తగు జాగ్రత్తలు తీసుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలతో చల్లగా ఉండాలి

**శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం, సెప్టెంబర్ 3 (ప్రజా కలం )

మహేశ్వరం గ్రామంలో గురువారం రోజున శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. మహిళలు పెద్ద సంఖ్యలో సంప్రదాయబద్ధంగా బోనాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు. ఈ ఉత్సవాల్లో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని మహేశ్వరం గ్రామాన్ని సందర్శించారు. ఆలయానికి చేరుకుని శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని, గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ బోనాల ఉత్సవాలను గ్రామంలోని ప్రముఖులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసికట్టుగా ఘనంగా నిర్వహించారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by KALAKONDA RAMAKRISHNA, Printed at TEJOMAI PUBLICATION, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: KALAKONDA RAMAKRISHNA, PRGI.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com



# రావిరాలలో పోచమ్మ బోనాల జాతర

### -ఎడ్ల బండ్ల పోటీలు ప్రత్యేక ఆకర్షణ

మహేశ్వరం, సెప్టెంబర్ 03, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ ఘనంగా జరిగింది. గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించారు. గురువారం ఉదయం నుండి మహిళలు తలపై బోనం కలశంతో, పసుపు కుంకుమలతో అమ్మవారి ఆలయానికి బారులు తీరారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలు, డప్పు వాయిద్యాలు, కోలాట నృత్యాలతో బోనాల ఊరేగింపు ఆలయం వరకు సాగింది. గ్రామమంతా భక్తి శ్రద్ధలతో మార్మోగింది.బోనాలను పురస్కరించుకొని గ్రామంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించారు. యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పోటీలను విజయవంతం చేశారు. దార గిరి తోట్టేలా ఊరేగింపు కార్యక్రమన్ని నిర్వహించరు. ఈ సందర్భంగా గిరి మాట్లాడుతూ గ్రామం లో పోచమ్మ బోనలు ప్రతి సంవత్సరం చాలా భక్తి శ్రేద్దాలతో జరుతాయి అని,అమ్మవారు కోరిన కోరికలను తీరుస్తుంది అని అన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాలు, నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల సంబరాల్లో కాంగ్రెస్

### -అమీన్‌పూర్‌లో కాంగ్రెస్ సంక్షేమ ర్యాలీ
### ..భారీ స్పందన..

పటాన్‌చెరు, సెప్టెంబర్ 3 (ప్రజా కలం) ప్రతినిధి

ప్రజా ప్రభుత్వానికి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అమీన్‌పూర్‌లో బీరంగూడ,అమీన్‌పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాలతో,అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి నేతృత్వంలో



ఈ కార్యక్రమం జరిగింది.సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుధా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మన్నె రవీందర్ కార్యాలయం నుంచి మొదలైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలతో సాగింది.సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పారు. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక ప్రోత్సాహం వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ ఈ పథకాలు చేర్చడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, జనరల్ సెక్రెటరీ దండు రమేష్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మన్నె రవీందర్, మాజీ ఎంపీటీసీ దేవనాదం, యూత్ ప్రెసిడెంట్ నరేష్, నవీన్, శ్రీనివాస్ యాదవ్, మలేష్ యాదవ్, దీపక్, లక్ష్మణ, ప్రకాష్, విజయ్, మహేష్, చుక్క రెడ్డి, కృష్ణ, సురేష్, బిళ్ళ సిను, మల్ల రావు, సాయి, ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, రామ్ చంద్ర రెడ్డి తదితర నాయకులు, కేఎస్‌జీ యువసేన, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శాలువాతో ఘన స్వాగతం పలికిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా కలం)

?నల్గొండ క్రాస్ రోడ్డు నుండి ఒవైసీ జంక్షన్ వరకు నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు.



# పవన్ స్ఫూర్తితో సేవా సమరం

### చిల్కానగర్‌లో జనసేన జోరు
### - పుట్టినరోజు వేడుకలకు సేవా బాట..
### -200 మంది అనాథ, నిరుపేద పిల్లలకు అన్నదానం






ఉప్పల్ సెప్టెంబరు 3 (ప్రజాకలం న్యూస్)

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. పల్లి నవీన్ కుమార్ నాయకత్వంలో జరిగిన ఈ వేడుకల్లో కేక్ కటింగ్‌తో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చారు. పవన్ కళ్యాణ్‌పై ఉన్న అభిమానాన్ని ప్రజాసేవగా మలుస్తూ 200 మంది అనాథ, నిరుపేద పిల్లలకు పౌష్టికాహారంతో కూడిన అన్నదానం నిర్వహించారు. చిన్నారులకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో ఆత్మీయంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ జనసేన వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణరెడ్డి, సీనియర్ అభిమాని సుధీర్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు.అనంతరం పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ చూపుతున్న సేవా స్ఫూర్తి, ప్రజా సంక్షేమ ఆలోచనలను క్షేత్రస్థాయిలో ముందుకు తీసుకెళ్లడమే జనసేన కార్యకర్తల లక్ష్యమని అన్నారు. పుట్టినరోజు వేడుకలను కేవలం హంగామాకు పరిమితం చేయకుండా, పేద పిల్లల ఆకలి తీర్చడం ద్వారా నిజమైన అభిమా నాన్ని చాటుకున్నామని తెలిపారు. అభిమానం అంటే జైకొట్టడం మాత్రమే కాదు..అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన అభిమానం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎ. రాజేందర్, కె. శివకుమార్, తాండూరు సాయి ప్రసాద్, పి. వేణు మాధవ్, నాగర్జున నాయుడు, సందీప్, ఎప్పా నరేష్, సతీష్ కుమార్, పొట్ట మధు, నవీన్ సీఎమ్, రమేష్, పరశురామ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

# విద్యార్థుల హామీలపై కాంగ్రెస్ మోసం!

### - పటాన్‌చెరులో బీఆర్ఎస్ భారీ నిరసన..



పటాన్‌చెరు, సెప్టెంబర్ 3 (ప్రజా కలం) ప్రతినిధి

విద్యార్థులు,నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆందోళన చేపట్టింది.హామీలన్నీ అమలు చేసే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసాలపై బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో విద్యార్థులతో కలిసి భారీ నిరసన నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ,అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. విద్యార్థులకు రూ.5 లక్షల భరోసా కార్డు,కళాశాల విద్యార్థినులకు ఉచిత స్కూటీలు,అర్హులైన నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి,తొలి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. జీవో నంబర్ 97తో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ఆశలను ప్రభుత్వం నీరుగార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడకుండా పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ అండగా నిలిచి పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, భృతి, విద్యార్థులకు భరోసా కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు హామీలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. విద్యార్థులు, యువతకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. విద్యార్థులు అధైర్యపడవద్దని, వారి హక్కుల సాధన కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థి, యువజన నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# 1000 రోజుల ప్రజా పాలన
# అభివృద్ధి, సంక్షేమం, మార్పుకు నిదర్శనం

### డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్

మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం డాక్టర్స్ కాలనీ డివిజన్ ఏఎస్ఆర్ గార్డెన్స్ లో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి టీపీసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత 1000 రోజుల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు, రూ.500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు, ప్రభుత్వ ఉద్యోగాలు,ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం,మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు ఇలాంటివి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి నాయకత్వానికి అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు జంగారెడ్డి ,జనార్ధన్ గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూనిస్ ,డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణ,నాయకులు ఆసిఫ్, అప్పారావు,అఫ్జల్, హబీబ్,సత్యం తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ పటేల్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల బండి ఊరేగింపు

### ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ వై. శివకుమార్
### సర్దార్ పటేల్ యువజన సంఘ అధ్యక్షులు పులియోజు వెంకటాచారి

మహేశ్వరం , సెప్టెంబర్ 03,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి రావిరాల గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని రావిరాల సర్దార్ పటేల్ యువజన సంఘం ఆధ్వర్యంలో బోనాల బండి ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు.సంఘ అధ్యక్షులు పులియోజు వెంకటాచారి ఆధ్వర్యంలో వందలాది మంది యువజన సంఘ సభ్యులు, యువకులు ఒక్కటై భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పక్క గ్రామాల నుంచి ఎడ్లను తీసుకువచ్చి, వాటిని అందంగా అలంకరించి, బోనాల బండిని ప్రత్యేకంగా ముస్తాబు చేసి అమ్మవారికి సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఊరేగింపులో ఆకట్టుకున్న దృశ్యాలు:

అందంగా అలంకరించిన ఎద్దుల బండి రెపరెపలాడిన కాషాయ జెండాలు మార్మోగిన డప్పుల చప్పుళ్ళు అమ్మవారి నామస్మరణతో నిండిన వీధులు ఈ వేడుకలో సంఘ సభ్యులు చూపిన ఐక్యత, క్రమశిక్షణ, భక్తి, సోదరభావం అందరినీ ఆకట్టుకున్నాయి. ఎలాంటి స్వార్థం లేకుండా ఒకరి కోసం ఒకరు నిలబడి, ఒకే కుటుంబంలా కలిసికట్టుగా తమ సంప్రదాయాలను కాపాడుతూ పోచమ్మ తల్లికి బోనాల బండిని సమర్పించడం నిజంగా అభినందనీయం.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ వై. శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ శివకుమార్ వెంకటాచారి మాట్లాడుతూ సంఘం అంటే కేవలం సభ్యుల సమూహం కాదు ఐక్యతతో, భక్తితో, సేవా భావంతో ముందుకు సాగే ఒక కుటుంబం"లి అనే మాటకు నిదర్శనంగా మన యువత చూపిన కృషి ప్రశంసనీయం. బోనాల బండి అలంకరణలోనూ, ఎడ్లను సిద్ధం చేయడంలోనూ ప్రతి సభ్యుడి కృషి ఎంతో గొప్పది.పోచమ్మ తల్లి ఆశీస్సులు సర్దార్ పటేల్ యువజన సంఘ సభ్యులందరిపై, వారి కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.

# సరస్వతిగూడలో మల్బరీ సాగు

### పట్టు పరిశ్రమపై అవగాహన సదస్సు
### - సరస్వతిగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి
### - ముఖ్య అతిథులుగా సెరికల్చర్ ఏడీ మహిపాల్ సెరికల్చర్ సైంటిస్ట్ నందన్
### - మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి

కందుకూరు, సెప్టెంబర్ 03,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం సరస్వతిగూడ గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, సెరికల్చర్ (పట్టు పరిశ్రమ) శాఖ ఆధ్వర్యంలో మల్బరీ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెరికల్చర్ ఏడీ మహిపాల్ సెరికల్చర్ సైంటిస్ట్ నందన్ మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్బరీ పండు వల్ల గుండె జబ్బులు రాకుండా ఉంటాయని, గుండెకు రక్త ప్రసరణ బాగా జరుగుతుందని, జీర్ణక్రియ సజావుగా జరగడానికి ఎంతో దోహదపడుతుందని, ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.మల్బరీని కేవలం పండ్ల కోసమే కాకుండా, పట్టు పురుగుల పెంపకానికి వినియోగిస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని అన్నారు. పట్టు పురుగుల పెంపకానికి ప్రభుత్వం షెడ్ల నిర్మాణానికి, మల్బరీ తోటలకు డ్రిప్ పరికరాలకు సబ్సిడీ అందిస్తోందని, రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం పొలాల్లోకి వెళ్లి తెగుళ్లు సోకిన మల్బరీ చెట్లను పరిశీలించి, వాటికి అవసరమైన మందులను సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఢిల్లీ శ్రీధర్, రైతులు కాల్వ శ్రీనివాస్, కంబాలపల్లి రాజిరెడ్డి, బుసరమోని యాదగిరి, అంజయ్య, రజనీకాంత్, కళ్యాణ్, మల్లేష్, కంబాలపల్లి కరుణాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి, గోపిరెడ్డి రవీందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కాల్వ ఇంద్రసేన, దర్శన్, మల్లెపు శ్రీను, బుసరమోని జంగయ్య, మాదారమోని శ్రీరాములు, జంగయ్య, బుసరామోని రఘు, సత్యం, జస్వంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





గొల్లూరు ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ

## గొల్లూర్ నాగిరెడ్డిపల్లి, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**- గోల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు మంద ఆనంద్ మాదిగ**

**- నాగిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొండూరు బాలయ్య మాదిగ**

మహేశ్వరం, సెప్టెంబర్ 03,(ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పరిధిలోని గొల్లూర్, నాగిరెడ్డిపల్లి, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. మండల నూతన కమిటీల ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. గోల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు మంద ఆనంద్ మాదిగ,అధికార ప్రతినిధి నక్క జనార్ధన్ మాదిగ,ఉపాధ్యక్షులు పెండ్యాల బాబు మాదిగ, ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ మాదిగ, కార్యదర్శులు డప్పు యాదయ్య మాదిగ, కోశాధికారి మంద మల్లేష్ మాదిగ, సహాయ కార్యదర్శులు నాగారం విక్రమ్ మాదిగ, కార్యవర్గ సభ్యులు గోల్కొండ అర్జున్ మాదిగ.

**నాగిరెడ్డిపల్లి ఎంఆర్పిఎస్ నూతన కమిటీ ఎన్నిక**

అధ్యక్షులు కొండూరు బాలయ్య మాదిగ, అధికార ప్రతినిధి నడికుడ జగన్ మాదిగ, ఉపాధ్యక్షులు కొండూరి ప్రవీణ్ మాదిగ, కోశాధికారి కొండూరి నరేష్ మాదిగ, కార్యదర్శి యాదయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి నడికూడా అర్జున్ మాదిగ,సలహాదారుడు నడి కూడా జగన్ మాదిగ,కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్చార్జి పక్కనే రవి మాదిగ గారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు, మాదిగ హక్కులు ఆశాల సాధన కోసం ముందుకు సాగాల్సిన అవసరం ఉంది అన్నారు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో ప్రజలను చైతన్య పరుస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు సమాజంలో విద్య ఉపాధి సామాజిక ఆర్థిక రంగాల్లో మాదిగలో మరింత అభివృద్ధి సాధించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని అన్నారు ఐక్యతతో ముందుకు సాగుతూనే జాతి అభివృద్ధి సాధ్యమవుతుందని నూతన కమిటీ సమర్థవంతంగా పనిచేసే ఎమ్మార్పీఎస్ ను మరింత బలాపేతం చేయాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండలమాజీ అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి నడికుడా అర్జున్ మాదిగ,నరసింహ మాదిగ, ఆనందు మాదిగ, మహేష్ మాదిగ, మల్లేష్ మాదిగ, ఉప సర్పంచ్ జగన్ మాదిగ నాగిరెడ్డిపల్లి, శంకరయ్య మాదిగ, కొండని బాలయ్య మాదిగ, కొండూరు పెద్ద జంగయ్య మాదిగ, నడి కూడా మహేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపల్లి ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటి ఎన్నిక

## ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ కుట్రలు

**- ప్రజలకు ప్రజా సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**- ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు తెలియజేయాలి**

**- ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించాలన్నదే ప్రభుత్వ తపన**

**- టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి**

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్**



మహేశ్వరం,సెప్టెంబర్ 03 ,(ప్రజా కలం)

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ కుట్రలు చేస్తుందని టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి అన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, స్వేచ్ఛా వాతావరణమే పునాదిగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విజయవంతంగా 1000 రోజుల మైలురాయిని అధిగ మించడంతో కందుకూరు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాణా ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏనుగు జంగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 1000 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీతో పాటు రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందించా మన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ నిర్బంధ పాలన నుండి విముక్తి కల్పించి, ప్రజలకు అందుబాటులో ఉండే సుపరిపాలనను అందించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడం ఈ 1000 రోజుల పాలన ప్రత్యేకత అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 1000 రోజులలో రూ. 1.76 లక్షల కోట్లను సంక్షేమ పథకాల రూపంలో నేరుగా ప్రజలకు అందించి సుపరి పాలన సాగించిందని పేర్కొన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకం విజయ వంతంగా సాగుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా కల్పిస్తున్నారు అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ,ఉచిత వైద్య పరిమితిని రూ. 10 లక్షలకు పెంచారన్నారు. ఉద్యోగాల భర్తీ నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరుస్తూ గత 1000 రోజుల్లో సుమారు 70 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహార అందిస్తుందన్నారు.

రైతు సంక్షేమం, రేషన్ కార్డులు, ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ రుణమాఫీ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం, ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్నబియ్యం అందించడం, అర్హులైన లక్షలాది కుటుంబాలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం వంటి చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మహేశ్వరం టీజీఆర్టీసీ అధ్యక్షుడు ఇంద్రకంటి రాకేష్ గౌడ్, నాయకులు అందుగల సత్యనారాయణ అఫ్జల్, కృష్ణ , వినోద్ చారి, మహిళా నాయకురాలు ప్రభావతి, వివిధ గ్రామాల సర్పంచులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో అభివృద్ధి శూన్యం

**- రైతులతో కలిసి కందుకూరు చౌరస్తాలో బీఆర్ఎస్ భారీగా నిరసన**

**- రైతులకు సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- కందుకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్**



కందుకూరు, సెప్టెంబర్ 03,( ప్రజా కలం )

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 100 రోజుల గ్యారంటీ కార్డులను ప్రజలకు పంచిపెట్టి, హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కందుకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులకు ఇచ్చిన హామీలు, పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు.కాంగ్రెస్ 100 రోజుల గ్యారంటీ కార్డులో ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ.. 1000 రోజుల పాలనలో వ్యవసాయంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమం, అభివృద్ధి తదితర అన్ని రంగాల్లో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు."100 రోజుల్లో హామీల అమలు చేస్తామని చెప్పి.. 1000 రోజులు గడిచినా ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. హామీలు అమలు చేసే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది" అని నాయకులు స్పష్టం చేశారు.

రైతులు, ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, కందుకూరు పిఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మహేశ్వర పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, లేమూరు సర్పంచ్ మేఘనాథ్ రెడ్డి, దామోదర్ గౌడ్, మహేందర్, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో అంబరాన్నంటిన ఓనం సంబరాలు

**-గీతంలో సంస్కృతుల సమ్మేళనంతో సందడి రేపిన ఓనం వేడుకలు..**




పటాన్ చేరు, సెప్టెంబర్ 3 (ప్రజా కలం) ప్రతినిధి

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయ ప్రాంగణం గురువారం కేరళ సంప్రదాయ పంటల పండుగ ఓనం సందడితో కళకళలాడింది. విద్యార్థులు,అధ్యాపకులు కలిసికట్టుగా జరుపుకున్న ఈ వేడుకలు రంగులు,సంగీతం, సంస్కృతి, స్నేహభావంతో అందరినీ ఒక్కటిగా చేర్చాయి మలయాళీ క్యాలెండర్‌లోని చింగం మాసంలో వచ్చే ఈ పండుగ ఆగస్టు,సెప్టెంబరు నెలల మధ్య జరుపుకుంటారు.పది రోజుల పాటు సాగే ఈ వేడుకలు పౌరాణిక రాజు మహాబలిని స్మరించుకుంటూ కృతజ్ఞత, శ్రేయస్సు,ఐక్యత, సోదరభావాన్ని చాటిచెబుతాయి.ప్రకృతితో కేరళకు ఉన్న గాఢమైన అనుబంధాన్ని, ఆ రాష్ట్ర సంగీత, నృత్య వారసత్వాన్ని ఈ పండుగ ప్రతిబింబిస్తుంది.గీతం ప్రాంగణం రంగురంగుల పూల అలంకరణలు, సంప్రదాయ సంగీత వాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో నిండిపోయింది.విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు ప్రదర్శిస్తూ కేరళ సంస్కృతి వైభవాన్ని చూపించారు. కేరళ పాకశాస్త్ర ప్రత్యేకతను చాటే ఓనం సద్య విద్యార్థుల నోరూరించింది. చివరిగా కేరళ సంప్రదాయ చెండ మేళం వాయిద్య ప్రదర్శనతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది. ఈ వేడుక విద్యార్థులు, అధ్యాపకులను ఆనందం, ఐక్యత, సాంస్కృతిక వినిమయ స్ఫూర్తితో ఒక్కతాటిపైకి తెచ్చింది. భారతదేశపు విభిన్న సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవిస్తూనే ఐక్యతను, సామాజిక బంధాన్ని పెంపొందించాలనే నిబద్ధతకు ఈ వేడుకలు అద్దం పట్టాయి. సాంస్కృతిక వైవిధ్యాన్ని కలిసి జరుపుకున్నప్పుడు అది ఐక్యతా బంధాలను మరింత బలపరుస్తుందనే సందేశాన్ని ఈ వేడుకలు మరోసారి నిరూపించాయి..



## సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస నాయకుల భారీ బైక్ ర్యాలీ .

**- కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తిచేసుకున్న సదర్భంగా కంది, కొండాపూర్, సంగారెడ్డి పట్టణం లో జెండా ఊపి బైక్ ర్యాలీ లో పాల్గొన్న డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**

**- మ్యానిఫెస్టో లో లేని సంక్షేమ పథకాలు సైతం అమలుచేస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- పార్టీలకతీతంగా పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయి -డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**



సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 03( ప్రజా కలం):

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 1000 రోజులు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గం లో కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కంది, కొండాపూర్ మండల కేంద్రాల్లో, సంగారెడ్డి పట్టణం లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. సంగారెడ్డి పట్టణం లో రామ్ మందిర్ నుండి ప్రారంభమైన ర్యాలీ భవానీ మందిర్, నల్సాబ్ గడ్డ, రుక్మిణి థియేటర్, శాంతి నగర్ ల మీదుగా రాజంపేట, ఇందిరా నగర్, తార డిగ్రీ కాలేజ్, బైపాస్ రోడ్డు మీదుగా ఐబీ నెహ్రూ జంక్షన్ దాకా కొనసాగింది. ర్యాలీ పూర్తయిన అనంతరం ఐబీ జంక్షన్ వద్ద మాజీ ప్రధానులు నెహ్రూ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలకు నిర్మలా జగ్గారెడ్డి పూలవమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశం లో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని అంతేకాకుండా కోటికి పైగా రేషన్ కార్డులు అందించదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలం లో మహిళ సంఖేమమే ధ్యేయంగా మహిళ కోసం ఉచిత బస్సు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. గత ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూమ్ పథకం నామ్ కే వాస్తే గా సాగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఛైర్మెన్ ప్రభు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, జార్జ్,మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్,నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్,కంది సర్పంచ్ శ్రీరామ్, రమేష్, భూమేష్, ఫయాజ్, అన్వర్, సురేష్, కిరణ్, వంశీ,రవీందర్ నాయక్, శ్రీశైలం, ప్రశాంత్, రాజు గౌడ్, హరీష్, తాహెర్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీడీఆర్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

గజ్వేల్:03 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్ పట్టణంలోని జీడీఆర్ పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం పాఠశాల ఆవరణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ. మన సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.చిన్ననాటి నుంచే విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారిలో మన సంప్రదాయాలపై అవగాహన పెతద్వారా వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని తెలిపారు. అనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో అలరించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలు,నృత్యాలు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో



సందడి చేశారు. శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.



# జర్నలిస్టుల స్థలాలపై పోరుకు సై

**-జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్యపై టీయూడబ్ల్యూజే, ఐజేయూ ఉద్యమం..**

**-జర్నలిస్టుల సంక్షేమ నిధికి శ్రీకారం.. -ప్లాట్ల కేటాయింపుపై ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి కీలక హామీ..**

## వనదుర్గాభవాని టైల్స్ షాపు ప్రారంభించిన హరీష్ రావు, సునీత రెడ్డి

మెదక్ సెప్టెంబర్ 03(ప్రజాకలం ప్రతినిధి) కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తా ప్రధాన రహదారి పక్కనే మాజీ జడ్పీటీసీ మేమమాలా సంతోష్ కుమార్ ఏర్పాటు చేసిన వన దుర్గాభవాని టైల్స్ అండ్ ఇతర సామాగ్రి షాప్ నీ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీక్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం సత్యనారాయణ స్వామికి టెంకాయ కొట్టి మొక్కడం జరిగింది. ఈ



సందర్భంగా మేమమాలా సంతోష్ కుమార్ కి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షాప్ నిర్వాహకులు హరీష్ రావుకి, సునీత లక్ష్మారెడ్డిలకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ గృహ నిర్మాణానికి అవసరమైన టైల్స్, ఇతర సామాగ్రిని వినియోగదారులకు అందుబాటులో ఉంచడంతో పాటు సరసమైన ధరలకు విక్రయించి నాణ్యమైన వస్తువులు వినియోగదారులకు అందించాలవి ఆయన అన్నారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన గృహ నిర్మాణ పామాగ్రి ఒకే చోట లభించేలా షాపును ఎర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రవితేజరెడ్డి, యూత్ అధ్యక్షులు సంతోష్ రావు, నాయకులు శ్యామ్ రావు, సర్పంచులు నెల్లి సంగమేశ్వర్, పుట్టగల్ల మోహన్, వినోద్ నాయక్, పీఏసీఎస్ చైరస్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్, ఉప సర్పంచ్ అరె రవీందర్, బీఆర్ఎస్ నాయకులు అరిగే విజయ్ కుమార్, ధనరాజ్, గౌరీశంకర్, యాదగౌడ్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గోన్నారు.

పటాన్‌చెరు

సెప్టెంబర్ 3 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్‌చెరు నియోజక వర్గం లోని జర్నలిస్టుల సంక్షేమం,వారి ఇంటి స్థలాల సమస్య పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే, ఐజేయూ నూతన కార్యవర్గం రంగంలోకి దిగింది. ఆపత్కాలంలో జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటుతో పాటు, అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించేలా కృషి చేస్తామని సంఘం నాయకులు ప్రకటించారు. గురువారం పటాన్‌చెరు లోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో టీయూడబ్ల్యూజే, ఐజేయూ పటాన్‌చెరు నియోజకవర్గ నూతన కమిటీ మొదటి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై కమిటీ సభ్యులు లోతుగా చర్చించారు. గత ప్రభుత్వ హయాంలో కొందరు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల మరికొందరికి ప్లాట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని సభ్యులు కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. అధ్యక్షుడు పత్తి నర్సింహ మాట్లాడుతూ,ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని కలిసి ప్లాట్ల విషయమై



చర్చించగా ఆయన సానుకూలంగా స్పందించి అందరికీ ఇంటి స్థలాలు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ విషయంలో నియోజకవర్గ కమిటీ చొరవ తీసుకుని అర్హులైన జర్నలిస్టులందరికీ ప్లాట్లు దక్కేలా చూడాలని కోరారు. అలాగే పటాన్‌చెరు జర్నలిస్టులకు నగర బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని, ఆపత్కాలంలో ఆదుకునేందుకు సమూహ బీమా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు పెద్దలు మాట్లాడుతూ, సంఘం తరపున జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం కొనసాగుతోందని, జర్నలిస్టుల సహాయ నిధిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ఐజేయూ మొదటి నుంచి కీలక పాత్ర పోషిస్తోందని నొక్కి చెప్పారు. కొందరు ఇతర యూనియన్ల నాయకులు టీయూడబ్ల్యూజే, ఐజేయూపై చేస్తున్న అనవసర విమర్శలు ఆపాలని, కనీస అవగాహన లేకుండా అర్థరహిత వ్యాఖ్యలు చేయవద్దని హితవు పలికారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు జర్నలిస్టుల పక్షాన నిలిచి పోరాడు తున్నది టీయూడబ్ల్యూజే మాత్రమేనని స్పష్టం చేశారు.అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ అనుక్షణం జర్నలిస్టుల సంక్షేమం కోసమే ఆలోచిస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని యూనియన్ల పేర్లు చెప్పుకుని జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, అలాంటి ప్రయత్నాలను టీయూ డబ్ల్యూజే, ఐజేయూ సమర్థంగా తిప్పికొడుతుందని, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, గౌరవం కోసం భవిష్యత్తులో మరింత బలంగా ఉద్యమిస్తామని తెలిపారు. కార్యవర్గ సమావేశం అనంతరం టీయూడబ్ల్యూజే, ఐజేయూ నూతన కార్యవర్గం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే శిబిర కార్యాలయంలో గూడెం మహి పాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. అధ్యక్షుడు పత్తి నర్సింహ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించి, తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు సంఘం కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పర్చ శ్రీనాథ్, నియోజకవర్గ సలహాదారులు కాశిపతి, సులేమాన్, రామారావు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధి కారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటీ బాధ్యులు శ్రీనివాస్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మాజిద్, శ్రీను, నియోజకవర్గ ఉపాధ్యక్షులు విట్టల్, రఘురాంరెడ్డి, రాజు, నాగేష్, రమేష్, జీవరత్నం, సంయుక్త కార్యదర్శులు వేణు, శ్రీనివాస్, ప్రభాకర్, కోటెశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆంజనేయులు, మహేష్, రాజు, వివేక్, శ్రీనివాస్, శంకర్, శేఖర్, మహేందర్ గౌడ్, సిద్దు, శ్రీనివాస్, నాయుడు, పురుషోత్తం, సలీమ్ తదితరులు పాల్గొన్నారు..

## మలబార్ గ్రూప్ ఉద్యోగులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**- ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డీసీపీ శివం ఉపాధ్యాయ్ - మహేశ్వరం డివిజన్ ఏసీపీ ఏ చంద్రశేఖర్**




మహేశ్వరం,

సెప్టెంబర్ 03, (ప్రజా కలం)

రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై ఉద్యోగుల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో మహేశ్వరం పరిధిలోని మలబార్ గ్రూప్ సంస్థలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ సిటీ ట్రాఫిక్ డీసీపీ శివం ఉపాధ్యాయ్, మహేశ్వరం డివిజన్ ఏసీపీ ఏ. చంద్రశేఖర్, మలబార్ గ్రూప్ మానవ వనరుల విభాగం ప్రతినిధులు మరియు సుమారు 200 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు రహదారి భద్రతకు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సంకేతాలను తప్పనిసరిగా పాటించడం, రహదారి దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించడం, రహదారిపై ఎడమ వైపున నడవడం, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను కలిగి ఉండటం వంటి అంశాలను వివరించారు. అలాగే, ముగ్గురు వ్యక్తులు ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణించడం, అతివేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడవడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, మద్యం సేవించి వాహనం నడవడం, మైనర్లతో వాహనాలు నడిపించడం వల్ల కలిగే ప్రమాదాలు మరియు చట్టపరమైన పరిణామాలపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, దాని పట్టీని సక్రమంగా బిగించుకోవాలని, కార్లలో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. నిషేధిత పార్కింగ్ ప్రాంతాల్లో మరియు ప్రధాన రహదారులపై వాహనాలను నిలిపివేయకూడదని, రహదారి సూచికలు మరియు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ఎడమ వైపు ఉచిత మార్గాన్ని వాహనాల రాకపోకలకు ఖాళీగా ఉంచాలని సూచించారు. బస్సుల్లో ప్రయాణించే సమయంలో సురక్షితంగా ఎక్కడం, దిగడం వంటి జాగ్రత్తలను పాటించాలని, ముందున్న రహదారి పూర్తిగా స్పష్టంగా ఉండి, సురక్షితంగా అధిగమించేందుకు తగినంత దూరం ఉన్నప్పుడు మాత్రమే ఇతర వాహనాలను అధిగమించాలని వివరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులతో ట్రాఫిక్ నిబంధనలను తాము తప్పనిసరిగా పాటించడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రోత్సహిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ప్రత్యక్ష వీడియోలు మరియు రహదారి భద్రతా సూచికలను ప్రదర్శించి, వాటి ప్రాధాన్యతను వివరించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాద ఘటనలను ఉదాహరణగా తీసుకుని, ప్రమాదాల వల్ల సంభవించే ప్రాణనష్టం, బాధిత కుటుంబాలు ఎదుర్కొనే విషాద పరిస్థితులు మరియు వారి జీవితాలపై పడే తీవ్ర ప్రభావాన్ని వివరించారు. ఉద్యోగుల్లో బాధ్యతాయుతమైన వాహనదారితనం, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటింపు మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.

## గజ్వేల్‌లో బీఆర్ఎస్ వంటావార్పు

**- కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై తీవ్ర విమర్శలు**

**- కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం: బీఆర్ఎస్ నేతలు**



గజ్వేల్:03 సెప్టెంబర్

(ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల అసమర్థ పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్‌లో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.

బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్‌రెడ్డి,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ యాదవ్‌రెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాదాసు శ్రీనివాస్‌లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయకసాగర్ ప్రాజెక్టులను ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఇప్పటివరకు సందర్శించలేదని ఆరోపించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు,కుంటలను అభివృద్ధి చేసి నీటితో నింపామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాల్వలు,సాగునీటి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రెవెన్యూ శాఖలో 22ఏ నిబంధన పేరుతో రైతులు తమ భూములను విక్రయించుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. వైద్య ఖర్చులు, వివాహాలు, ఇతర అత్యవసర అవసరాల కోసం భూములు విక్రయించాలన్నా రిజిస్ట్రేషన్ల సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది కొరతతో వైద్య సేవలు దెబ్బతిన్నాయని నాయకులు విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత పదేళ్లలో గజ్వేల్‌ను మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేశామని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గజ్వేల్ అభివృద్ధిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్యాదరి బాలమల్లు,మాజీ జెడ్పీటీసీ చైర్మన్ రోజా రాధాకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ నేతి చిన రాజమౌళి,మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన,వైస్ చైర్‌పర్సన్ కళ్యాణాకర్ పద్మాబాయి, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతుల కళ్లల్లో కన్నీళ్లు.. కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన

**- వ్యవసాయ, సాగునీటి రంగాలు సంక్షోభంలో.. యూరియా కోసం అన్నదాతల అవస్థలు..**

**- రూ.15 వేల రైతుబంధు ఏమైంది? - రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి...**

**- కేసీఆర్ పాలన కోసం రైతుల ఎదురుచూపులు.. - యాప్‌లో యూరియా.. చేతికందని ఎరువు...**

**- రైతు సమస్యలపై బీఆర్ఎస్ సమరభేరి: మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి**

మెదక్ సెప్టెంబర్ 03 (ప్రజాకలం ప్రతినిధి) కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని, వ్యవసాయ, సాగునీటి రంగాలపై పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు.. దాదాపు వెయ్యి రోజులు పూర్తయినా రైతులు, ప్రజలకు ఇచ్చిన హామీల్లో అనేకం అమలు కాలేదని విమర్శించారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని పోస్టాఫీసు వద్ద వంటవార్పు నిర్వహించారు. అనంతరం రైతు సదస్సులో పాల్గొని మాట్లాడారు. సదస్సుకు తరలివచ్చిన ప్రతి రైతుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ 14 ఏళ్లపాటు పోరాడి, చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మలు, రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించడంతోపాటు దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రార్థనలు చేశామని తెలిపారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులకు ఎంతో చేశారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతి కల్పించడంతోపాటు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందిం చారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ వంటి పథకాలను అమలు చేశారని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు చూస్తే బాధ కలుగుతోందన్నారు. యూరియా యాప్‌లో అందుబాటులో ఉన్నట్లు చూపుతున్నా.. దుకాణాలకు వెళ్తే ఎరువు దొరకని పరిస్థితి ఉందని విమర్శించారు. ప్రతి రైతు రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ఖర్చు చేసి స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసి యాప్ ఉపయోగించడం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. యూరియా పంపిణీ ప్రక్రియను రైతులకు సులభతరం చేయాలని, యాప్ నిబంధనలను తొలగించి సాధారణంగా దుకాణాల్లోనే ఎరువులు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుబంధు కింద రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రైతుబీమా విషయంలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతుల కళ్లల్లో కన్నీళ్లు తెప్పించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. పింఛన్లను రూ.2 వేల నుంచి రూ.4 వేలకు పెంచుతామని, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను కూడా మోసం చేశారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పేరుతో ఒకవైపు ప్రచారం చేసుకుంటూ మరోవైపు టికెట్ ధరలు పెంచారని, బస్సుల సంఖ్య తగ్గించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్లలో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని విమర్శించారు. రైతుల కష్టాలను చూసి కేసీఆర్ గుండె తల్లడిల్లుతోందన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు సదస్సులు, ప్రజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి లు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, సాగునీటి రంగాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. యూరియా పంపిణీలో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించి, ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన కార్యక్రమాలను వారు వివరించారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా, సాగునీటి వసతుల కల్పన వంటి కార్యక్రమాలను ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీటి వసతుల విస్తరణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ తరపున పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.